www.peoplesnews.in

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 14 సంచిక : 301 శనివారం, జులై 12, 2025, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్
9866330400

# యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

- రోహిత్ వేములను అడ్డుకున్న వారికి అందలం
- బెదిరింపులకు పాల్పడ్డ రామచంద్రరావుకు బిజెపి పదవి
- దళితులు, ఆదివాసీలను అణగదొక్కేవారికి పదవులు
- ఢిల్లీలో డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క



**న్యూఢిల్లీ,జూలై11:** హెచ్‌సీయూ పీహెచ్‌డీ స్కాలర్ రోహిత్ వేముల ఆత్మహత్యకు కారణమైన రామచందర్ రావును తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిగా ఎలా నియమిస్తారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రశ్నించారు. తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావుపై డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్క తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు దిల్లీలో ఏర్పాటు- చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం కల్పించిన హక్కులను భాజపా ప్రభుత్వం హరిస్తోందన్నారు. ఆయనకు ఆ పదవి ఇవ్వడంపై బీజేపీ అధిష్టానం పునరాలోచన చేయాలన్నారు. రోహిత్ వేముల మరణానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోకుండా పదవులు ఇస్తున్న బీజేపీ.. దేశ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. రోహిత్ వేముల ఆత్మహత్య ఘటనపై తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ జరుపుతోందన్నారు. త్వరలోనే తెలంగాణలో రోహిత్ వేముల చట్టాన్ని తీసుకువస్తామని.. న్యాయశాఖ దీనిపై పనిచేస్తోందని చెప్పారు. రోహిత్ ఆత్మహత్యకు కారణమైన బండారు దత్తాత్రేయకు గవర్నర్ పదవి, ఏబీవీపీ నాయకుడు సుశీల్ కుమార్‌కు ఢిల్లీ యూనివర్శిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్, రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష పదవి ఇచ్చారన్నారు. 2016లో యూనివర్శిటీ- యాజమాన్యం రోహిత్ వేములపై చర్యలు తీసుకునేలా యూనివర్శిటీ- వద్ద రామచందర్‌రావు ఆందోళన చేశారని గుర్తుచేశారు. ప్రస్తుతం దళితులు భయపడేలా బీజేపీ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. దళితులు, ఆదివాసీలకు దేశంలో గౌరవం లేకుండా బీజేపీ ప్రవర్తిస్తోందని విమర్శించారు. దేశంలో దళితులు, ఆదివాసీలకు వ్యతిరేకంగా వ్యవహరించే వారికి బీజేపీ పదవులు ఇస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ వ్యవహరిస్తున్న తీరు ఆందోళనకరమన్నారు ఉపముఖ్యమంత్రి. రాజ్యాంగానికి వ్యతిరేకంగా బీజేపీ వ్యవహరిస్తోందని ఫైర్ అయ్యారు. దేశంలో వందల ఏళ్లుగా వెనుకబడిన వర్గాలు అణచివేతకు గురవుతున్నాయని తెలిపారు. దేశంలో ఉన్న ప్రతీ పౌరుడి హక్కులను కాపాడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని డిప్యూటీ- సీఎం స్పష్టం చేశారు. అలాగే రోహిత్ వేముల చనిపోతే కనీసం ఆ కుటు-ంబాన్ని కేసీఆర్ పరామర్శించలేదని వ్యాఖ్యలు చేశారు. ఏ రోజు కూడా యూనివర్శిటీల సంక్షేమాన్ని పట్టించుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం యూనివర్సిటీలను నిర్వీర్యం చేస్తోందని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క విమర్శించారు. యూనివర్సిటీలపై పెత్తనాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ఏబీవీపీ, ఏఎస్ఏ మధ్య ఘర్షణ జరిగినప్పుడు భాజపా నేత రామచందర్‌రావు హెచ్‌సీయూకి వెళ్లి అధికారులపై ఒత్తిడి తెచ్చారు. రోహిత్ వేములతో పాటు మరో నలుగురు విద్యార్థులను యూనివర్సిటీ- నుంచి సస్పెండ్ చేయడంతో గత్యంతరం లేని పరిస్థితుల్లో అతను ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పట్లో ఈఘటన దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. దళిత, ఆదివాసీలను భాజపా చిన్నచూపు చూస్తోంది. కేంద్ర ప్రభుత్వం చర్యలను మేధావులు వ్యతిరేకించాలని భట్టి విక్రమార్క అన్నారు. 2017లో హైదరాబాద్ యూనివర్సిటీలో జరిగిన రోహిత్ వేముల మిగతాది 2లో...



# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

- హిందీ నేర్చుకోవడంతో లాభమే తప్ప నష్టం లేదు
- హిందీ దివస్ కార్యక్రమంలో డిప్యూటీ సిఎం పవన్

**హైదరాబాద్,జులై 11:** విద్య, ఉపాధి, వ్యాపార అవకాశాల కోసం భాషతో సంబంధం లేకుండా ముందుకెళ్తున్న ప్రస్తుత రోజుల్లో హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదని ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. అలా చేయడం రాబోయే తరాల అభివృద్ధిని అడ్డుకోవడమే అవుతుందన్నారు. గచ్చిబౌలిలోని జీఎంసీ బాలయోగి స్టేడియంలో ఏర్పాటు- చేసిన రాజ్య భాషా విభాగం గోల్డెన్ జూబ్లీ వేడుకలకు పవన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. హిందీ భాషపై ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం.. బలవంతంగా.. రాష్ట్రాలపై హిందీని రుద్దే ప్రయత్నం చేస్తుందని మిగతాది 2లో...

## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు
# హరీష్ రావు

- కేబినెట్ నిర్ణయాలు..అసెంబ్లీ ఆమోదించిన వివరాలు అందచేత
- కాళేశ్వరంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తప్పులతడక
- విమర్శలు గుప్పించిన మాజీ మంత్రి హరీష్‌రావు



**హైదరాబాద్,జూలై11:** కాళేశ్వరం కమిషన్ చీఫ్ జస్టిస్ పినాకి చంద్రఘోష్ ముందు విచారణకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు శుక్రవారం హాజరయ్యారు. బీఆర్‌కే భవన్‌లో మరోసారి పీసీ ఘోష్ కమిషన్‌ను హరీష్‌రావు కలిశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై మరింత అదనపు సమాచారాన్ని ఇచ్చారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్లపై ఆరుసారు మిగతాది 2లో...



# 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

2లో

మోహన్ భగవత్ వ్యాఖ్యలు

మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు

భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరాం

# పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి

అధికారులకు సిఎం చంద్రబాబు సూచన




2లో

# తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

తుంగతుర్తిలో ప్రారంభించనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డుల పంపిణీ

94,72,422కు చేరనున్న రేషన్ కార్డుల సంఖ్య



2లో

# అమెరికా స్వాతంత్ర్య వేడుకలకు హాజరైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## తాజ్ కృష్ణ హోటల్‌లో అమెరికా స్వాతంత్ర్య వేడుకలు

కాన్సులేట్ జనరల్ జెన్నీఫర్ లార్సన్‌తో కలిసి పాల్గొన్న ముఖ్యమంత్రి

భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్రమంగా పెరుగుతున్నాయన్న ముఖ్యమంత్రి

**హైదరాబాద్, జులై 11:** హైదరాబాద్‌లో జరిగిన అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తాజ్ కృష్ణ హోటల్‌లో 249వ అమెరికా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాద్‌లోని అమెరికా కాన్సులేట్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌తో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య దౌత్య సంబంధాలు 1947లో ప్రారంభమై నేటి వరకు రాజకీయ, ఆర్థిక, వాణిజ్య, విద్య, సాంకేతిక రంగాల్లో మరింత దృఢంగా



మారాయని అన్నారు. ఈ వేడుకలో భారత్-అమెరికా స్నేహ సంబంధాలను గుర్తు చేస్తూ, రెండు దేశాల మధ్య సంబంధాలను మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను
# తొలగించాలి

- కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్



2లో

# హిందీని గుడ్డిగా వ్యతిరేకించడం సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపణలు, విమర్శలు ఉన్నాయి.. అయితే, ఈ తరుణంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.. హైదరాబాద్‌లో నిర్వహించిన హిందీ దివస్ కార్యక్రమంలో పాల్గొని హిందీ దివస్ శుభాకాంక్షలు తెలిపిన ఆయన.. హిందీని ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అని వ్యాఖ్యానించారు.. మన దేశం వివిధ సంస్కృతులు ఉంటాయి.. అందరినీ హిందీ ఒక కామన్ భాషగా కలుపుతుందన్నారు.. విదేశస్తులు మన భాష నేర్చుకుంటారు.. మనం హిందీ అంటే ఎందుకు భయపడాలని ప్రశ్నించారు. హిందీ జబర్దస్త్ వస్తువు ఏమీ కాదు.. జర్మనీ, ఇతర భాషలు నేర్చుకుంటున్నాం.. కానీ, హిందీతో రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు.. హిందీ మనది అనడంలో సిగ్గు ఎందుకు..? హిందీ నీ ప్రేమిద్దాం.. మనదిగా భావిద్దాం అన్నారు పవన్ కల్యాణ్.. బెంగాలీ గీతం




జాతీయ గీతం అయింది.. అబ్దుల్ కలాం మిస్సైల్ మన్ అయ్యారు.. దక్షిణ భారత దేశస్తుడు చేసిన జెండా భారత జెండా అయింది.. ప్రతీ భాష జీవ భాష.. రాష్ట్ర భాష హిందీ.. రాష్ట్ర భాష హిందీని స్వాగతిస్తున్నారు.. మాతృ భాష మన అమ్మ భాష అయితే.. పెద్దమ్మ భాష హిందీగా అభివర్ణించారు.. హిందీని వ్యతిరేకించడం రాబోయే తరాల అభివృద్ధిని పరిమితం చేయడమే అవుతుందన్నారు పవన్ కల్యాణ్.. ఉర్దూను, పర్షియన్ ను అంగీకరించి.. హిందీని వ్యతిరేకించడం అవివేకం అవుతుందన్నారు.. 31 శాతం సినిమాలు హిందీ లో డబ్ అవుతు




న్నాయి.. వ్యాపారానికి హిందీ కావాలి.. కానీ, నేర్చుకోవడానికి అభ్యంతరం ఎందుకు? అని నిలదీశారు పవన్ కల్యాణ్.. హిందీలో డబ్ అయిన 31 శాతం సౌత్ ఇండియన్ సినిమాలు ఆదాయం తెచ్చిపెడుతున్నాయి. వ్యాపారానికి హిందీ కావాలి కానీ, నేర్చుకోవడానికి ఎందుకు ఇబ్బంది. హిందీ నేర్చుకోవడమంటే మన ఉనికిని కోల్పోవడం కాదు. ఇంకో భాషను అంగీకరించడమంటే ఓడిపోవడం కాదు.. కలిసి ప్రయాణించడం‘ అని పవన్ కల్యాణ్ అన్నారు. వేడుకల్లో భాగంగా దక్షిణ సంవాదం పేరిట నిర్వహించిన కార్యక్రమంలో రాజ్యసభ డిప్యూటీ- ఛైర్మన్ హరివంశ్, కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీల్లో పెత్తనానికి కేంద్రం యత్నం

(మొదటి పేజీ తరువాయి)

ఆత్మహత్య దేశాన్ని కుదిపేసిందని గుర్తు చేస్తూ.. ఆ ఘటన వెనుక ఉన్న అసలు బాధ్యులను దేశ ప్రజలముందు నిలబడే చర్యనే అతి పెద్ద ప్రశ్నగా ఆయన అభివర్ణించారు. భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. 2017 లో రోహిత్ వేముల ఆత్మహత్య దేశాన్ని షేక్ చేసింది. సూసైడ్ లేఖలో రోహిత్ వేముల రాసిన అంశాలను పరిశీలిస్తే, ఎన్నో విషయాలు తెలుస్తాయి. ఆత్మగౌరవం కోసం చేస్తున్న పోరాటాలను అడ్డుకున్న ఏబీవీపీ సుషీల్ కుమార్కు డిల్లీ యూనివర్సిటీలో అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టు ఇచ్చారు. ఇది దేశంలో జరుగుతున్న అన్యాయాన్ని ప్రజలు గమనించాలని భట్టి ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ స్టూడెంట్ అసోసియేషన్ విద్యార్థులపై రామచందర్ రావు ఒత్తిడి తెచ్చారని.. వీసీపై ఒత్తిడి తెచ్చిన వ్యక్తిని బీజేపీ ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా నియమించడమంటే, దళితులను ఇబ్బంది పెట్టిన వారికి బహుమతి ఇచ్చినట్లే అని వ్యాఖ్యానించారు. అలాగే రోహిత్ వేముల కేసు పునర్విచారణకు కోర్టును ఆశ్రయించామని, త్వరలోనే తెలంగాణలో 'రోహిత్ వేముల చట్టం' తీసుకురావాలని సంకల్పించినట్లు- అయన వ్యాఖ్యానించారు.


## మరోమారు కాళేశ్వరం కమిషన్ ముందుకు హరీష్ రావు

(మొదటి పేజీ తరువాయి)

కేబినెట్ ఆమోదం పొందిందని గుర్తుచేశారు మాజీ మంత్రి హరీష్‌రావు. అసెంబ్లీలో కూడా మూడుసార్లు ఆమోదించారని మాజీ మంత్రి హరీష్‌రావు తెలిపారు. ఈ వివరాలన్నీ డాక్యుమెంట్లతో సహా కమిషన్‌కు ఇచ్చానని చెప్పుకొచ్చారు. మిగిలిన వివరాలు రేవంత్ ప్రభుత్వం దగ్గరే ఉన్నాయని వివరించారు. కమిషన్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి సమాచారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినవన్నీ అసత్యాలేనని ఆరోపించారు. 50 ఏళ్లుగా కాంగ్రెస్‌వి అబద్ధాలు, మోసాలేనని విమర్శించారు. కృష్ణా జలాల్లో 299 టీ-ఎంసీల కేటాయింపు కాంగ్రెస్ పాపమేనని మండిపడ్డారు. సెక్షన్ 3 కింద నీళ్లు పంపిణీ చేయాలని అప్పుడే అడిగారని హరీశ్‌రావు గుర్తుచేశారు. ప్రజా భవన్‌లో కాళేశ్వరంపై ఇచ్చింది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ కాదు...కవర్ పాయింట్ ప్రజెంటేషన్ అని మాజీ మంత్రి హరీష్‌రావు ఎద్దేవా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానం, అహంకారం బయటపెట్టుకున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ 50 ఏళ్లు చేసిన ద్రోహాన్ని కప్పిపుచ్చుకోవడానికి కవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని దెప్పిపొడిచారు. 299 టీ-ఎంసీల పేరుతో శాశత్వ ఒప్పందమని సీఎం రేవంత్‌రెడ్డి అబద్ధపు ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి ఆనాడే 299 టీ-ఎంసీలకి ఉమ్మడి రాష్ట్రంలో ఒప్పందం చేశారని గుర్తుచేశారు. శాశ్వత ఒప్పందం కేసీఆర్ చేసి ఉంటే...సెక్షన్ 3 కోసం పోరాటం ఎందుకు చేస్తారని నిలదీశారు. సెక్షన్-3 విషయంలో ఉమా భారతి, గడ్కరీనీ కలిశారని చెప్పుకొచ్చారు మాజీ మంత్రి హరీష్‌రావు. కేంద్ర ప్రభుత్వంపై పోరాటం చేసి సెక్షన్-3ని కేసీఆర్ సాధించారని మాజీ మంత్రి హరీష్‌రావు ఉద్ఘాటించారు. బోర్డు తాత్కాలిక నీటి వినియోగం కోసం ఒప్పందం చేస్తుందని తెలిపారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి సైతం 299 టీఎంసీలకు సంతకాలు చేశారని మరి మీరు ఎలా చేశారని ప్రశ్నించారు. కృష్ణా నదిలో తెలంగాణ వాటాను రేవంత్ ప్రభుత్వం సాధించాలని కోరారు. రేవంత్ రెడ్డి అజ్ఞానంతో మాట్లాడారని.. తాను చాలా బాధతో చెబుతున్నానని అన్నారు. కృష్ణానదిని దోచుకో అని రేవంత్ రెడ్డి చంద్రబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డి అజ్ఞానాన్ని తాను బయటపెట్టిన తర్వాత ఆయన మాట మార్చారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్‌రెడ్డికి ఎలాగూ తెలియదు... ఉత్తమ్ కుమార్ రెడ్డికి కూడా తెలీదు అంటే బాధేస్తోందని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు చెప్పినట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందా అని ప్రశ్నించారు. 573 టీ-ఎంసీలు చాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చెప్పడం అజ్ఞానమని విమర్శించారు మాజీ మంత్రి హరీష్‌రావు. 00 ఏళ్ల కింద కాకతీయులు, నిజాం కాలంలో కట్టిన ప్రాజెక్ట్‌లని రేవంత్‌రెడ్డి ఖాతాలో వేసుకున్నారు. దేశానికి స్వాతంత్రం రాకముందు కట్టిన ప్రాజెక్ట్‌లను కూడా ఆయన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ 6లక్షల ఎకరాలకు నీళ్లు ఇస్తే...బీఆర్ఎస్ పాలనలో 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చాం. తుమ్మడిహెట్టి నుంచి బ్యారేజ్ మార్పుపై సీఎం రేవంత్‌రెడ్డి కేందప్రభుత్వాన్ని తప్పుబడుతున్నారు. కేంద్రం ఎందుకు అనుమతి ఇచ్చిందో ప్రశ్నించండి. 160 టీ-ఎంసీలకు కేంద్రం నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అనుమతి తేలేదు?. అసెంబ్లీలో చర్చకు మేము సిద్ధం. మా మైక్ కట్ చేయకుండా, అసెంబ్లీ నుంచి పారిపోవద్దు. రేవంత్ 20 నెలల పాలనలో ఇప్పుడు ఒక్క చెరువు, చెక్ డ్యామ్ అయినా కట్టించారా.?. కేసీఆర్ ప్రభుత్వం ఏం చేయనిది నీళ్లు ఎలా వచ్చాయి.. పంటలు ఎలా పండాయి. కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లను వాడటం లేదు... 6శాతం నీళ్లను తక్కువగా వాడారని హరీష్‌రావు విమర్శించారు.

## బిసి రిజర్వ్వషన్లతో నీకేం సంబంధం

- **నీవెందుకు రంగులు పూసుకుంటున్నావు**
- **కవిత ప్రకటనలపై పిసిసి చీఫ్ ఎద్దేవా**



**హైదరాబాద్, జులై 11:** బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై రాష్ట్ర ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని టీ-పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. ఈ నిర్ణయం వెనక ఖర్గే, రాహుల్‌గాంధీ ఆశయం ఉందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని మరోసారి నిరూపితమైందని చెప్పారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోందని వివరించారు. అయితే బీసీ రిజర్వేషన్లకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీ కవితకు ఏం సంబంధం అని ప్రశ్నించారు. మేం చేసిన దానికి ఆమె క్రెడిట్ తీసుకోవడమేంటని, కవితను చూసి జనాలు నవ్వుకుంటున్నారని అన్నారు. ఆమె ఉద్యమిస్తే మేం ఆర్డినెన్స్ తెచ్చామా అని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పదేళ్లు ఏం వెలగబెట్టారని ఆమె బీసీ పాట పాడుతున్నారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ అజెండా, రేవంత్ నిబద్ధత అని మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారుకవితకు రాజకీయంగా ఎక్కడా చోటు లేకపోవడంతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు కాంగ్రెస్ మేలు చేస్తే కవిత ఎందుకు రంగులు పులుముకుంటుందని ప్రశ్నించారు. కవితకు, భవితకు సంబంధం లేదని అన్నారు. రాహుల్ గాంధీ ఆదేశం మేరకు రేవంత్ రెడ్డి బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తున్నారని చెప్పారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీసీలను వంచించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్లు తగ్గించిన ఘనత కేసీఆర్ దని అన్నార. కేసీఆర్ కూతురైన కవిత పండుగ చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.

## బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ ప్రకటన

- **రైల్‌రోకో వాయిదా వేస్తున్నట్లు కవిత వెల్లడి**



**/హైదరాబాద్, జులై 11:** బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ప్రకటించారు. ఆర్డినెన్స్ తీసుకునిరావడాన్ని తెలంగాణ బీసీ బిడ్డలు, జాగృతి విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత అన్నారు. ప్రజా ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. బీసీ బిల్లును షెడ్యూల్-9లో పెట్టాలి. దీనికోసం బీసీ బిడ్డ, కేంద్రమంత్రి బండి సంజయ్ చొరవ తీసుకోవాలి. ఆర్డినెన్స్ తీసుకొస్తామని చెప్పినందున ఈ వారం రోజులు ప్రభుత్వ కార్యాచరణను గమనిస్తాం. దీనిపై ముందుకెళ్లకపోతే రైల్ రోకో చేపడతాం అని కవిత అన్నారు. అంతకుముందు బంజారాహిల్స్‌లోని తన నివాసం నుంచి జాగృతి శ్రేణులతో ర్యాలీగా లోయర్ ట్యాంక్‌బండ్‌కు వెళ్లారు. అక్కడ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆమె నివాళుల ర్పించారు. స్థానిక ఎన్నికలకు ముందే 42 శాతం బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తీసుకొస్తామని మంత్రి పొంగులేటి చెప్పారు. ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం. ప్రభుత్వ ప్రకటన నేపథ్యంలో ఈనెల 17న చేపట్టిన రైల్ రోకో కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నామని అన్నారు. అయితే మాకు కొన్ని అనుమానాలు కూడా ఉన్నాయి. ఆర్డినెన్స్ ఇచ్చి వెంటనే రిజర్వేషన్లు అమలు చేయగలిగితే అధికారంలోకి వచ్చిన 18 నెలలు ఎందుకు ఆగారని అన్నారు. రాజకీయ లబ్ధి కోసమే అలా చేశారని మేం భావిస్తున్నాం. కాంగ్రెస్ ఇచ్చిన హామీల నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే రిజర్వేషన్ల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల హామీలు అమలు చేయకపోవడంతో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఇబ్బంది పడుతున్నారు. రాజ్యాంగ సవరణ జరిగితే బీసీలకు రాజకీయంగా హక్కులు లభిస్తాయి. విద్య, ఉద్యోగాల గురించి కూడా ప్రభుత్వం చెప్పాలి.

## పన్ను ఎగవేతలు అడ్డుకోవడానికి టెక్నాలజీ ఉపయోగించండి

**పన్ను వసూళ్లలో పారదర్శకత ఉండాలి**

**అధికారులకు సిఎం చంద్రబాబు సూచన**

**అమరావతి,జులై 11:** జీఎస్టీ వసూళ్లలో దేశానికి ఏపీ రోల్‌మోడల్‌గా ఉండాలని సీఎం చంద్రబాబు అన్నారు. సమర్థమైన పన్ను వసూళ్ల ప్రక్రియ ద్వారా జాతీయ సంపదను పెంచాలని.. దాన్ని ప్రజల సంక్షేమం, అభివృద్ధికి వినియోగించాలన్నారు. సీఎం క్యాంపు కార్యాలయంలో శుక్రవారం కేంద్ర-రాష్ట్ర జీఎస్టీ అధికారుల సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. డేటా అనలిటిక్స్‌లాంటి సాంకేతికతను వినియోగించి పన్ను ఎగవేతలను అడ్డుకోవాలని అధికారులకు సూచించారు. జీఎస్టీ రియలైజేషన్ కోసం కేంద్ర-రాష్ట్ర అధికారుల మధ్య సమాచార సమన్వయం ఉండాలని సీఎం చంద్రబాబు సూచించారు. జీఎస్టీ వసూళ్లకు సంబంధించి పొరుగు రాష్ట్రాలతో పోటీ పడేలా కార్యాచరణ ఉండాలన్నారు. ఎగవేతలను గుర్తించేందుకు విద్యుత్ వినియోగం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని చెప్పారు. జీఎస్టీ రిజిస్ట్రేషన్లలో ఎక్కడా పొరపాటు జరగకుండా చూసుకోవా లన్నారు. రాష్ట్రంలో ఎలాంటి పన్ను ఎగవేతలకు అవకాశం లేకుండా చూడాలని జీఎస్టీ అధికారులకు సీఎం దిశానిర్దేశర చేశారు. రాష్ట్రవ్యాప్తంగా జీఎస్టీ వసూళ్లలో 3.4 శాతం వృద్ధి నమోదైందని అధికారులు ఆయనకు వివరించారు. త్వరలోనే విశాఖ, విజయవాడల్లో ఏర్పాటు- కానున్న జీఎస్టీ -ట్రైబ్యునళ్ల ద్వారా పన్ను వివాదాలు పరిష్కారమవుతాయని తెలిపారు. సెంట్రల్ జీఎస్టీ జోనల్ కార్యాలయం, క్వార్టర్ల నిర్మాణం కోసం అమరావతిలో 5 ఎకరాల భూమి కేటాయించాలని కేంద్ర అధికారులు సీఎంకు విన్నవించారు.

## తెలంగాణలో ఈ నెల 14న కొత్త రేషన్ కార్డుల పంపిణీ!

**/హైదరాబాద్, జులై 11:**తెలంగాణ రాష్ట్రంలో నూతన రేషన్ కార్డులు జారీ ప్రక్రియ ప్రారంభం కానుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 14న తుంగతుర్తిలో రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా కొత్త రేషన్ కార్డుల జారీ నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డుల జారీ కోసం దరఖాస్తులను స్వీకరించింది. ఇదివరకే కొంతమందికి రేషన్ కార్డులను ప్రభుత్వం అందజేసింది.ప్రస్తుతం తెలంగాణ వ్యాప్తంగా 2.4 లక్షల కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది. దీని ద్వారా దాదాపు 11.30 లక్షల మందికి లబ్ధి చేకూరనుంది. గత ఆరు నెలల కాలంలో ప్రభుత్వం 41 లక్షల మందికి కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేసింది. తాజాగా పంపిణీ చేయనున్న వాటితో కలిపి రాష్ట్రంలో రేషన్ కార్డుల సంఖ్య 94,72,422కు చేరుకుంటుంది. వీటి ద్వారా మొత్తం 3.14 కోట్ల మందికి ప్రయోజనం కలగనుంది.

## 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలి

**మోహన్ భగవత్ వ్యాఖ్యలు**

**మోడీని ఉద్దేశించి చేసినవే నంటూ కాంగ్రెస్ నొక్కుళ్లు**

**భగవత్, మోడీ ఇద్దరూ 75కు చేరువలో ఉన్నారన్న జైరామ్**



**న్యూఢిల్లీ, జులై 11:** రాజకీయ నేతలు ఎవరైనా సరే 75 ఏళ్లు రాగానే రిటైర్మెంట్ తీసుకోవాలంటూ రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశ మవుతున్నారు. దీనిపై కాంగ్రెస్ ఏమాత్రం ఆలస్యం చేయకుండా రంగంలోకి దిగింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశించే మోహన్ భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారని విమర్శలు గుప్పించింది. మోహన్ భాగవత్ గత బుధవారంనాడు నాగపూర్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ.. రిటైర్మెంట్‌పై మరాఠా సామ్రాజ్య మొదటి పీష్వా, సంఘ్ సిద్ధాంతకర్త మోరోపంత్ పింగ్లే అభిప్రాయాన్ని ప్రస్తావించారు. 75 ఏళ్ల శాలువా మన మీద కప్పారంటే.. మనం ఒక నిర్దిష్ట వయసుకు చేరుకున్నామని అర్థం. అప్పుడు మనం పక్కకు జరిగి.. వేరే వాళ్లు పనిచేసేందుకు అవకాశం ఇవ్వాలని పింగ్లే వ్యాఖ్యలను భాగవత్ గుర్తుచేశారు. ఇది కాస్తా నెట్టింట చర్చనీయాంశంగా మారింది. ఈ ఏడాది సెప్టెంబరుతో ప్రధాని మోదీకి 75 ఏళ్లు నిండుతాయి. ఆయనను ఉద్దేశించే భాగవత్ ఈ వ్యాఖ్యలు చేశారంటూ కాంగ్రెస్ నేతలు విమర్శలు గుప్పిస్తున్నారు. పలు అవార్డులు తీసుకొని, విదేశీ పర్యటనలు ముగించుకుని వస్తున్న ప్రధాని మోదీకి ఎలాంటి స్వాగతం లభించిందో చూడండి..! ఈ ఏడాది సెప్టెంబరు 17 నాటికి మోదీకి 75 ఏళ్లు పూర్తవు తాయనే విషయాన్ని ఆర్ఎస్ఎస్ చీఫ్ గుర్తుచేస్తున్నారు. కానీ, భాగవత్‌కు కూడా ఈ ఏడాది సెప్టెంబర్ 11 నాటికి 75 ఏళ్లు నిండుతాయనే విషయాన్ని మోదీ గుర్తు చేయాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి జైరాం రమేశ్ పోస్ట్ పెట్టారు. 'ఒక్క దెబ్బకు.. రెండు పిట్టలు' అంటూ ఎద్దేవా చేశారు. ఈ ఏడాది మార్చిలో ప్రధాని మోదీ నాగ్‌పుర్‌లోని ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలోనే మోదీ రి-టైర్మెంట్ గురించి చర్చ మొదలైంది. అప్పట్లో దీనిపై శివసేన (యూబీటీ-) ఎంపీ సంజయ్‌రౌత్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత 10, 11 ఏళ్లలో మోదీ ఎన్నడూ ఈ కార్యాలయానికి రాలేదు.

## టిటిడిలో అన్యమత ఉద్యోగులను తొలగించాలి

- **కేంద్రమంత్రి బండి సంజయ్ డిమాండ్**

**తిరుమల,జూలై11:** టీటీడీలో 1000 మందికి పైగా అన్యమతస్థులు పని చేస్తున్నారని వారిని వెంటనే తొలగించాలని కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీనివాసుడిని కేంద్రమంత్రి బండి సంజయ్ శుక్రవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. దర్శనానంతరం కేంద్రమంత్రి బండి సంజయ్ ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. టీటీడీలో పని చేస్తున్న అన్యమత ఉద్యోగులను తొలగించాలని అన్నారు. వారికి హిందూ సనాతన ధర్మంపై విశ్వాసం లేదన్నారు. టీటీడీ పాలకమండలి వెంటనే స్పందించి వారందరినీ తొలగించాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఓ ఉద్యోగిని తొలగించడంపై స్పందించిన కేంద్రమంత్రి.. ఒకరిని తొలగిస్తే సరిపోదని, ఇక్కడ పనిచేస్తున్న అన్యమత ఉద్యోగస్థులందరినీ గుర్తించి వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. అన్యమస్థులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ధూప దీప నైవేద్యాలకు నోచుకోని ఆలయాలతోపాటు- పురాతన ఆలయాలను టీటీడీ అభివృద్ధి చేయాలని సూచించారు. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని ఇల్లెందు రామాలయం, కొండగట్టు ఆంజనేయ స్వామి, వేములవాడ ఆలయాల అభివృద్ధికి టీటీడీ సహకారం అందించాలని కేంద్రమంత్రి కోరారు.

## సర్వే నంబరు 63 లోని ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా చర్యలు తీసుకోవాలి

### మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి






**మేడ్చల్ ప్రతినిధి, జూలై 11, (పీపుల్స్ న్యూస్) :** సర్వే నంబరు 63 లో గల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి మేడిపల్లి ఎంఆర్ఓ హసీనను ఆదేశించారు. శుక్రవారం మేడిపల్లి మండలంలోని బోడుప్పల్ గ్రామంలోని సర్వే నంబరు 63 లో గల ప్రభుత్వ భూమిని, అసైన్డ్ ల్యాండ్ ను కీసర ఆర్డిఓ ఉపేందర్ రెడ్డితో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి పరిశీలించారు. అదే విధంగా అదే సర్వే నంబరులో గల అసైన్డ్ ల్యాండ్ ను కూడా అదనపు కలెక్టరు తనిఖీ చేసారు.

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ ఆమోదం

**హైదరాబాద్ :** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ రాజీనామాను భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆమోదించారు. రామచందర్ రావుకు తెలంగాణ బీజేపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడంపై రాజాసింగ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. రామచందర్ రావును అధ్యక్షుడిగా ప్రకటించిన మరుక్షణమే రాజాసింగ్ భారతీయ జనతా పార్టీకి రాజీనామా చేసిన విషయం విదితమే. బీజేపీకి రాజీనామా చేస్తున్నట్లు గత నెల 30న కిషన్ రెడ్డికి రాజాసింగ్ లేఖ రాశారు. ఈ లేఖను బీజేపీ అధిష్టానం ఇవాళ ఆమోదించింది. ప్రస్తుతం అమర్‌నాథ్ యాత్రలో రాజాసింగ్ ఉన్నారు. అమర్‌నాథ్ యాత్ర నుంచి రాగానే రాజాసింగ్ తన నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉంది.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని మహిళ నిరసన దీక్ష

**మధిర, జులై 11 :** అర్హురాలైన తనకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని పేర్కొంటూ ఓ ఒంటరి మహిళ ఖమ్మం జిల్లా మధిర తాసీల్దార్ కార్యాలయం ఎదుట శుక్రవారం నిరసన దీక్ష చేపట్టింది. మండలంలోని దెందుకూరు గ్రామం, దళిత కుటుంబానికి చెందిన ఎలిజాల శిరోమణి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని మధిర తాసిల్దార్ కార్యాలయం ఎదుట కుటుంబ సభ్యులతో కలిసి దీక్షకు కూర్చుంది. అధికార పార్టీ నాయకులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ, అవకతవకులు పాల్పడుతూ తమకు ఇల్లు మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసింది. తమ గ్రామంలో రెండంతస్తుల బిల్డింగ్ ఉన్న వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినట్లు తెలిపింది.అంతేకాకుండా 10 నుండి 20 ఎకరాల భూమి ఉన్న రైతులకు కూడా ఇల్లు మంజూరు అయ్యాయని, కొత్త రేషన్ కార్డు రాని వారికి, ఒకే ఇంట్లో ఇద్దరు లేదా ముగ్గురికి కూడా ఇల్లు మంజూరు అయినట్లు తెలిపింది. పొలాలు పక్కా ఇల్లు ఉన్న వారే ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులా అని ఆమె ప్రశ్నించింది. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రతి గ్రామంలో ఒంటరి మహిళలకు, దివ్యాంగులకు, ఇల్లు లేని పేదలకు మొదటి ప్రాధాన్యతగా ఇల్లు ఇస్తామంటే నిజమేనని నమ్మామని, కానీ తమ గ్రామంలో అలా జరగట్లేదని వాపోయింది.

## నైజీరియన్ యువతులతో డ్రగ్స్ దందా

**హైదరాబాద్, జులై 11:** రాష్ట్రంలో సంచలనం సృష్టిస్తోన్న మల్నాడు రెస్టారెంట్ డ్రగ్స్ కేసులో కొత్త విషయాలు వెలుగులోకి వచ్చాయి. నైజీరియా యువతితో మల్నాడ్ కిచెన్ యజమాని సూర్య డ్రగ్స్ దందా చేయించినట్లు నార్కోటిక్ బ్యూరో గుర్తించింది. డ్రగ్స్ చేరవేర్చినందుకు వెయ్యి రూపాయలు, విక్రయించినందుకు రూ.3 వేలు కమిషన్ ఇస్తున్నట్లు విచారణలో తేలింది. మల్నాడు రెస్టారెంట్ యజమాని సూర్యను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని నార్కోటిక్ బ్యూరో అధికారులు కోరనున్నారు. సూర్యను విచారిస్తే ఈ కేసులో మరికొన్ని సంచలనమైన విషయాలు బయటపడే అవకాశం ఉంది.డ్రగ్స్ కేసులో ప్రమేయం ఉన్న నైజీరియన్స్‌ను హెచ్ న్యూ డిపోర్టేషన్ చేస్తోంది. డ్రగ్స్ సప్లై , విక్రయాలకు నైజీరియన్ యువతులను ఉపయోగించుకుని డ్రగ్స్ ముఠా దందా చేస్తున్నట్లు విచారణలో బయటపడింది. నైజీరియా యువతలకు కమీషన్ ఆశ చూపించి డ్రగ్స్ దందా, వ్యభిచారం చేయిస్తున్నట్లు నార్కోటిక్ బ్యూరో విచారణలో వెల్లడైంది. బెంగళూరు, ముంబై, ఢిల్లీలో 60 మంది నైజీరియా యువతులు ఏజెంట్లుగా పని చేస్తున్నట్లు గుర్తించారు. రెండేళ్లలో 19 మందిని వారి దేశాలకు తిరిగి పంపించేయగా.. అందులో ఆరుగురు యువతులు ఉన్నట్లు నార్కోటిక్ బ్యూరో గుర్తించింది.

## రైతు హామీలను అమలు చేయాలని తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా

**హన్వాడ :** గత ఎన్నికలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్‌కార్యాలయం ఎదుట ధర్నానిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతుల నుంచి వరి ధాన్యం కొనుగోలు చేసి మూడు నెలలు కావస్తున్నా ఇంతవరకు బోనస్ డబ్బులు ఇవ్వలేదని ఆరోపించారు.కౌలు రైతులకు రూ.12 వేలు ఇస్తామని ఇవ్వలేదన్నారు. పూర్తిస్థాయిలో రైతు రుణమాఫీ రైతు భరోసా ఇవ్వకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కొండ శివలింగం. మాజీ ఎంపీపీ వడ్ల శేఖర్, నాయకులు బుచ్చిరెడ్డి, కృష్ణయ్య గౌడ్, కుర్మిరెడ్డి, రమణారెడ్డి, వెంకటయ్య రఘురాం గౌడ్, చెన్నప్ప, వేణు ,పాల్గొన్నారు.

## జర్నలిస్టులను పార్టీ కార్యకర్తలుగా చూడడం తగదు : మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి

**కొల్లాపూర్ :** జర్నలిస్టులను జర్నలిస్టులుగా చూడాలి గానీ పార్టీ కార్యకర్తలుగా చూడడం మంత్రి జూపల్లి కృష్ణారావు స్థాయికి తగదని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి హితవు పలికారు. శుక్రవారం కోడేరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కొల్లాపూర్ నియోజక వర్గంలో ఇళ్ల స్థలాలు కావాలని దీక్షలు చేస్తున్న జర్నలిస్టుల సమస్యలపై మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించకుండా దీక్ష చేస్తున్న వారిని పార్టీ కార్యకర్తలుగా చిత్రీకరించేందుకు ప్రయత్నించడం ఆయన హెూదాకు, వయసుకు తగదన్నారు. 30 సంవత్సరాల రాజకీయ జీవితంలో అత్యధిక సార్లు మంత్రి పదవులు అనుభవించి కూడా జర్నలిస్టులకు శిలాఫలకాలతోనే సరిపెట్టాడని విమర్శించారు. తను జర్నలిస్టులను జర్నలిస్టులుగా మాత్రమే చూశానన్నారు. ఎలాంటి వివక్ష లేకుండా ఒక ప్లాట్ విలువ 20 లక్షల వరకు విలువ చేసే స్థలంలో ఇంటి స్థలాలు ఇచ్చేందుకు కృషి చేసినట్లు తెలిపారు. తను తెచ్చిన ప్రొసిడింగ్ ద్వారా ఇళ్ల స్థలాలు ఇస్తే తనకు పేరు వస్తుందని భావిస్తే ప్రొసీడింగు నూతనంగా తెచ్చి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి మీరే పేరు తెచ్చుకోవాలని ఆయన మంత్రి జూపల్లి కృష్ణారావుకు సూచించారు.

## యుద్ధ ప్రాతిపదికన రోడ్ల మరమ్మతులు చేపడుతాం

### అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్

**అడ్డగుట్ట, జూలై 11, (పీపుల్స్ న్యూస్ ) :** అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో గుంతలమయంగా మారిన రోడ్లకు యుద్ధప్రాతిపదికన మరమ్మతులను చేపట్టడం జరుగుతుందని అడ్డగుట్ట డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి శ్రీనివాస్ అన్నారు. అడ్డగుట్టలో రోడ్ సేఫ్టీ డ్రైవ్ కార్యక్రమాన్ని శుక్రవారం జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఆమె లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బోనాల ఉత్సవాల నేపథ్యంలో కూడా పనులను ముమ్మరం చేయడం జరిగిందన్నారు.వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆలయాల నిర్వాహకులకు, భక్తులకు ఇబ్బందులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు



తీసుకుంటున్నామని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి డిఈ పద్మలత, ఏఈ తివారి, బిఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, నక్క మధు, మనోహర్, సత్తయ్య గౌడ్, మహమ్మద్, మల్లేష్, నరేష్, దేవయ్య,శంకర్, రవి, రాజు,





చందర్, భాస్కర్ , శ్యామ్ సన్, భాగ్య, విజయ, సూపర్ వైజర్ సలీం తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం అనివార్యం

### సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ అకుల శ్రీవాణి

**సరూర్ నగర్, జూలై 11, (పీపుల్స్ న్యూస్ ) :** అభివృద్ధిలో పారదర్శకత, ప్రజల భాగస్వామ్యం అనివార్యమని సరూర్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ అకుల శ్రీవాణి అన్నారు. సరూర్‌నగర్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులపై శుక్రవారం జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ ను కార్పొరేటర్ అకుల శ్రీవాణి కలిశారు. ఈ సందర్భంగా డివిజన్‌లో చేపట్టవలసిన కీలక అభివృద్ధి పనులపై సమగ్రంగా చర్చించారు. సీఎం రోడ్ విస్తరణ %-% ఇది 50 అడుగులా? 60 అడుగులా? 80 లేదా 100 అడుగుల విస్తరణ కావాలా అనే అంశంపై స్పష్టత కోరారు. చౌడి సర్కిల్ బ్యూటిఫికేషన్ – పాత భవనం ప్రమాదకర స్థితికి చేరిందని, భవనం ఎప్పుడెప్పుడు కూలిపోతుందో అన్న భయం స్థానికుల్లో నెలకొందన్నారు. అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. సరూర్‌నగర్ చెరువు బండ్ పునరుద్ధరణ , బలోపేతం –




%చెరువు పరిసరాలను పునరుద్ధరించి ప్రజలకు మంచి వాకింగ్, ఆరోగ్యవంతమైన వాతావరణం అందించే దిశగా చర్చించారు. కొంతమంది వ్యక్తుల స్వప్రయోజనాలకోసం లక్షలాది ప్రజల అభివృద్ధిని ఆపలేం. ప్రజల హక్కులకోసం ధైర్యంగా ముందుకు




వెళ్తాం" అని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జనాభా పెరుగుదల అంటే కేవలం గణాంకాలు కాదు




### మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ

**మేడ్చల్ ప్రతినిధి, జూలై 11, (పీపుల్స్ న్యూస్) :** జనాభా పెరుగుదల అంటే కేవలం గణాంకాలు కాదు, ఇది మన భవిష్యత్తు పట్ల ఉండవలసిన బాధ్యతను సూచిస్తుందని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ అన్నారు. శుక్రవారం అంతాయిపల్లిలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ప్రపంచ జనాభా దినోత్సవం - 2025 సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ



కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి ఉమా గౌరీ హాజరై సభను ప్రారంభించారు.ఈ సందర్భంగా డా. ఉమా గౌరీ మాట్లాడుతూ కుటుంబ నియంత్రణ మన సమాజ భద్రతకు, మాతా-శిశు ఆరోగ్యం మన భవిష్యత్ తరాల ఆరోగ్యానికి, గర్భనిరోధక సాధనాల వినియోగం వ్యక్తిగత నిర్ణయాధికారానికి ప్రతిరూపంగా నిలుస్తాయని వివరించారు.పెరుగుతున్న జనాభా వనరులపై ఒత్తిడిని పెంచి ఆహారం, నీరు, ఆరోగ్యం, విద్య వంటి ప్రాథమిక అవసరాలపై ప్రభావం చూపుతోందని, దీని వలన నిరుద్యోగం, పేదరికం వంటి సమస్యలు తీవ్రమవుతున్నాయని అన్నారు.ఇలాంటి



సందర్భాలలో ప్రతి ఒక్కరికీ సమర్థమైన ఆరోగ్య విద్య, ప్రణాళికబద్ధమైన కుటుంబ జీవితం మీద అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా వైద్య శాఖలో విశిష్ట సేవలు అందించిన ఉద్యోగులకి మెరిట్ సర్టిఫికెట్లు , మెమెంటోలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి , కీసర డివిజన్ ఉప జిల్లా వైద్యాధికారులు డా. శోభ , డా. సత్యవతి, జిల్లా ప్రోగ్రామ్ అధికారులు డా. చంద్రకళ, డా. గీత, డా. మల్లేశ్వరి, డా. కౌశిక్, సూపర్ వైజర్లు ఎర్రగిన్నల విజయ్ కుమార్, లింగాల అక్షయ్ కుమార్, కమల్ , జిల్లాలోని పిహెచ్‌సిలు , యుపిహెచ్‌సిలు వైద్య అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## హెచ్‌సీఏ స్కాంలో దూకుడు పెంచిన సీఐడీ

**హైదరాబాద్, జులై 11:** హెచ్‌సీఏ స్కాంలో స్పీడ్ పెంచింది. ఈ కేసులో అరెస్ట్ అయిన హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్మోహన్ రావు, కోశాధికారి శ్రీనివాస్‌రావు, సీఈఓ సునీల్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ కార్యదర్శి రాజేందర్ యాదవ్ చర్లపల్లి జైలులో ఉండగా.. చంచల్ గూడ మహిళా జైలులో శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు కవిత ఉన్నారు. వీరందరినీ రిమాండ్‌కు తరలించింది సీఐడీ. అలాగే రిమాండ్ రిపోర్టులో నిందితులపై సీఐడీ సంచలన అభియోగాలు మోపింది. హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్మోహన్ రావు నియామకాన్నే తప్పుబట్టింది. మరింత దర్యాప్తు చేసేందుకు ఈరోజు సీఐడీ అధికారులు కస్టడీ పిటిషన్‌ను దాఖలు చేయనున్నారు. మరోవైపు నిందితులు కూడా బెయిల్ పిటిషన్‌ను దాఖలు చేయనున్నారు. హెచ్‌సీఏ స్కాంలో అరెస్ట్ అయిన ఐదుగురిలో నలుగురు చర్లపల్లి జైలులో ఉండగా.. కవిత చంచల్ గూడ మహిళా జైలులో ఉన్నారు. ఈ ఐదుగురిని కస్టడీలోకి




తీసుకుంటే హెచ్‌సీఏకు సంబంధించిన అవకతవకలు,దాఖలు చేయనున్నారు. మరోవైపు నిందితులు కూడా బెయిల హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్మోహన్ రావు ఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు సీఐడీ అధికారులు భావిస్తున్నారు.ఈ ఐదుగురిని

కస్టడీలోకి తీసుకుంటే హెచ్‌సీఏకు సంబంధించిన అవకతవకలు, హెచ్‌సీఏ అధ్యక్షుడిగా జగన్మోహన్ రావు ఎన్నికపై స్పష్టత వచ్చే అవకాశం ఉన్నట్లు సీఐడీ అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఈరోజు సీఐడీ కస్టడీ పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉంది. మరోవైపు ఈ స్కాంలో సీఐడీ అధికారులు రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు ప్రస్తావించారు. గౌలిపుర క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు సి.కృష్ణ యాదవ్ సంతకాన్ని ఫోర్జరీ చేసి జగన్మోహన్ రావు, రాజేందర్ యాదవ్, కవిత కలిసి శ్రీచక్ర క్లబ్‌ను ఏర్పాటు చేశారు. ఈ క్లబ్‌ను ఏర్పాటు చేసేందుకు ఫోర్జరీ డాక్యుమెంట్లను సృష్టించి.. ఆ క్రికెట్ క్లబ్‌కు జగన్మోహన్ రావు అధ్యక్షుడిగా వ్యవహరించినట్లు సీఐడీ అధికారుల దర్యాప్తులో వెల్లడైంది.

## పమాదకరంగా అనధికారిక ప్రచార బోర్డులు చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారుల

**క్రుత్బుల్లాపూర్ :** ప్రధాన రహదారి మధ్యలో ఏర్పాటు చేసిన ప్రచార బోర్డులు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. కొంపల్లి 44వ నెంబర్ జాతీయ రహదారికి ఆనుకొని దూలపల్లి నుంచి నర్సాపూర్ రాష్ట్ర రహదారికి వెళ్లే ప్రధాన దారిలో అనధికారికంగా ప్రచార బోర్డులు, లాలీపాప్స్, బాహుబలి వంటి పెద్దపెద్ద హెూర్డింగ్‌లు ఏర్పాటు చేశారు. ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా బోర్డులు, హెూర్డింగులు ఏర్పాటు చేయడం ద్వారా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.ఈ రోడ్డు గుండా పెద్దపెద్ద వాహనాలతోపాటు ఇతర వాహనాలు వేల సంఖ్యలో వెళుతుంటాయి. దూలపల్లి, జీడిమెట్ల, దుండిగల్ ప్రాంతాల్లో ఉన్న పారిశ్రామిక ప్రదేశాలకు సామాగ్రిని తరలించేందుకు ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అదేవిధంగా కాలేజీలు, యూనివర్సిటీలు ఉన్నాయి. పెద్ద సంఖ్యలో విద్యార్థులు, సిబ్బంది కూడా ఈ దారిలో రాకపోకలు సాగిస్తుంటారు. దాంతో ఈ మార్గంలో వాణిజ్య, నిర్మాణ రంగాల వారితోపాటు రాజకీయ పార్టీల నేతలు ప్రచారం కోసం పెద్ద ఎత్తున హెూర్డింగులు, బోర్డులు ఏర్పాటు చేసుకుంటున్నారు.ఇవి వాహనదారుల పాలిట మృత్యుపాశాలుగా మారాయి. ఆ మార్గం గుండా ప్రయాణించే వాహనదారులకు




రాజకీయ యూటర్న్‌ల దగ్గర ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతున్నాయి. గత ఆరు నెలలుగా ఈ మార్గంలో యూటర్న్‌ల వద్ద నలుగురు మృత్యువాతపడగా.. 15 మందికి పైగా ప్రమాదాలకు గురయ్యారు. దాంతో బాధిత కుటుంబాలు శోకసంద్రంలో కూరుకుపోయాయి.వాస్తవానికి ప్రచార బోర్డులు, లాలీపాప్‌లు, హెూర్డింగుల గడువు ముగిసింది. అప్పటి నుంచి ఎలాంటి అనుమతులు లేకుండానే ప్రచారాలు చేసుకుంటున్నారు దాంతో వాటివల్ల ప్రభుత్వానికి పైసా

ఆదాయం రావడంలేదని తెలిసింది. దూలపల్లిలో రోడ్డు నడుమ లాలీపాప్‌లు 200, భారీ హెూర్డింగులు 20కి పైగా అనధికారికంగా ఉన్నాయి. స్థానికులు హైడ్రాకు ఇచ్చిన ఫిర్యాదుతో ఏప్రిల్లో మూడు భారీ హెూర్డింగుల తోపాటు మరికొన్ని లాలీపాప్ ప్రకటన బోర్డులను కూల్చివేసింది. ఇదిలావుంటే ప్రకటన కర్తల నుంచి తాజా మాజీ ఎమ్మెల్యే, అతని అనుచరులు కొన్నేండ్లుగా లక్షల్లో వసూలు చేస్తున్నట్లు సమాచారం. అక్రమ వసూలు రాయుళ్ల అండదండలతో హైడ్రా కూల్చివేసిన భారీ హెూర్డింగులను ప్రకటన కర్తలు మళ్లీ ఏర్పాటు చేసుకున్నట్లు తెలుస్తోంది.అయితే ఇంత జరుగుతున్నా కొంపల్లి మున్సిపాలిటీ అధికారులు చూసి చూడనట్లుగా వదిలేస్తున్నారని, అక్రమంగా హెూర్డింగులను, బోర్డులను ఏర్పాటు చేసిన వారిపై చర్యలు తీసుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అనధి కారికంగా ఏర్పాటు చేసిన హెూర్డింగులను, బోర్డులను తొలగించడంతోపాటు నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన లాలీ పాప్స్‌ను తొలగించి ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరుతున్నారు.

శనివారం, జూలై 12, 2025 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక



# ఇంజనీరింగ్ కోర్సుల ఫీజు పెంపుకు సీబీఐటీ కి హైకోర్టు అనుమతి




హైదరాబాద్, జులై 11: సాధారణంగా రాష్ట్రంలో ప్రైవేట్, అన్‌ఎయిడెడ్ వృత్తివిద్య కళాశాలల్లో ఫీజులను మూడేళ్లకోసారి (బ్లాక్ పీరియడ్) సవరిస్తారు. టీఏఎఫ్ఆర్సీ ఆయా కాలేజీల ఆదాయ, వ్యయాల లెక్కలను పరిశీలించి కొత్త ఫీజులను ప్రభుత్వానికి సిఫార్సు చేస్తుంది. గత బ్లాక్ పీరియడ్ (2022–25) ముగిసింది. దీంతో 2025–26 విద్యా సంవత్సరం నుంచి కొత్త ఫీజులు అమల్లోకి రావాల్సి ఉంది. దీనికి సంబంధించి టీఏఎఫ్ఆర్సీ కాలేజీల నుంచి ప్రతిపాదనలు తీసుకుని, ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. కానీ పెరిగిన ఫీజులు చాలా ఎక్కువగా ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. కాలేజీల ప్రతిపాదనలను పరిశీలించి, కొత్త ఫీజులను ఖరారు చేస్తామని చెబుతూ.. తెలంగాణ అడ్మిషన్ అండ్ ఫీజు రెగ్యులేటరీ కమిటీ సిఫార్సుల మేరకు ఈ ఏడాదికి మాత్రం పాత ఫీజులను కొనసాగించాలని ఉన్నత విద్యాశాఖ జూన్ 30న జీవో 26ను జారీచేసింది. అయితే ఫీజులు పెంచకుంటే ఆర్థికంగా ఇబ్బంది ఎదురవుతుందని, టీఏఎఫ్ఆర్సీ నిర్ణయించిన మేరకు ఫీజుల వసూలుకు అనుమతించాలని కోరుతూ.. ఉన్నత విద్యా శాఖ జూన్ 30న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు 26ను సవాలు చేస్తూ %జదీ×ు% దాఖలు చేసిన పిటిషన్‌ను గురువారం హైకోర్టు విచారించింది.ఫీజు పెంపుదల కోరుతూ గురువారం లంచ్ మోషన్‌గా అనేక ఇంజనీరింగ్ కళాశాలలు దాఖలు చేసిన మరో బ్యాచ్ పిటిషన్లలో, కొత్త విద్యా సంవత్సరం ప్రారంభం వరకు నిర్ణయం తీసుకోకుండా, కౌన్సెలింగ్ ప్రారంభమైన సమయానికి జిఓ జారీ చేయకుండా టిఎఎఫ్ఆర్సి, ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె. లక్ష్మణ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రకమైన జాప్యం ప్రతి యేటా కొనసాగుతోందని, అందుకే కళాశాలలు ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ హైకోర్టుకు వెళుతున్నట్లు జస్టిస్ లక్ష్మణ్ వ్యాఖ్యానించారు. అమెరికా, కెనడా, చిన్న దేశాలు కూడా ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు ఉచిత విద్యను క్రమబద్ధమైన ప్రణాళికతో ఎలా అందిస్తున్నాయో మనం తెలుసుకోవాలన్నారు. గడువు వచ్చే వరకు ఎటువంటి నిర్ణయం తీసుకోని విధంగా మన వ్యవస్థ అభివృద్ధి చెందిందని కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. మరోవైపు గురునానక్, గోకరాజు రంగరాజుతోపాటు 11 ఇతర కళాశాలలు26 ను సవాలు చేస్తూ గురువారం లంచ్ మోషన్ పిటిషన్లను దాఖలు చేశాయి.ఈ కళాశాలలు డిసెంబర్ 2024 చివరి నాటికి తమ ప్రతిపాదనలను పంపినప్పటికీ, జూన్ 30 వరకు ప్రభుత్వం ఎందుకు నిర్ణయం తీసుకోలేదని జస్టిస్ లక్ష్మణ్ ప్రశ్నించారు. హైకోర్టు మాజీ న్యాయమూర్తి నేతృత్వంలోని 15 మంది సభ్యుల ఇన్ని రోజులు ఏం చేస్తోందని న్యాయమూర్తి ప్రశ్నించారు. కళాశాల యాజమాన్యాలు మౌనం వహించడం, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకునేలా క్రమం తప్పకుండా చర్యలు తీసుకోకపోవడాన్ని న్యాయమూర్తి ప్రశ్నించారు. చివరి నిమిషం వరకు వేచి ఉండి, ఫీజు పెంపు కోసం కౌన్సెలింగ్ సమయంలో అత్యవసరంగా లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలు చేస్తూ హైకోర్టుకు వస్తున్నారు. ఫీజు పెంచాలా వద్దా అని తెలుసుకోవడం కోర్టు విధి కాదని న్యాయమూర్తి అన్నారు. కళాశాలల తరపున వాదించిన సీనియర్ న్యాయవాది అవినాష్ దేశాయ్, కళాశాలలు డిసెంబర్ 2024లో ప్రతిపాదనను పంపాయని, మార్చిలో ఫీజు కమిటీని ఏర్పాటు చేశాయని వాదించారు. కమిటీ ప్రతిపాదనలను అంగీకరించిందని కూడా ఆయన వాదించారు. కోర్టు ఆదేశాల మేరకు గురువారం సాయంత్రం నాటికి ప్రతిపాదనలు, కమిటీ సమావేశ వివరాలను అందించింది.

# పేదోడి జీవితంలో వెలుగులు నింపిన కాంగ్రెస్ : ఎమ్మెల్యే భూపతిరెడ్డి



నిజామాబాద్‌జూలై 11: ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పేదోడి సొంతిల్లు కలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను అందజేసి వాళ్ల జీవితాల్లో వెలుగులు నింపిందని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం అన్నింటినీ అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళ్తుందని ఎమ్మెల్యే అన్నారు.శుక్రవారం నిజామాబాద్ రూరల్ నియోజ కవర్గంలోని మల్కాపూర్ (ఏ) గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను రూరల్ ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు రూరల్ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మల్కాపూర్(ఏ) గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రూరల్ ఎమ్మె ల్యే డాక్టర్ భూపతిరెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని యుద్ధప్రాతిపదికన పారదర్శకంగా నిర్వహిస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే ప్రతిపక్షాలు దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు.గత ప్రభుత్వాలు మాటలకే పరిమితమయ్యాయి.. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపించిందన్నారు. 10సంవత్సరాల్లో బీఆర్ఎస్ ప్రభు త్వం ప్రజలకు కల్లబొల్లి మాటలు చెప్పడం తప్ప అభివృద్ధి ఏమి చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటలకే పరిమితం కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపిస్తుందన్నారు. ఉచిత కరెంట్ బిల్లు, ఉచిత బస్సు, ఇందిరమ్మ ఇల్లు ఇలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకెళుతుందన్నారు.ఈ సమా వేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, మాజీ సర్పంచ్ సీనియర్ నాయకులు బాగారెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లాల్ దర్వాజా బోనాల ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు



చార్మినార్, జూలై 11 : బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తగిన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. శుక్రవారం సీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్‌తో కలిసి లాల్ దర్వాజా సింహవాహిని ఆలయ శిఖర పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రతినిధులు అధికారులకు సాదర స్వాగతం పలికి శిఖర, ధ్వజారోహణ పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు.ఈ సందర్భంగాసీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం హైదరాబాద్ నగర కొత్వాల్‌ను శిఖరపూజ, ధ్వజారోహణ కార్యక్రమాలకు ఆహ్వానించడం ఆలయ కమిటీకి ఆనవాయితీగ వస్తుందన్నారు. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి దేవాలయం ఎంతో చరిత్ర కలిగిన ఆలయం. 1908 సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా నగరంలో మూసీ నదిలో వరదలు భారీగా పెరిగిపోయాయి. ప్లేగు వ్యాధితోపాటు అంటు వ్యాధులు సైతం పెరుగుతూ 50 వేల మంది ప్రాణాలని బలిగొన్నాయి. పరిస్థితి చేయి దాటిపోతున్న తరుణంలో నాటి నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆ తర్వాత మూసీ నదిలో వరదలు, వ్యాధులు తగ్గుముఖం పట్టాయి. అప్పటి నుండి ఆషాఢమాసంలో బోనాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. సుమారు 120 సంవత్సరాలుగా అదే ఆనవాయితీని కొనసాగిస్తూ ఇక్కడ బోనాల పండుగలు నిర్వహిస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. పోలీస్ తరపున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని, బోనాల సందర్భంగా జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్‌లు, ఈవ్ టీజింగ్ వంటివి జరగకుండా క్రైమ్ విభాగం పోలీసులతో, షీ టీమ్ బృందాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, కె. అపూర్వ రావు, డీసీపీ స్నేహ మెహ్రా, ట్రాఫిక్ డీసీపీ ఆర్. వెంకటేశ్వర్లుతో పాటు ఇతర అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్ బి. మారుతీ యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అప్పులు కుప్పలవుతున్నాయి బిల్లులు మాత్రం రావడం లేదు
# పోరుకు సిద్ధమవుతున్న మధ్యాహ్న భోజన కార్మికులు



రంగారెడ్డి, జూలై 11 : పెండింగ్ బిల్లుల కోసం మధ్యాహ్న భోజన కార్మికులు పోరుకు సిద్ధమవుతున్నారు. అప్పులు చేసి పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేస్తున్న కార్మికులకు బిల్లులు రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. మధ్యాహ్నం భోజనం తయారు చేసే కార్మికులు కూరగాయలు పప్పు ఉప్పు కోడిగుడ్లు వంటి కొనుగోలు చేసి విద్యార్థులకు సకాలంలో భోజనాలు పెడుతున్నారు కానీ వారికి బిల్లులు మాత్రం సమయానికి చేతికిందడం లేదు. దీంతో అప్పులు చేయవలసి వస్తుంది గతేడాది కాలంగా మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు రాక వేతనాలు కూడా రాక అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి అధికారుల దృష్టికి తీసుకువచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయింది.దీంతో కార్మికులు పోరాటకు సిద్ధమవుతున్నారు. అందులో భాగంగానే సీఐటీయూ ఆధ్వర్యంలో మధ్యాహ్న భోజన కార్మికులు ఇబ్రహీంపట్నం ఎంఈఓ కార్యాలయానికి తాళం వేశారు. తమ బిల్లులు చెల్లించే వరకు తాళం తీయమని ధర్నా దిగారు. బిల్లులు చెల్లించే వరకు ఆందోళన చేయాలని కార్మికులు నిర్ణయించారు. కాని ప్రభుత్వం బిల్లులు సకాలంలో చెల్లించడం లేదని, ప్రధానోపాధ్యాయులు మాత్రం మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని ఒత్తిడి తీసుకొస్తున్నారు. అలాగే వారంలో మూడుసార్లు కోడిగుడ్లు కూడా పెట్టాల్సి ఉంటుంది. వీటన్నింటికీ మధ్యాహ్న భోజన కార్మికులు అప్పులు చేయక తప్పడం లేదు. బిల్లుతోపాటు కార్మికులకు ఇచ్చే వేతనాలు కూడా ఇవ్వడం లేదని, తాము వెట్టిచాకి వస్తుందని మధ్యాహ్నం భోజన కార్మికులు వాపోతున్నారు.జిల్లాలో 2400 మంది కార్మికులు..ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజన అందించడం కోసం సుమారు 2400 మంది పనిచేస్తున్నారు. మధ్యాహ్న భోజనం కోసం ప్రభుత్వం బియ్యం మాత్రమే సరఫరా చేస్తుంది. కూరలు, కోడిగుడ్లు వంటివి కార్మికులు తయారు కార్మికులకు వేతనాలు కూడా ప్రతి నెల ప్రభుత్వం ఇవ్వాల్సి ఉంటుంది. కానీ సంవత్సరాల తరబడి బిల్లులు ఇవ్వకపోవడంతో అప్పుల పాలు అవుతున్నారు.ప్రభుత్వం ఇచ్చేది రూ.5.. మార్కెట్లో గుడ్డు రూ.7మధ్యాహ్న భోజనంలో భాగంగా వారానికి మూడుసార్లు విద్యార్థులకు కోడిగుడ్లు ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుతం మార్కెట్‌లో గుడ్డు ధర రూ.7 ఉంది. ఒక గుడ్డు కార్మికులు రూ.2 అదనంగా ఇవ్వాల్సి వస్తుంది. అలాగే కూరగాయల ధరలు కూడా విపరీతంగా పెరగడంతో ప్రభుత్వం ఇచ్చే మెనూ ధర ఏమాత్రం సరిపోవడం లేదని కార్మికులు వాపోతున్నారు.జాడ లేని రాగి జావాగత ప్రభుత్వాలయంలో విద్యార్థులకు రాగిజావను అందించే వారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థులకు ఇప్పటివరకు రాగి జావా ఇవ్వడం లేదు. మరోవైపు ప్రభుత్వం మధ్యాహ్న భోజనంలో పలు రకాల మెనూ ఇచ్చింది. కానీ మెనూ ప్రకారం బిల్లులు ఇవ్వడం లేదని కార్మికులు వాపోతున్నారు. సకాలంలో బిల్లును చెల్లిస్తే మరింత నాణ్యమైన భోజనాన్ని అందిస్తామని మధ్యాహ్న భోజన కార్మికులు కోరుతున్నారు .కోట్లలో బకాయిలుప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన కార్మికులకు ప్రభుత్వం సుమారు రూ.3 నుంచి రూ.4 కోట్ల బిల్లులు బకాయిలు చెల్లించాల్సి ఉంది. అలాగే కార్మికుల వేతనాలు కూడా పెండింగ్‌లో ఉన్నాయి. ప్రభుత్వ పాఠశాలలో ఒకటి నుంచి 8వ తరగతి వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఖర్చులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుంది. కేంద్ర ప్రభుత్వం మాత్రం బిల్లులను సకాలంలో చెల్లిస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తొమ్మిది, పది తరగతులకు బిల్లులు ఇవ్వాల్సి ఉంది. కోట్ల రూపాయల్లో బకాయిలు ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని కార్మికులు వాపోతున్నారు.వెంటనే బకాయిలు చెల్లించాలి..జిల్లావ్యాప్తంగా మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు, వేతనాల బకాయిలు వెంటనే చెల్లించాలని సీఐటీయూ నాయకురాలు స్వప్న డిమాండ్ చేశారు. బిల్లులు చెల్లించే వరకు ఆందోళనలను కొనసాగిస్తానారు. డ్వాక్రా సంఘాల మహిళలకు ఉపాధి పేరుతో మధ్యాహ్న భోజన పథకాన్ని అప్పగించిన ప్రభుత్వం వారికి సకాలంలో బిల్లులు చెల్లించక అప్పుల పాలు చేస్తున్నదని విమర్శించారు.

# రోడ్డు దాటాలంటే నరకమే తరచు ప్రమాదాలకు గురవుతున్న ప్రజలు



హైదరాబాద్ జూలై 11: మైలార్‌దేవ్‌పల్లి,ఆ రహదారి ఎప్పుడు రద్దీగా ఉంటుంది అనేక మంది స్థానిక ప్రజలు కాలినడకన రోడ్డు దాటి కంపెనీల్లో విధులకు వెళ్తుంటారు. ఆదమరిస్తే చాలు అటుగా వెళ్తున్న వాహనాలు వారిని ఢీకొడుతూ వెళ్లిపోతున్నాయి. ఫలితంగా ప్రజలు గాయాలకు గురై ఆసుపత్రుల పాలవుతున్నారు. ఈ ప్రాంతంలో దారి దాటేందుకు సూచికలు ఏర్పాటు చేయకపోవడంతో వేగంగా వచ్చే వాహనాల వల్ల అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ దుర్గానగర్ నుంచి ఆరాంఘర్ వరకు ఇన్నర్ రింగ్ రోడ్డులో గల సెంట్రల్ డివైడర్ అభివృద్ధి పనులు గత కొంత కాలంగా కొనసాగుతున్నాయి. అక్కడ రోడ్డు దాటేందుకు ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా డివైడర్ మధ్యలో నడకదారి వదిలారు. అనేక మంది కార్మికులు, పాదాచారులు రోడ్డు దాటి తమతమ విధులకు వెళ్లి తిరిగి సాయంత్రం ఇంటికి చేరేందుకు ప్రయత్నిస్తుంటారు. దుర్గానగర్ నుంచి వేగంగా దూసుకొచ్చే వాహనాలు,ఆనంద్‌నగర్ వైపు నుంచి అంతే వేగంగా వచ్చే వాహనాలు పాదచారులను గ్రహించే వీలుగా కనీస సూచిక బోర్డులు, వేగ నిరోధక సూచికలు, జీబ్రా క్రాసింగ్ లేకపోవడంతో ప్రతి రోజు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పలువురు మహిళా కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో ఇక్కడ రోడ్డు ప్రమాదాలకు గురై వికలాంగులుగా మారిన వారితో పాటు ప్రాణాలు కోల్పోయిన కార్మికుల సంఖ్య కూడా అధికంగానే ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనేక ప్రమాదాలు ఆరాంఘర్ నుంచి దుర్గానగర్ వైపు వెళ్లే ఇన్నర్ రింగ్ రోడ్డులో గల మార్కండేయనగర్ ఎల్లమ్మ దేవాలయం ఎదురుగా కాలినడకన రోడ్డు దాటుతున్న మహిళా కార్మికురాలిని గుర్తు తెలియని వాహనం గురువారం ఢీకొనడంతో ఆమెకు తీవ్ర గాయాలైయ్యాయి. కాటేదాన్ పారిశ్రామిక వాడలోని ఓ కంపెనీలో బాబుల్‌రెడ్డినగర్‌లో ఉంటున్న పూనం పని చేస్తుంది. ఆమె రోడ్డు దాటుతున్న సమయంలో వాహనం ఢీకొట్టడంతో కిందపడి తీవ్ర గాయాలకు గురైంది. స్థానికులు స్పందించి వెంటనే 108కి సమాచారం అందించడంతో సిబ్బంది ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మహిళకు మోచేతి కింది భాగం, కాలి పిక్క భాగంలో సుమారు రెండు ఇంచుల మేర చర్మం ఎగిరిపడిపోయింది. ఇలా అనేక ప్రమాదాలు జరుగుతున్న అధికారులు స్పందించకపోవడం గమనార్హం అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి బోనం
# సమర్పించిన గవర్నర్ దంపతులు



బేగంపేట్, జూలై 11 : తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయన సతీమణి కుటుంబ సమేతంగా అమ్మవారిని దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం గవర్నర్ సతీమణి అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం పట్టు వస్త్రాలు అమ్మవారికి గవర్నర్ సమర్పించారు. కుటుంబ సమేతంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, దేవదాయ శాఖ కమిషనర్ ఐ వెంకటరావు, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి గవర్నర్ దంపతులకు ఘనస్వాగతం పలికారు. గవర్నర్ రాకతో నార్త్ జోన్ డిసిపి రష్మి పెర్మల్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బిజినేపల్లి మండలంలో పనులను
# పరిశీలించిన కేంద్ర బృందం



బిజినేపల్లి : కేంద్ర జల శక్తి అభియాన్ కింద బిజినేపల్లి మండలంలోచేపట్టిన పనులను కేంద్ర నోడల్ అధికారి ఆత్వర పవర్ బృందం పరిశీలించింది . లింగసానిపల్లి, నంది వడ్డేమాన్ గ్రామాల్లో 2023–24 సంవత్సరంలో చేపట్టి పూర్తిచేసిన పనులను సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.లింగసానిపల్లి గ్రామంలో చేపట్టిన కమ్యూనిటీ సోప్ పిట్ సందర్శించి సోప్ పిట్ వల్ల గ్రామస్థులకు ఏ విధంగా ఉపయోగపడుతుందని అడిగి తెలుసుకున్నారు. తర్వాత నంది వడ్డేమాన్‌లో సూరయ్య కుంటాను సందర్శించి కుంట నుండి తీసిన మట్టి రైతులుకు ఉపయోగపడిందా లేదా అనే విషయాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు.కమ్యూనిటీ సోప్ పిట్ భూగర్భ జలాలు పెరుగుతాయని, కుంటలో నల్ల మట్టి వల్ల భూములు సారవంతం అవుతాయని వారు వివరించారు. ఆయన వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డీఆర్‌డీవో రాజేశ్వరి, రాజేష్ కుమార్, క్రాంతి కుమార్, పవన్, మండల అభివృద్ధి అధికారి కతాలప్ప, ఏపీవో మల్లికార్జున్, ఈసీ రామ్మోహన్, సాంకేతిక సహాయకులు రాజు, రమేష్, కార్యదర్శి లింగారెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ నాగేంద్రం, దేవదాసు, రైతులు పాల్గొన్నారు.

# మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం
# అందించాలి : జడ్పీ సీఈఓ దీక్ష రైనా



బోనకల్లు,జులై11 : బోనకల్లు మండలంలోని ముష్టికుంట ఉన్నత పాఠశాలను జిల్లా పరిషత్ సీఈఓ దీక్ష రైనా శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థుల కోసం తయారు చేసిన వంటలను తిని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వారికి కావాల్సిన వసతులపై ఆరా తీశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనం అందించాలని పాఠశాల హెచ్ఎం, సిబ్బందికి సూచించారు.అనంతరం పాఠశాల ఆవరణలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. కిచెన్ గార్డెన్‌ను పరిశీలించి పిల్లలకు ఉపయోగపడే కూరగాయల మొక్కలను పెంచాల్సిందిగా ఉపాధ్యాయులకు సూచించారు. గ్రామంలో ఫ్రై డే డ్రై డే కార్యక్రమంలో చేపడుతున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆర్.రమాదేవి, ఎంపీఓ శాస్త్రీ, పంచాయతీ కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు చేయూతనందించాలి
# : మార్కెట్ చైర్మన్ సత్యం



నిడమనూరు, జులై 11 : గ్రామీణ ప్రాంత విద్యార్థులకు చేయూత అందించేందుకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని నల్లగొండ జిల్లా నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం కోరారు. మండలంలోని ముప్పారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మాజీ సర్పంచ్ ఆలంపల్లి మైసయ్య సొంత ఖర్చులతో శుక్రవారం విద్యార్థులకు అందించిన టై, బెల్ట్, ఐడీ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.దాతల చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఈ సందర్భంగా దాత మైసయ్యను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండా శ్రీనివాస్ రెడ్డి, నర్సింగ్ విజయ్ కుమార్, కాంప్లెక్స్ హెచ్.ఎం.రాములు, రవి, లక్ష్మీనారాయణ, పరమేశ్ గౌడ్, శంకర్, గిరి, కోటేశ్, లక్ష్మయ్య, రాజేందర్, మధు, లింగయ్య, కాంతయ్య, దుర్గయ్య పాల్గొన్నారు.

# మేడిగడ్డకు భారీ వరద

**మహారాష్ట్ర:** మహారాష్ట్రలో వర్షాలు విస్తారంగా కురుస్తుండటంతో ప్రాణహిత నది పరవళ్లు తొక్కుతోంది. దీంతో గోదావరి నది నిండుకుండలా ప్రవహిస్తోంది. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజీ వద్ద గురువారం సాయంత్రం 6.65 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. దీంతో 85 గేట్లను ఎత్తి అంతే నీటిని వదులుతున్నారు. కాళేశ్వరం వద్ద గోదావరి 10.6 మీటర్ల ఎత్తులో ప్రవహిస్తోంది. భద్రాచలం వద్ద గురువారం సాయంత్రం గోదావరి నీటి మట్టం 25.8 అడుగులకు చేరింది. గద్వాల జిల్లాలో కృష్ణా నదిపై ఉన్న జూరాల జలాశయానికి 1.07 లక్షల క్యూసెక్కుల వరద వస్తోంది. 12 గేట్లు ఎత్తి, విద్యుత్ ఉత్పత్తి చేస్తూ, కాల్వల ద్వారా 1.13 లక్షల క్యూసెక్కులను వదులుతున్నారు. 9 టీఎంసీల సామర్థ్యానికిగాను ప్రాజెక్టులో 7.4 టీఎంసీల నీరు ఉంది. శ్రీశైలం రిజర్వాయర్‌కు 1.75 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. మూడు గేట్లను పది ఫీట్ల మేర ఎత్తడంతో పాటు విద్యుదుత్పత్తి చేస్తూ, పోతిరెడ్డిపాడు, ఎంజీకేఎల్ఐ ద్వారా 1,70,347 క్యూసెక్కులను వదులుతున్నారు. ప్రాజెక్టులో 203.4 టీఎంసీల నీరు ఉంది. నాగార్జున సాగర్‌కు 1,20,191 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. వరద ఇలాగే కొనసాగితే శుక్రవారం సాయంత్రం ప్రాజెక్టు నీటి మట్టం (546 అడుగులు)



గేట్లనజూరాల జలాశయాం తాకనుంది. సాగర్ పూర్తి స్థాయి నీటి మట్టం 590 అడుగులు(312టీఎంసీలు) కాగా గురువారం సాయంత్రానికి 541.20 అడుగులు(190.8 టీఎంసీలు)గా ఉంది. ఎడమ కాల్వ ద్వారా 3,202 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1,500 క్యూసెక్కులు, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 4,204 క్యూసెక్కులు.. మొత్తంగా 8,906 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. కృష్ణాకు వరద పోటెత్తుతుండటంతో ఆ నదిపై ఉన్న జలవిద్యుత్ కేంద్రాల్లో గురువారం 26 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగింది. ఆదిలాబాద్ జిల్లాలో జోరు వాన..ఆదిలాబాద్ జిల్లాలో నాలుగైదు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. గురువారం ఉదయం నుంచి సాయంత్రం ముసురు వాన పడింది. అత్యధికంగా భీంపూర్ మండలంలో 76.8 మి.మీ, జైనథ్‌లో 76.1, సాత్నాలలో 68.3, ఇంద్రవెల్లిలో 52.1, బోరజ్‌లో 51.0, నార్నూర్‌లో 47.4, బేలలో 45.4, ఆదిలాబాద్ అర్బన్‌లో 38.5 మి.మీ వర్షం కురిసింది. గాదిగూడ మండలంలో ఖడ్గి వాగు ఉప్పొంగి ప్రవహించడంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ఆసిఫాబాద్ జిల్లాలో ప్రాణహితకు వరద పోటెత్తడంతో నది సరిహద్దున ఉన్న సిర్పూర్(టి), కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు, పెంచికల్‌పేట, దహెగాం మండలాల్లో బ్యాక్‌వాటర్ ముంచెత్తడంతో వాగులు, ఒర్రెలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. దీంతో బెజ్జూరు మండలంలోని 11 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రాణహిత తీరంలో సుమారు 1,500 ఎకరాల్లో పత్తి, ఇతర పంటలు నీట మునిగాయి. కుమరంభీం ప్రాజెక్టులోకి 850 క్యూసెక్కుల వరద వచ్చి చేరడంతో రెండు గేట్లు ఎత్తి 880 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు.

## చంగూర్ బాబా అకౌంట్లలో 106 కోట్లు దర్యాప్తు చేపడుతున్న ఈడీ



**లక్నో:** జమాలుద్దీన్ అలియాస్ చంగూర్ బాబాపై .. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసు నమోదు చేసింది. అక్రమంగా మత మార్పిడులకు పాల్పడినట్లు చంగూర్ బాబాపై ఆరోపణలు ఉన్నాయి. విదేశీ నిధులను కూడా భారీగా సేకరించినట్లు తెలుస్తోంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన యాంటీ టెర్రర్ స్క్వాడ్ 2024లో ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. చంగూర్ బాబాను కరీముల్లా షా అని కూడా పిలుస్తున్నారు. బలరాంపూర్‌లో ఉన్న చాంద్ ఔలియా దర్గాలో అధిక సంఖ్యలో మతమార్పిడులకు పాల్పడినట్లు అతనిపై ఆరోపణలు ఉన్నాయి. సైకాలజికల్ వ్యూహాలు, మతపరమైన చర్చలు, విదేశీ నిధులతో .. ఆర్థికంగా వెనుకబడిన వారిని మార్చే ప్రయత్నం చేశాడు. ఎక్కువగా ఎస్సీలను ఇస్లాంలోకి మళ్లించినట్లు తెలుస్తోంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈడీ దర్యాప్తు మొదలుపెట్టింది. చంగూర్ బాబాతో పాటు అతని అనుచరులకు చెందిన 40 బ్యాంకు అకౌంట్లలో 106 కోట్లు ఉన్నట్లు గుర్తించారు. ఎక్కువ శాతం డబ్బు పశ్చిమాసియా నుంచి అందినట్లు తెలుస్తోంది. చంగూర్ బాబా, నీతూ అలియాస్ నస్రీన్‌ను.. జూలై 5వ తేదీన లక్నోలో ఏటీఎస్ అధికారులు అరెస్టు చేశారు. అతనికి చెందిన అనేక ప్రాపర్టీలను ప్రభుత్వం ధ్వంసం చేస్తోంది. బ్యాంకులు, స్థానిక అధికారుల నుంచి ఈడీ అదనపు సమాచారాన్ని సేకరిస్తున్నది.

## భారత్‌కు నష్టం కలిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా



**పహల్గాం:** ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సమయంలో పాకిస్థాన్ జరిపిన దాడుల్లో భారత్‌వైపు భారీగా నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా చేస్తున్న ప్రచారాన్ని ఆయన తిప్పికొట్టారు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా అని సవాల్ విసిరారు. చెన్నైలో జరిగిన ఐఐటీ మద్రాస్ 62వ స్నాతకోత్సవ కార్యక్రమంలో అజిత్ ధోవల్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. 23 నిమిషాల పాటూ జరిగిన ఈ ఆపరేషన్‌లో సరిహద్దుకు దూరంగా పాకిస్థాన్‌లోపల ఉన్న తొమ్మిది ఉగ్ర స్థావరాలను టార్గెట్ చేసినట్లు చెప్పారు. అందులో ఒక్క టార్గెట్ కూడా మిస్ కాలేదని.. నిర్దేశించిన లక్ష్యాలను ఖచ్చితత్వంతో ఛేదించినట్లు వివరించారు. 'ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్‌పై పాక్ అలా దాడి చేసింది. ఇంత నష్టం జరిగిందంటూ విదేశీ మీడియా అసత్య కథనాలు ప్రసారం చేసింది. కానీ భారత్‌కు ఈ ఆపరేషన్‌లో ఎలాంటి నష్టం జరగలేదు. ఏ ఒక్కటీ ధ్వంసం కాలేదు. భారత్‌కు నష్టం జరిగిందని రుజువు చేసే ఒక్క ఫొటో అయినా చూపించగలరా..? దాడి తర్వాత పాక్‌లోని 13 వైమానిక స్థావరాలు ధ్వంసమైన ఫొటోలు మాత్రమే బయటకు వచ్చాయి. భారత్‌కు నష్టం జరిగినట్లు ఒక్క ఫొటో కూడా రాలేదు. భారత్‌కు చెందిన ఆయుధ స్థావరాలపై చిన్నగీత కూడా పడలేదు' అని అజిత్ ధోవల్ వ్యాఖ్యానించారు.

## పట్టణంలో డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తే అధికారులపై చర్యలు : కలెక్టర్ విజయేంద్ర బోయి

**మహబూబ్ నగర్ జిల్లా :** దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో ఏ ఒక్క డెంగ్యూ కేసు నమోదైన సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయి హెచ్చరించారు. శుక్రవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా ఆమె తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రతిరోజు ఓపీ రోగులు ఎంతమంది వస్తున్నారు. వివరాలు డాక్టర్ శరత్ చంద్రను అడిగి తెలుసుకున్నారు. మున్సిపాలిటీ కేంద్రంలో పర్యటించి ఇంటి సమీపంలో విపరీతంగా మొక్కలు, చెత్తచెదారాలు ఉండటంతో కమిషనర్‌పై ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ వెంటనే సంబంధిత ఇంటి యాజ మాన్లతో మాట్లాడి వారి ప్రాంగణంలో ముళ్ళ చెట్లను,పొదలను తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్సీ కాలంలో పర్యటించి డ్రైనేజీలో చెత్తాచెదారం పారవేయవద్దని ఇంటి యజమానులకు సూచించారు. ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో అధికారులు తప్పనిసరిగా



పాల్గొనాలన్నారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉండటంపై ఆగ్రహం మీనుగువాని పల్లి గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో 29 మంది విద్యార్థులు ఉండటంపై పాఠశాలలో విద్యార్థుల సంఖ్యకలెక్టర్ ఆరా తీశారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు మాత్రమే ఉన్నారని, ఒకే గది ఉండడంతో చాలామంది విద్యార్థులు పాఠశాలకు రావడానికి ఇబ్బంది పడుతు న్నారని వివరించారు. పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణం పనులు వెంటనే పూర్తి అయ్యే విధంగాచర్యలు తీసుకోవాలని సూచించారు అనంతరం మండల పరిధిలోని డోకూర్ గ్రామ సమీపంలోని కస్తూర్బా పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనాన్ని పరిశీలి ంచారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ కృష్ణయ్య, ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు ఉన్నారు.

## నానో ఎరువులతో మెరుగైన దిగుబడి : ఇఫ్కో డిస్ట్రిక్ట్ మేనేజర్ వెంకటేశ్



**అనంతగిరి, జులై 11 :** నానో ఎరువుల వినియోగంతో మెరుగైన దిగుబడి సాధించవచ్చునని ఇఫ్కో సూర్యాపేట జిల్లా మేనేజర్ ఏ.వెకటేశ్, కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లికి చెందిన శాస్త్రవేత్త కిరణ్, ఎంఈ మార్క్‌ఫెడ్ దేవేందర్ అన్నారు. అనంతగిరి మండల కార్యాలయ ఆవరణలో వ్యవసాయ శాఖ, ఇఫ్కో సంయుక్త ఆధ్వర్యంలో నానో యూరియా, డీఏపీ వినియోగంపై శుక్రవారం మునగాల, హుజూర్‌నగర్, మేళ్లచెర్వు, కోదాడ బ్రాంచ్‌ల సెక్రటరీలు, సిబ్బందికి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వ్యవసాయ రంగంలో నానో యూరియా విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నట్లు తెలిపారు. రైతు శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని నానో సాంకేతికత పరిజ్ఞానంతో మొదటిసారిగా యూరియాను ద్రవ రూపంలో తీసుకువచ్చిన ఘనత దేశానికి గర్వకారణం అన్నారు. సత్వర ప్రయోజనం నానో యూరియా గురించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నానో యూరియా వాడకంపై రైతులకు అవగాహన కల్పించేందుకు వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. రైతు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి, నానో యూరియాను ఎలా ఉపయోగించాలో రైతులకు ప్రత్యక్షంగా చూపించాలన్నారు. నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తగ్గడం, భూసార పరిరక్షణ, అధిక దిగుబడి సాధ్యమౌతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి ఏఓ అందె సతీశ్ పాల్గొన్నారు.


## ఒక్కసారిగా పోలీస్ స్టేషన్‌కు 70 మంది విద్యార్థులు



**సూర్యాపేట జిల్లా :** సాధారణంగా నేరాలు , గొడవలు జరిగితే పోలీస్ స్టేషన్ మెట్లెక్కుతారు. సమస్యల సాధన కోసం పాఠశాల విద్యార్థులు నిరసన ప్రదర్శనలు చేస్తారు. అవసరమైతే ధర్నాలు, రాస్తారోకోలు చేస్తారు. కానీ పోలీస్ స్టేషన్ వరకు వెళ్లే సమస్యలు పాఠశాల విద్యార్థులకు ఉండవు. కానీ ఇక్కడి విద్యార్థులు మాత్రం పోలీస్ స్టేషన్ మెట్ల ఎక్కారు. తమ సమస్యపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ విద్యార్థులకు వచ్చిన సమస్య ఏంటి. ఎవరిపై విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారో.. తెలుసుకోవాలంటే ఏ స్టోరీ చదవాల్సిందే. ఆత్మకూరులో సోషల్ వెల్ఫేర్ ఎస్సీ బాయ్స్ హాస్టల్ ఉంది. ఈ హాస్టల్‌లో స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 5 నుంచి 10 తరగతి చదువుకునే 70 మంది విద్యార్థులు ఉన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు సరిపడ భోజనాన్ని హాస్టల్ సిబ్బంది సిద్ధం చేయాల్సి ఉంటుంది. కానీ కొన్ని రోజులుగా హాస్టల్ సిబ్బంది కేవలం 50 మంది విద్యార్థులకు సరిపడే భోజనాలు మాత్రమే సిద్ధం చేస్తున్నారు. దీంతో పాఠశాల నుంచి త్వరగా వచ్చిన మొదటి 50 మంది విద్యార్థులకు మాత్రమే భోజనం సరిపోతోంది. మిగిలిన 20 మంది విద్యార్థులు భోజనం లేక పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో విద్యార్థులకు ఏం చేయాలో అర్థం కాలేదు. చివరికి హాస్టల్ వార్డెన్ రవి కుమార్ దృష్టికి తీసుకుపోయే ప్రయత్నం చేశారు. అయినా హాస్టల్లోనే 70 మంది విద్యార్థులకు సరిపడా భోజనం మాత్రం సిబ్బంది వండడం లేదు. దీనిపై తీవ్ర నిరాశకు గురైన విద్యార్థులు సిబ్బందిని ప్రశ్నిస్తే నిర్లక్ష్యంగా మాట్లాడారు. హాస్టల్ వార్డెన్ రవికుమార్‌ను సంప్రదించే ప్రయత్నం చేశారు. ఆయన అందుబాటులోకి రాకపోవడంతో విసిగిపోయి హాస్టల్‌లో భోజనం పెట్టకపోవడంతో హాస్టల్ విద్యార్థులు స్థానిక పోలీసులను ఆశ్రయించారు. హాస్టల్‌లో తమకు సరిపడా భోజనం పెట్టడం లేదంటూ వార్డెన్ రవికుమార్‌పై విద్యార్థులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న ఎస్సై శ్రీకాంత్.. విద్యార్థులతో కలిసి హాస్టల్‌కు వెళ్లారు. హాస్టల్ పరిస్థితిని పరిశీలించిన ఎస్సై శ్రీకాంత్.. విద్యార్థుల ఫిర్యాదును వార్డెన్ రవి కుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. పోలీసుల సమాచారంతో హాస్టల్‌కు చేరుకున్న వార్డెన్.. విద్యార్థులకు భోజనాన్ని ఏర్పాటు చేశాడు. అయితే వార్డెన్ స్థానికంగా అందుబాటులో ఉండకపోవడమే ఈ పరిస్థితికి ప్రధాన కారణమని విద్యార్థులు స్పష్టం చేశారు. విద్యార్థుల ఫిర్యాదుపై, హాస్టల్ వార్డెన్‌పై ఎలాంటి కేసులు నమోదు చేయలేదని, హాస్టల్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని పోలీసులు వార్డెన్‌ను హెచ్చరించారు. ఈ ఘటనపై విచారణ జరిపి కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని ఎస్సీ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్ దయారాణి తెలిపారు విద్యార్థులు కడుపు నింపుకోవడానికి పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కాల్సిన దుస్థితి, హాస్టల్ వార్డెన్ల నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. భోజన సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత గల అధికారులు, నిర్లక్ష్యం వహిస్తే, విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారే ప్రమాదం ఉంది. స్థానికంగా ఉంటూ విద్యార్థుల బాధ్యత చూడాల్సిన వార్డెన్‌పై ఉన్నతాధికారులు సీరియస్‌గా స్పందించి , హాస్టల్ నిర్వహణలో పారదర్శకతను, బాధ్యతాయుతమైన విధానాలను తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.


## తలలో త్రిశూలం దిగి బాలుడు మృతి

**మహారాష్ట్ర** భార్యాభర్తల మధ్య జరిగిన గొడవ అభం శుభం తెలియని ఓ చిన్నారి నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. తమ్ముడు, మరదలు గొడవ పడుతుండటంతో అడ్డుకోవడానికి వచ్చిన బావపైకి మరదలు త్రిశూలం విసిరింది. ఆ త్రిశూలం తలలో గుచ్చుకుని బావ కొడుకు అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యాడు. మహారాష్ట్ర లోని అహ్మద్‌నగర్ జిల్లా లో గురువారం ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అహ్మద్‌నగర్ జిల్లాలోని కేడ్‌గావ్ గ్రామం అంబెగావ్ రిహాబిలిటేషన్ కాలనీకి చెందిన సచిన్ మెంగ్వాడే, పల్లవి మెంగ్వాడే ఇద్దరూ భార్యాభర్తలు. గురువారం భార్యాభర్తల మధ్య గొడవ జరిగింది. ఈ గొడవను ఆపేందుకు సచిన్ మెంగ్వాడే అన్న నితిన్ మెంగ్వాడే, అతడి భార్య భాగ్యశ్రీ ప్రయత్నించారు. ఈ క్రమంలో అప్పటికే ఆగ్రహంతో ఊగిపోతున్న పల్లవి మెంగ్వాడే తన బావ నితిన్



మెంగ్వాడే పైకి త్రిశూలం విసిరింది. దాంతో ఆ త్రిశూలం నుంచి తప్పించుకునేందుకు నితిన్ మెంగ్వాడే పక్కకు జరిగాడు. అయితే నితిన్ వెనుకాలే తన తల్లి భాగ్యశ్రీ చంకలో ఉన్న 11 నెలల బాలుడు అవదూత్ మెంగ్వాడే తలలోకి ఆ త్రిశూలం దూసు కెళ్లింది. దాంతో అవదూత్ విలవిల్లాడుతూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పల్లవి మెంగ్వాడే, సచిన్ మెంగ్వాడేపై కేసులు బుక్ చేశారు. ఘటనపై ప్రశ్నించేందుకు నితిన్ మెంగ్వాడేను కూడా అదుపులోకి తీసుకున్నారు.

## ఫ్రీడమ్ ఫైటర్స్‌ను ఉగ్రవాదులుగా బెంగాల్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు




**పశ్చిమబెంగాల్ :** రాష్ట్రంలోని ఓ ప్రభుత్వ యూనివర్సిటీ నిర్వహించిన పరీక్షల్లో హిస్టరీ ప్రశ్న పత్రంలో ఫ్రీడమ్ ఫైటర్స్‌ను అవమానించేలా ఓ ప్రశ్న అడిగారు. స్వాతంత్ర్య సమరయోధులను ఆ ప్రశ్నలో ఉగ్రవాదులు గా పేర్కొన్నారు. దీనిపై బెంగాల్‌లోని ప్రతిపక్ష బీజేపీ విమర్శలు గుప్పిస్తోంది. తృణమూల్ సర్కారు ఫ్రీడమ్ ఫైటర్స్‌ను అవమానిం చిందని బీజేపీ నాయకుడు, ప్రతిపక్ష నేత సువేంధు అధికారిమండిపడ్డారు. పశ్చిమ మిద్నాపూర్‌లోని విద్యాసాగర్ యూనివర్సిటీ మరోసారి స్వాతంత్ర్య సమరయోధులను అవమానించేలా ప్రశ్న ఇచ్చిందని సువేందు విమర్శించారు. ఈ మేరకు ఆ ప్రశ్నపత్రాన్ని ఆయన సోషల్ మీడియాలో షేర్ చేశారు. అందులో.. 'స్వాతంత్ర్య సమరయోధుల దాడిలో మరణించిన ముగ్గురు మిద్నాపూర్ జిల్లా మెజిస్ట్రేట్‌ల పేర్లను తెలుపండి' అని అడగడానికి బదులుగా.. 'తిరుగుబాటుదారుల/ఉగ్రవాదుల దాడిలో మరణించిన ముగ్గురు మిద్నాపూర్ జిల్లా మెజిస్టేట్‌ల పేర్లను తెలుపండి' అని అడిగారు. అయితే ఈ ప్రశ్నపై యూనివర్సిటీ వీసీ దీపక్ కుమార్ కౌర్ స్పందించారు. టైపికల్ తప్పదం వల్ల తప్పుడు ప్రశ్న వచ్చిందని తెలిపారు. అయితే జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమరయోధులకు సంబంధించిన విషయం కావడంతో తాము దీన్ని తేలిగ్గా తీసుకోవడం లేదని అన్నారు. ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ నుంచి తాను నివేదిక కోరానని, దాని ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటానని చెప్పారు.

## వరదల్లో కొట్టుకుపోయిన రెండు కుటుంబాలు.. 150 కి.మీ దూరంలో మృతదేహాలు

**హిమాచల్ ప్రదేశ్** హిల్‌స్టేట్ హిమాచల్ ప్రదేశ్ ను భారీ వర్షాలు అతలాకుతలం చేసిన విషయం తెలిసిందే. ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు వరదలు సంభవించాయి. ఈ వరదలకు ఇళ్లు, రహదారులు, వంతెనలు కొట్టుకుపోయాయి. దాదాపు 100 మంది ప్రాణాలు కోల్పోయారు. పదుల సంఖ్యలో ప్రజలు గల్లంతయ్యారు. వారి కోసం రెస్క్యూ బృందాలు గాలింపు కొనసాగిస్తున్నాయి. కాగా, పది రోజుల క్రితం పంగ్లాడ్ గ్రామంలో వరదల కారణంగా రెండు కుటుంబాలకు చెందిన తొమ్మిది మంది గల్లంతయ్యారు. వారిలో నలుగురి మృతదేహాలను 150 కిలోమీటర్ల దూరంలోని జ్వాలాపూర్ లో అధికారులు గుర్తించారు. మరో ఐదుగురి ఆచూకీ కోసం తీవ్రంగా గాలిస్తున్నారు. జూన్ 20న రుతుపవనాలు ప్రారంభమైనప్పటి నుంచి జులై 6 నాటికి దాదాపు 23 ఆకస్మిక



వరదలు సంభవించాయి. 19 క్లౌడ్ బరస్ట్‌లు, 16 చోట్ల కొండచరియలు విరిగిపడ్డాయి . ఈ ప్రకృతి విపత్తులో భారీగా ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. వర్షాల కారణంగా సంభవించిన ప్రమాదాల్లో రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకూ మరణించిన వారి సంఖ్య 91కి పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. 34 మంది గల్లంతయ్యారు. మరో 130 మంది గాయపడ్డారు. మరోవైపు జులై 16వ తేదీ వరకూ హిమాచల్ ప్రదేశ్‌లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. కాంగ్రా, సిర్మౌర్‌లోని కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. ఈ మేరకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. మరోవైపు జూలై 11 నుంచి 16 వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.


# మహిళల కోటాలో బీహార్ ఆదర్శం

మహిళలు విద్యావంతులైనప్పుడు మాత్రమే జనాభా పెరుగుదల అదుపు లోకి వస్తుంది. మహిళలు నిరక్షరాస్యులుగా ఉండటం వల్ల అణిచివేతకు గురౌతూ జనాభా నియంత్రణను కట్టడి చేయలేకపోతున్నారు. వారు విద్యావంతులైతేనే జనాభా నియంత్రణ సాధ్యమవుతుంది' అని బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ 2023 జనవరిలో బీహార్ రాష్ట్రంలో సమాధాన్ యాత్ర పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న సమయంలో వ్యాఖ్యానించడం మహిళల సాధికారతపై ఆయనకున్న అంకిత భావాన్ని తెలియజేస్తుంది. తాజాగా బీహార్‌లోని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 35 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని నితీశ్ కుమార్ నిర్ణయించడం మహిళల కోటా విషయంలో ఆదర్శబాటలో ముందడుగు వేసినట్టు స్పష్టమవుతోంది.అయితే బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈ ఏడాది చివర్లో జరగనున్నందున మహిళల ఓట్లను గుత్తగోలుగా కొల్లగొట్టడానికి ఈ ఎత్తుగడ అని విపక్షాల నుంచి విమర్శలు వస్తున్నా ఈ నిర్ణయం మహిళల జీవితాల్లో ప్రగతిదాయకమైన మార్పు తీసుకు వస్తుందని చెప్పవచ్చు. మద్యపాన నిషేధం, కులగణన వంటి బృహత్తర ప్రణాళికలను అమలులోకి తెచ్చి దేశం మొత్తం మీద ప్రత్యేకతను సాధించుకున్న బీహార్ రాష్ట్రం మరో సంచలనాత్మక నిర్ణయం తీసుకుంది. బీహార్‌లో శాశ్వత నివాసితులుగా ఉన్న స్థానిక మహిళలకే కులాలకు అతీతంగా ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో అన్ని విభాగాల పోస్టులకు ఈ ప్రత్యేక రిజర్వేషన్ వర్తిస్తుందని స్పష్టం చేశారు. స్థానికత అంటే కనీసం మూడేళ్ల నుంచైనా బీహార్‌లో ఉంటున్నట్టు ఆధారాలు చూపించాలి. స్వంతగా ఇల్లు లేదా భూమి ఉండాలి. మహిళలకైతే రాష్ట్రానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగి ఉండాలి. ఈ నిర్ణయం బీహార్ రాష్ట్రేతర మహిళా ఉద్యోగులపై ఎలాంటి నష్టం కలిగించదు. ఎందుకంటే ఇదివరకే వీరు 35 శాతం రిజర్వేషన్ ప్రకారం ఉద్యోగాలు పొందారు. ఇప్పుడు నిబంధన ప్రకారం బీహార్ నివాసులు కాని మహిళలకు ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అర్హత ఉండదు. 2016 లో కూడా నితీశ్ ప్రభుత్వం మహిళలకు 35 శాతం రిజర్వేషన్ విధానాన్ని తీసుకొచ్చింది. అప్పుడు ఆర్‌జెడి, కాంగ్రెస్ మిత్రపక్షాలతో జెడి(యు) అధికార కూటమికి కూడా ముఖ్యమంత్రిగా నితీశ్ కుమార్ ఉండేవారు. అప్పుడు మహిళలకు 35 శాతం రిజర్వేషన్ ముఖ్యంగా పోలీస్ రిక్రూట్‌మెంట్, కోఆపరేటివ్ సొసైటీలు తదితర కొన్ని రంగాలకే ఈ రిజర్వేషన్ అమలు చేశారు. అంతకు ముందు 2013లో పోలీస్ రిక్రూట్‌మెంట్‌లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్ అమలుకాగా, కోఆపరేటివ్ సొసైటీల్లో 50 శాతం వరకు మహిళలకు రిజర్వేషన్ కల్పించి మహిళా పక్షపాతిగా నితీశ్ పేరు తెచ్చుకున్నారు. బాలికల విద్యకు సంబంధించి ముఖ్యమంత్రి బాలికా సైకిల్ యోజన (నగదు పంపిణీ), ముఖ్యమంత్రి కన్యా ఉద్ధవ్ యోజన (విద్యార్థినులైన బాలికలకు ఆర్థిక సాయం) అమలు చేశారు. 2016 లో మహిళలకు 35 శాతం రిజర్వేషన్‌లో 'స్థానికులు' అన్న పరిమితి విధించకపోవడం విమర్శలకు దారి తీసింది. కానీ ఇప్పుడు 'స్థానికత' తప్పనిసరి చేయడంతో రాష్ట్రంలోని మహిళలకే ప్రభుత్వ ఉద్యోగాలు పొందే అవకాశం లభించింది. దేశంలోనే మూడవ అత్యధిక జనాభా కలిగిన బీహార్‌లో 2001లో 8.3 కోట్ల మంది ఉండగా, 2011 నాటికి 10.41 కోట్ల మంది ఉన్నారు. వీరిలో పురుషులు 5,42.78,157 కాగా, మహిళలు 4,98,21, 295 మంది వరకు ఉన్నారు. ఈ దశాబ్ద కాలంలో జనాభా పెరుగుదల 28.43 శాతం వరకు కనిపించింది. జనాభా వేగంగా పెరుగుతుండడంతో అనేక సమస్యలు ఎదురవుతున్నాయి. నిరుద్యోగం, ఆర్థిక అసమానత, పరిమిత వనరులు, ఆరోగ్య సంరక్షణ, మౌలిక సదుపాయాలు, విద్యావకాశాలు ఇవన్నీ సవాలుగా నిలిచాయి. 2023 కులగణన ప్రకారం బీహార్‌లో అక్షరాస్యత 79.8 శాతం వరకు పెరిగింది. 2011లో 61.18 శాతం మాత్రమే ఉండేది. అంటే 18 శాతం



దశాబ్ద కాలంలోపెరిగింది.రాష్ట్ర జనాభాలో 1.57 శాతం కన్నా తక్కువ మంది రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా ఉన్నారు. గత నెల వరకు పోలీస్ శాఖలో 36 వేల మంది మహిళలు పని చేస్తున్నారు. 2007 నుంచి 2.5 లక్షల కన్నా ఎక్కువ మంది మహిళా ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. మహిళా సాధికారతే ప్రధాన లక్ష్యంగా నితీశ్ ప్రభుత్వం పాలనా సంస్థల్లో కూడా మహిళలకు పట్టం కట్టింది. పంచాయతీల్లో గత కొన్నేళ్లుగా మహిళలకు 50 శాతం కోటా కల్పించింది. మహిళా స్వయం సహాయక సంఘాలు కూడా 10 లక్షల కన్నా ఎక్కువే ఉన్నాయి.ఇక వివిధ రాష్ట్రాల్లో మహిళల ఉద్యోగ కోటాను పరిశీలిస్తే 2006లో ఉత్తరాఖండ్ ప్రభుత్వం రాష్ట్రంలో మహిళా అభ్యర్థులకు 30% సమాంతర రిజర్వేషన్ కల్పించింది. ఆ రాష్ట్రంలో నివసించే స్థానిక మహిళలకే వర్తింపచేసింది. 2022 లో కర్ణాటక ప్రభుత్వం అన్ని విభాగాల్లో అవుట్ సోర్స్ మహిళా ఉద్యోగులకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసింది. డేటా ఎంట్రీ ఆపరేటర్లు, హౌస్ కీపింగ్ సిబ్బంది, ఇతర గ్రూప్‌డి ఉద్యోగులు, డ్రైవర్లను అవుట్ సోర్సింగ్ ద్వారా నియమించింది. స్వయం ప్రతిపత్తి సంస్థలు, విశ్వవిద్యాలయాలు, పట్టణ స్థానిక సంస్థలు, ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు ఈ రిజర్వేషన్ వర్తించేలా చర్యలు తీసుకుంది. 2022లో మహిళా దినోత్సవం సందర్భంగా త్రిపుర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో , ఉన్నత విద్యాసంస్థల్లో మహిళలందరికీ 33 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ నిర్ణయించింది. 2020 లో పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం పంజాబ్ సివిల్ సర్వీస్, బోర్డులు, కార్పొరేషన్లకు ప్రత్యక్ష నియామకాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను ఆమోదించింది.

# పెరుగుతున్న జనాభా.. తగ్గుతున్న వనరులు




జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నది. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది. జనాభా ఇంతై%ౌ% ఇంతింతై%ౌ% అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుం ది భూమాత భారం ఎంతని మోస్తుంది పర్యావరణ, వాతావరణ, వనరుల స్థితిగతులు ఏమవుతాయి ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది అంతా అగమ్యగో చరం. ప్రమాదకరం. ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అధిక జనాభా వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలి.ఆధునిక కాలంలో మానవ వనరులకు చాలా ప్రాధాన్యత పెరిగింది. పెరుగుతున్న జనాభా కు అనుగుణంగా వనరులు పెరగడం లేదు. ముఖ్యంగా సహజ వనరులు రోజురోజుకూ తగ్గిపోతున్నాయి. 1987 'జులై 11' న ప్రపంచ జనాభా ఐదు బిలియన్లకు చేరుకుంది. ఆ రోజును 'ప్రపంచ జనాభా దినం' గా ఐక్యరాజ్యసమితి గుర్తించింది. ఇక 1989 నుండి క్రమం తప్పకుండా ప్రతి ఏడాది జులై 11వ తేదీన ప్రపంచ జనాభా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. నానాటికీ పెరుగుతున్న జనాభా.. తద్వారా తలెత్తే దుష్పరిణామాలను ప్రజలకు వివరించేందుకు, వారికి ఆయా సమస్యలపై అవగాహన కలిగించడమే 'ప్రపంచ జనాభా దినోత్సవ' ఆశయం. 2008 జూన్ 28 నాటికి ప్రపంచ జనాభా 6.7 బిలియన్ల వద్ద ఉండగా, 2012 నాటికి ఏడు బిలియన్లను చేరుకుందని ఐరాస తెలిపింది. మరో యాభై ఏళ్లలో ప్రపంచ జనాభా 9 బిలియన్లను చేరే అవకాశముందని కూడా సమితి పేర్కొంది.కాగా.. అమెరికా 304 మిలియన్ల మంది జనాభాతో మూడో స్థానంలో ఉండగా%ౌ% భారత్, చైనాలు మొదటి రెండు స్థానాల్లో ఉన్నాయి. పెరుగుతున్న జనాభాలో అభివృద్ధి చెందుతున్న దేశాలు కీలక పాత్ర పోషిస్తున్నట్టు ఈ సందర్భంగా సమితి అభిప్రాయపడింది. భారత్, అమెరికా, చైనా, బంగ్లాదేశ్, పాకిస్థాన్ తదితర తొమ్మిది దేశాలు వచ్చే 2050 నాటికి ప్రపంచ జనాభాలో సగం శాతాన్ని ఆక్రమిస్తాయని సమితి తెలిపింది. భూమండలంలో మానవజాతి అతి వేగంగా పెరిగిపోతున్న నేపథ్యంలో జనాభా నియంత్రణ, స్థిరీకరణ లాంటి అనేక విషయాలపై జనంలో అవగాహన పెంచడం, చైతన్యం తీసుకురావడం ఈ ఉత్సవ ముఖ్యోద్దేశం. జగత్తులోని జీవరాసులలోకెల్లా మానవజాతి అత్యంత తెలివైనది.మానవుడు తను జీవించడానికి ప్రకృతి సిద్ధమైన వనరులను, భూ, జల సంపదను వాడినంతగా ఈ జగత్తులో మరే ప్రాణి వాడదు. అంతేకాదు. మానవజాతి తన మనుగడ కోసం, అవసరాల కోసం, విలాసాల కోసం ఇతర ప్రాణులను కూడా సహజ వనరులతోపాటు సమూహంగా నాశనం చేయగలదు. మానవుడు తన అవసరాలు, విలాసాల కోసం అద్భుతాలను సృష్టిస్తున్నాడు. ఈ పరివర్తన వెనుక ప్రకృతి వనరుల నిర్మూలనలు, పశు, పక్ష, వృక్ష జాతి వినాశనలు, బలి దానాలు దాగి ఉన్నాయి అన్న నగ్నసత్యాన్ని విస్మరించకూడదు. జనాభాకు, పర్యావరణానికి ప్రత్యేక సంబంధం ఉన్నది. విశ్వంలో మూడొంతులు నీరు ఉంటే ఒక వంతు భూమి ఉంది.జనాభా ఇంతై%ౌ% ఇంతింతై%ౌ% అన్నట్లుగా పెరిగిపోతే జగమంతా జనమయమైతే ఏం జరుగుతుంది భూమాత భారం ఎంతని మోస్తుంది పర్యావరణ, వాతావరణ, వనరుల స్థితిగతులు ఏమవుతాయి ప్రజల జీవన ప్రమాణాల పయనం ఎలాగుంటుంది అంతా అగమ్యగోచరం. ప్రమాదకరం. ఈ ప్రశ్నలకు సమాధానాలు కావాలి. అధిక జనాభా వల్ల కలిగే దుష్ఫలితాల నివారణ పథకాలు, దిద్దుబాటు చర్యలు, కట్టుబాట్లను కనుగొనాలి. ఈ ఆలోచనలు ప్రపంచ గణాంక శాస్త్రవేత్తలను, జనాభా నియంత్రణ నిపుణులను సుమారు అర్ధశతాబ్దం క్రితమే జాగరూకల్ని చేసాయి. అప్పటి నుంచి ప్రపంచ జనాభాను కట్టుదిట్టం చేయాలని, తద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచాలని ప్రపంచ దేశాలలో చర్యలు మొదలైనాయి.హద్దూ, అదుపు లేకుండా పెరిగే ప్రపంచ జనాభాను పరిశీలిస్తే ఎంతటి ప్రమాద స్థాయికి చేరుకుందో బోధపడుతుంది. తాజా గణాంకాల ప్రకారం ప్రపంచ జనాభా గడియారం ప్రకారం ప్రతి సెకనుకూ ఐదుగురు పుడుతున్నారు. ఇద్దరు చనిపోతున్నారు. అంటే ప్రపంచంలో భూమి మీద ప్రస్తుతం ఒక సెకెండుకు సగటున ముగ్గురు పెరుగుతున్నారన్నమాట. ఇంకా లోతుగా పరికిస్తే నిమిషయానికి 180 మంది, గంటకు 10,800 మంది, రోజుకు 2,59,200 మంది ప్రతి ఏడాదికి 9,46,08,000 పెరిగిపోతున్నారు. మరో పక్క భూ సంపద క్షీణిస్తున్నది. 2011 మార్చి 1వ తేదీ నాటికి మన దేశ జనాభా 121,01,99,422. అందులో పురుషులు సుమారు 62 కోట్లు కాగా, స్త్రీలు సుమారు 58 కోట్ల పైచిలుకు మాటే. ఇంకో వాస్తవం గత పదేళ్ళకాలంలో మన దేశ జనాభా 18.1 కోట్లు పెరిగింది. మన దేశ జనాభా అమెరికా, ఇండోనేషియా, బ్రిజెల్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, జపాన్ దేశాల మొత్తం జనాభాతో సమానం. మన దేశం జనాభా పెరుగుదల ఇదే రీతిలో కొనసాగితే 2025 నాటికల్లా అధికారికంగా భారత్ చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభాగల దేశంగా ఆవిర్భవించడం తథ్యం అని అమెరికా గణన సంస్థ వెల్లడించింది. సత్వరమే భారత్ దిద్దుబాటు చర్యలు, జనస్థిరీకరణ, నియంత్రణకు పూనుకోవాలి లేదా ఆఫ్రికా దేశాల మాదిరి ఆకలి, దారిద్ర్యం, కరువు రక్కసులు పడగలిప్పడం అనివార్యం అనడంలో మరో మాట లేదు. 2024లో ప్రపంచ జనాభా 8.1 బిలియన్లుగా వుంది.ప్రపంచంలోనే కుటుంబ నియంత్రణ పథకాలను అధికారికంగా ప్రవేశపెట్టిన దేశం మన దేశమే. 1950లోనే కుటుంబ నియంత్రణ కోసం నూతన సూత్రీకరణాలను చేసి లక్షలు, కోట్లు ఖర్చు చేసింది. అయినా ఆశించిన ఫలితాలు సాధించలేకపోయాం.

# మాదిగలు మహారాజులు, జాంబవంతుని వారసులు




హిందు పురాణాలలోని సంకల్ప మంత్రంలో 'జంబుద్వీపే భరత వర్షే భరతఖండే పదాలు ఉచ్చరింస్తారు. వీటి ప్రకారం ఒకప్పుడు జంబుద్వీపం, అందులో భారతదేశం భాగమని అర్థమవుతుంది. మరి ఈ జంబూద్వీప భూమండలానికి తొలి మూలపురుషుడు, జాంబవ మహాచక్రవర్తి అని 'జాంబవ ఇతిహాసం' చెబుతున్నది. ఇది డక్కలి వారి మౌఖిక జానపద చరిత్ర. జాంబవంతుడు ఈ భూమికి ఆది దేవుడు, మహాప్రభువు, మహారాజు.ఈ దేశాన్ని మొదట జంబూద్వీపం అనే వారని జానపద ఇతిహాసం, మౌఖిక చరిత్ర, శాస్త్రీయ పరిశోధనలు, చరిత్రకారులు, విదేశీ సాహిత్య ఆధారాలు చెబుతున్నాయి. ఈ నేలకు మొదటగా పేరు పెట్టింది మాదిగ జాతి బిడ్డని, మన ఉనికిని, గొప్పతనాన్ని చాటిచెపుతున్నాయి. నేటి మాదిగలు జాంబవంతుని వారసులు, జాంబవంతుని వారసత్వంగా వచ్చిందే ఈ మానవజాతి. అందుకే సమస్త మానవాళి గురించి జరిపే ప్రపంచ జనాభా దినోత్సవ రోజైన జులై 11 జాంబవంతుని జయంతినీ మాదిగ జాగృతి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహిస్తున్నారు. జంబుద్వీపం అంటే కేవలం భారత ఉపఖండమే కాదు. ఇందులో ఆసియా, ఐరోపా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా ఉండేవి.భరతవర్షం అని పిలబడే భారతదేశం కూడా భాగమే. భారతదేశం ఈజిప్టు, అఫ్ఘానిస్తాన్, బలుచిస్తాన్, ఇరాన్, సుమేరియా, క్యాస్పియన్ సముద్రం వరకు వ్యాపించి ఉండేది. జంబుద్వీపానికి మొదటి పాలకుడు జాం బవంతుడు.ఆయనే భూమిపై మానవ నాగరికతను, సంస్కృతిని, విలువలను నెలకొల్పాడని చరిత్ర చెబుతుంది. స్వేచ్ఛ, సమానత్వం, సోదర భావాన్ని నేర్పిన గొప్ప మహనీయుడు. గణతంత్ర విలువల ద్వారా రాజ్యాన్ని పాలించిన రాజు. మనుషులకు ఆహారాన్ని, ఆరోగ్యాన్ని అందించిన గొప్ప దేవుడు. కుల, మత, వర్ణ భేదాలు లేకుండా మనుషుల మధ్య ప్రేమను నింపి, మానవ విలువలతో రాజ్యాన్ని ఏలాడు. స్త్రీలను గౌరవించే మాతృస్వామ్య వ్యవస్థ కేంద్రంగా జాంబవ చక్రవర్తులు రాజ్యపరిపాలన చేసేవారు.

## నాటుసారా స్వాధీనం, ఇద్దరు అరెస్ట్



**జియ్యమ్మవలస మండలం :జులై 11**జియ్యమ్మవలస మండలం, దాసరిపేట గ్రామ సమీపంలోని వట్టిగెడ్డ రిజర్వాయర్ కాలువ గట్టు వద్ద శుక్రవారం కురుపాం ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిపిన దాడుల్లో 300 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని, ఇద్దరిని అరెస్టు చేశారు.నాటుసారా రవాణాకు సంబంధించి అందిన సమాచారం మేరకు రూట్ వాచ్ చేస్తుండగా, %ూ 35ూ% 5708 నంబరు గల టాటా ఇండిగో తెల్లటి కారులో నాటుసారా రవాణా చేస్తుండగా గుర్తించారు. కారు డ్రైవర్ వడ్డాది సురేష్ పాలకొండ మండలం చినమంగలాపురం, బొత్స అనిల్ కుమార్ జియ్యమ్మవలస మండలం చినమేరంగి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి 20 ప్లాస్టిక్ క్యాన్లలో నిల్వ చేసిన 300 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు.వీరికి నాటుసారా సరఫరా చేసిన రాయగడ జిల్లా సందుబడి గ్రామానికి చెందిన రత్నాల మాధవ్, వంగర మండలం కోదుల గుమడ గ్రామానికి చెందిన బొచ్చ బలరాం, చినమేరంగికి చెందిన మీసాల శ్రీకాంత్, సిరిపురపు అశోక్, సిరిపురపు కళావతిలపై కూడా కేసులు నమోదు చేసినట్లు ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తెలిపారు. అలాగే, కారు యజమాని సింహాచలం కొమరాడ మండలం గంగిరేగువల పై కూడా కేసు నమోదు చేశామని, త్వరలోనే వీరందరినీ అరెస్టు చేస్తామని ఆయన వెల్లడించారు.ఈ సందర్భంగా సీఐ పి. శ్రీనినివాసరావు మాట్లాడుతూ గ్రామాల్లో తరచుగా నాటుసారా తయారీ, రవాణా, అమ్మకాలు చేస్తూ పట్టుబడుతున్న వారిపై, అలాగే నాటుసారా వ్యాపారానికి పరోక్షంగా సహకరిస్తున్న వారిని స్పెషల్ స్క్వాడ్‌ల సహాయంతో ట్రాక్ చేస్తున్నామని తెలిపారు. అటువంటి వారు మరలా పట్టుబడితే వారిపై పీడీ చట్టం ప్రయోగిస్తామని హెచ్చరించారు.ఈ దాడుల్లో ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ జె. రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

## చెన్నారావుపేట పోలీస్ స్టేషన్లో పలు రికార్డులను పరిశీలించిన వరంగల్ డీసీపీ అంకిత్ కుమార్



**చెన్నారావుపేట: 11 జూలై** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ ను శుక్రవారం వరంగల్ డీసీపీ అంకిత్ కుమార్ సందర్శించారు. పోలీస్ స్టేషన్లో రికార్డులను తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా స్టేషన్లో నమోదు అవుతున్న కేసుల వివరాలను, పెండింగ్ లో కేసుల వివరాలను పరిశీలించారు. రోడ్డు ప్రమాదాలు, నేరాలు, మాదకద్రవ్యాల నియంత్రణకు పోలీసులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్లో నోటీస్ బోర్డ్ పై ఉన్న ఖైదీల వివరాలను చూశారు. ఈ సందర్భంగా డీసీపీ అంకిత్ కుమార్ మాట్లాడుతూ: పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వచ్చిన ఫిర్యాదులపై పోలీసులు వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాలలో యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలు అవుతున్న నేపథ్యంలో రాత్రి వేళల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి రోడ్డు ప్రమాదాలను అరికట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, నెక్కొండ సిఐ శ్రీనివాస్, చెన్నారావుపేట ఎస్సై రాజేష్ రెడ్డి, పోలీస్ పాల్గొన్నారు.

## చెన్నారావుపేట తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీఎస్పీ నాయకులు



**చెన్నారావుపేట: 11 జూలై** వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని బీఎస్పీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బిసి ఎస్సి ఎస్టి రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిబాట పట్టాలంటే ఉచిత బస్సు పెట్టాలని, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.కావున విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్ గౌడ్, యాదగిరి, స్వామి, బిక్షపతి, రమేష్, సామేలు, శ్రీనివాస్, మురళీ కృష్ణ, సునీల్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ ఆధ్వర్యంలో



**- సిర్పూర్(టి)ప్రెస్ క్లబ్ లో జర్నలిస్టులతో కలిసి ఘనంగా నిర్వహించిన కబీర్ అహ్మద్ జన్మదిన వేడుకలు**

**సిర్పూర్ టౌన్: జూలై 11,**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)మండల కేంద్రంలోని ప్రెస్ కార్యాల యంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షు లు రిజ్వాన్ ఉల్లా ఖాన్ ఆధ్వర్యంలో జర్నలిస్టుల తో కలిసి ఆర్టీఐ లైవ్ న్యూస్ కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మొహమ్మద్ కబీర్ అహ్మద్ జన్మదిన వేడుకల ను ఘనంగా నిర్వహించా రు.అనంతరం ప్రెస్ క్లబ్ జర్నలిస్టులు,రాజశేఖర్, నీరటి శ్రీధర్,డోంగ్రిరవీందర్ సాయికిరణ్,సోషల్ వర్కర్ ఇలియాజ్ అహ్మద్,కరణ్, సమీర్,చోటులతో కలిసి సిర్పూర్(టి) ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ మాట్లాడుతూ!కబీర్ అహ్మద్ కు ప్రెస్ క్లబ్ జర్న లిస్టుల తరపున జన్మదిన శు భాకాంక్షలు తెలుపుతూ వేడుకలను ఘనంగా నిర్వ హించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా సత్యం కోసం పోరాడే సింహహృదయుడు,కబీర్ అహ్మద్ దుర్మార్గాన్ని ప్రశ్నిం చే ధైర్యం గలవారు.మీడి యా రంగంలో నిజాయితీ తో నిబద్ధతతో ప్రజల సమ స్యలపై తన జీవితాన్ని అంకితం చేస్తూ అలాంటి అరుదైన యోధుడే కబీర్ జర్నలిస్టుగా,సమాచార హక్కు చట్టం-2005,ఆర్టీఐ జిల్లా ప్రతినిధి పదవిలో ఉంటూ వార్తలు రాయడ మే కాక ప్రజల గుండె నొప్పి ని పదాలుగా మల్చడం ఆయన ప్రత్యేకత సమస్య లపై అధికారులను ప్రశ్ని స్తూ వ్యవస్థను కదిలించే ధైర్యాన్ని కలిగిన గొంతుక కబీర్ కలం.రిపోర్టింగ్ బాధి తులకుఓదార్పు,యువతకు స్ఫూర్తి,ప్రజలకు ఆశ జ్యోతి అవినీతిపై ఎదురెళ్లే ధైర్యం ఎదురుగా నిలబడే వికాసం ఆయన జీవితం ఎన్నో ఒత్తిడిలు,అడ్డంకులు ఎదురైనా ప్రజల మద్దతు తో న్యాయ పరిరక్షణతో కొనసాగుతున్నారు.ఆయ న వెనుక ఉన్నది ప్రజల విశ్వాసం,న్యాయం కోసం వేసే అడుగులు,వారి పని వార్తలురాయడమేకాదు. నిరుపేదలకుఅండగా,సామాన్య మానవునికి తోడుగా, మధ్యతరగతి వారికి ధైర్యంగా ఉంటూ ప్రతి ఒక్కరి గోడును ప్రపంచా నికి వినిపించే గొంతుకాగా వెలిగిపోతురు.ప్రజా ఉద్య మాల నడిచే బాటలో కలం తో రక్తాన్ని వ్రాసే అరు దైన వ్యక్తి పలుమార్లు బాధి తుల కన్నీళ్లను పంచుకున్న అధికారులు ఎంత దారు ణంగా ఉన్న ఆయన ఎదు రులేని ధైర్యం తోనిలబడ తారు.అవినీతిపై ఎదురు లేనిస్వరం అదే కబీర్ కలం వారిపై కొందరు ఒత్తిడి తేవాలనియాత్నించిన మౌనంపాలన చేయాలని చూసినా ఆయనను ఆప లేక పోయారు.ఎందుకంటే ఆయన కలం వెనుక ప్రజల విశ్వాసం ఉంది.ప్రజలకు న్యాయం కోసం ఆయన చేసే ప్రయత్నంపట్ల నమ్మ కం ఉంది. అందుకే వారి జన్మదిన సందర్భంగా పుట్టినరోజు వేడుకలను జర్నలిస్టులతో కలిసి ఘనంగా నిర్వహించా మని అదే విధంగా కబీర్ అహ్మద్.ఆయుఆరోగ్యలతో ఆనందంగా సుఖ సంతోషాలతో సుదీర్ఘమైన జీవితం కలగాలని మరిన్ని ప్రజా సమస్యలను వెలికి తీసే ధైర్యం కలగాలని వా రు రాసే ప్రతి పదం సత్యా నికి న్యాయానికి మార్గం కావాలని,వారి కలం ప్రజల ఆశలకు వెలుగుదీసే దీపం లా యేప్పటికి వెలిగి పోవా లని కాంక్షిస్తూ వారికి హృద యపూర్వక జన్మదిన శుభా కాంక్షలుతెలియజేస్తూన్నాం కబీర్ అహ్మద్ పుట్టినరోజు వేడుకల కార్యక్రమంలో సిర్పూర్(టి)ప్రెస్ క్లబ్ అధ్య క్షులు రిజ్వాన్ ఉల్లా ఖాన్ రిపోర్టర్ లు రాజశేఖర్ నీరటి శ్రీధర్,మొహమ్మద్ కబీర్ అహ్మద్,డోంగ్రీ రవీందర్,సాయికుమార్ సోషల్ వర్కర్ ఇలియాజ్ అహ్మద్,కరణ్, సమీర్ హుస్సేన్,చోటు పాల్గొన్నారు.

## వేలాది మందికి కంటిచూపును అందిస్తున్న సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిభిరం



**- ఏడు(7)రోజులుగా నిరంతర సేవలు నేటితో ముగిసిన ఉచిత కంటి పరీక్షలు నాలుగు రోజులుగా"110 మంది కంటి శుక్లాల పేషెంట్లకు" విజయవంతంగా సర్జరీలు పూర్తి.. గతవారం రోజులనుండి శిబిరాన్ని సందర్శించిన 6000మంది.**

**- 4500 మందికి పైగా నిరుపేదలకు విజయవంతంగా ఉచిత కంటి పరీక్షలు పూర్తి చేయగా..**

**- 2800 మందికి పైగా ఉచిత కంటి అద్దాల పంపిణీ..**

**- 170 మంది పేషెంట్లు కంటి శుక్లాల సర్జరీకి ఎంపికవగా,ఈరోజు వరకు"110" మంది పేషెంట్లకు ఆపరేషన్లు పూర్తి,సోమవారం వరకు కొనసాగనున్న సర్జరీల ప్రక్రియ**

**కల్వకుర్తి:జులై 11,**

కల్వకుర్తి నియోజకవర్గ వర్గ మరియు పరిసరప్రాంత ప్రజలకోసం ఐక్యతఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు లిబిూూఖ -జ.ూ.ూ% సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ చెన్నై వారిచేకల్వకుర్తి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిభిరంలో ఈరోజుతో కంటి పరీక్షల సేవలు ముగియనుండటంతో సుమారుగా 1200 మందికి పైగా ఉచిత కంటి శిబిరానికి హాజరయ్యారు.ఈ సందర్భంగాసుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు ఉచిత కంటి వైద్య సేవలు అందించి,వారికి కంటి సమస్యలకు తగిన పరిష్కారం అందిందంతో పాటు కంటి సర్జరీలతో కంటి చూపును అందించాలనేమా ప్రయత్నంలో బాగంగా ఏర్పాటు చేసిన కల్వకుర్తి కంటి వైద్య శిబిరానికి వస్తున్న స్పందన సంతోషకరమని,ఈరోజు కంటి పరీక్షలకు చివరిరోజు కావడంతో నియోజకవర్గ మరియు పరిసరప్రాంత ప్రజలు పెద్ద ఎత్తున ఉచిత కంటి వైద్య శిబిరానికి హాజరయ్యారని,ఈ ఒక్కరోజేలోనే 1200 మంది శిబిరానికి హాజరయ్యారని,800 మందికి కంటి పరీక్షలు నిర్వహించామని,వీరిలో 550 మందికిపైగా ఉచితంగా కంటి అద్దాల పంపిణి చేశామని,ఈ ఏడు రోజుల ఐ క్యాంప్ కి 6000 మందికి పైగా హాజరవ్వగా,వారిలో 4500 మందికి కంటి సమస్యలు గల వారికి పరీక్షలు చేసి,2800 మందికి పైగా ఉచిత అద్దాలు పంపిణీ చేశామని,కంటి శుక్లాల సర్జరీకి ఎంపిక అయిన 170 మంది పేషెంట్లో ఈరోజుతో 110 మందికి విజయవంతంగా ఆపరేషన్లు పూర్తి చేశామని,కంటి ఆపరేషన్ల ప్రక్రియ సోమవారం వరకు పొడిగించడం జరిగిందని,ఇంత పెద్ద ఎత్తున మా క్యాంప్ సేవలను ఉపయోగించుకున్న నియోజకవర్గ ప్రజానికానికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు కార్యక్రమంలోఐక్యత ఫౌండేషన్ సభ్యులు శ్రీరాములు,నరేందర్ గౌడ్, యూసుఫ్ బాబా,గణేష్,రఘు,యాదయ్య,శ్రీపతి,శేఖర్,రాఘవేందర్,శ్రీను, నాగిళ్ల శివ, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**లకమలాపూర్, జూలై 11** భారతీయ జనతా పార్టీ కరీంనగర్ పార్లమెంటు సభ్యులు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ జన్మదిన వేడుకలు కమలాపూర్ మండలం భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ శ్రేణులు కేకును కట్ చేసి తన అభిమాన నాయకుడికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. బండి సంజయ్ మరిన్ని అత్యున్నత పదవులు పొందాలని కరీంనగర్ పార్లమెంట్ తో పాటు దేశ ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కలిగించాలని ఆకాంక్షించారు. అనంతరం కమలాపూర్ మండలంలో ని హాస్పటల్లో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్ రెడ్డి, మాజీ సర్పంచ్ చెలిక శ్రీనివాస్,భూపతి ప్రవీణ్, తుమ్మ శోభన్ బాబు, బండి కోటేశ్వర్,మహమ్మద్ రాజ్ మహమ్మద్, ఇనుగాల రత్నాకర్, జక్కుల రమేష్, పోలోజు రాజేశం, గొర్రె మధుసూదన్ రెడ్డి,చేరాల రాంబాబు, చెరిపల్లి రతన్ కుమార్, బోయిని సుభాష్, రాజేశ్వర్ రావు,అకినపెల్లి రవీందర్, ఆముదపురం రామారావు,బుర్ర కుమారస్వామి, చిట్టీ సుందరయ్య,శనిగరపు సంపత్, మేడిపల్లి రాజు,పిసాల రవీందర్, మేకల ఓదెలు, గుర్రం సురేష్, పుస్కూరి రాంబాబు, రావుల ఆకాష్, తోట రాంప్రసాద్, రఘు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేట తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీఎస్పీ నాయకులు

**చెన్నారావుపేట: 11 జూలై**



వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని బీఎస్పీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. బిసి ఎస్సి ఎస్టి రైట్స్ అండ్ రాజ్యాధికార సాధన జేఏసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. బడిబాట పట్టాలంటే ఉచిత బస్సు పెట్టాలని, విద్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు.కావున విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు ప్రయాణం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు రాజేందర్ గౌడ్, యాదగిరి, స్వామి, బిక్షపతి, రమేష్, సామేలు, శ్రీనివాస్, మురళీ కృష్ణ, సునీల్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు మైనార్టీగురుకుల పాఠశాల రోడ్డు మరుమత్తులుచేయాలని ధర్నా

**- బి ఆర్ ఏస్ పార్టీ నియోజకవర్గం కన్వీనర్ శ్యాం రావు ఆధ్వర్యంలో.**

**కాగజ్ నగర్:జులై 11,**

కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాగజ్ నగర్ మండలంచింత గూడా, బలగలగ్రామంలోని మైనార్టీ గురుకుల పాఠశాలకు వెళ్ళే రోడ్డు మొత్తం బురదమయమైంది.ఈ పాఠశాల లో సుమారు 500 మంది విద్యార్థులు చదువుతున్నారు..జిల్లా నలుమూలలనుండి విద్యార్థుల తల్లి దండ్రులు పాఠశాలకు రావడాని కి చాలా ఇబ్బందులు పడుతున్నారు. .అధికారం లో ఉన్నా ప్రజాప్రతి నిధులు, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, పట్టించుకోవడం లేదు. ఉదయం 10 గంటలకుబి ఆర్ ఎస్ పార్టీ తరుపున ధర్నా నిర్వహించి అధికారుల దృష్టికి తీసుకెళ్లి



సమస్యను పరిష్కరించే దిశగా పోరాటం చేయవలసి ఉన్నందున..రోడ్డు మారుమత్తులు చేయాలని 2025జులై 12న ధర్నాఉన్నందున కాగజ్ నగర్ పట్టణ బి ఆర్ ఎస్ పార్థి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్య లో వచ్చి విజయ వంతం చేయాలని నియోజకవర్గం కన్వినర్ శ్యాం రావుఒక ప్రకటనలో పేర్కొన్నరు.

## తాండూర్ సీఐగా ఎన్ దేవయ్య బాధ్యతలు స్వీకరణ



**తాండూర్** : తాండూర్ సర్కిల్ నూతన సీఐగా ఎన్ దేవయ్య శుక్రవారం ఉద్యోగ బాధ్యతలను స్వీకరించారు. బెల్లంపల్లి వన్ టౌన్ సీఐగా పనిచేసిన దేవయ్య తాండూర్‌కు బదిలీపై వచ్చారు. సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన దేవయ్యకు తాండూర్, మాదారం ఎస్సైలు డీ కిరణ్ కుమార్, సౌజన్య, పోలీసులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సీఐ మీడియాతో మాట్లాడారు.

# చెన్నారావుపేట మండల కేంద్రంలో గొర్రెల మందపై కుక్కల దాడి

**-కుక్కల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేసిన జిఎంపిఎస్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్.**



**చెన్నారావుపేట: 11**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో కుక్కలు గొర్రెల మందపై దాడి చేశాయి. వివరాల్లోకి వెళ్తే శుక్రవారం మండల కేంద్రానికి చెందిన కోరే బాబు, ఆల్లి బిక్షపతి గొర్రెల మందపై కుక్కలు దాడి చేయగా 11 గొర్రెలు తీవ్ర గాయాల పాలయ్యాయి, నాలుగు గొర్రెలు చనిపోవడం జరిగింది.విషయం తెలుసుకున్న గొర్రెలు, మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి, స్థానిక చెన్నారావుపేట మండల పశు వైద్య అధికారి డాక్టర్ మంజులాల్ కి సమాచారం ఇవ్వగా స్పందించిన ఆయన గాయపడిన గొర్రెలకు చికిత్స అందించారు.అనంతరం పరికి మధుకర్ మాట్లాడుతూ: రాష్ట్రంలో, జిల్లాలో గొర్రెల మందలపై కుక్కల దాడులు రోజురోజుకు పెరుగుతున్నాయని, గొర్రెల కాపరులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన చెందారు.ఉమ్మడి రాష్ట్రంలో గొర్రెలకు, మేకలకు ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించేదని, కానీ తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుండి ఇప్పటివరకు ఏ ఒక్క గొర్రెకు కూడా ప్రభుత్వం ఇన్సూరెన్స్ చేయించలేదని అన్నారు. ప్రత్యేక రాష్ట్రంలో గొర్రెల కాపరులకు ఒరిగిందేమీ లేదని ఆయన మండిపడ్డారు.ప్రతి సంవత్సరం గొర్రెలకు ఉచితంగా మూడుసార్లు నటల మందు పంపిణీ చేసేదని, కానీ సంవత్సరం కాలం నుండి నటల మందు అందించడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. ప్రభుత్వ పశు వైద్యశాలలో సరైన మందులు లేక పెంపకం దారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని అన్నారు.మూగజీవాలకు ఇన్సూరెన్స్ తో సంబంధం లేకుండా బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఇప్పటికైనా కుక్కల నియంత్రణకు చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని పరికి మధుకర్, బోయిని నాగరాజు, మంగ జగన్, కుక్కల సతీష్ డిమాండ్ చేశారు.

# పోలీస్ డ్యూటీ మీట్లో మద్నూర్ ఎస్సై విజయ్ కొండ కి 2 పతకాలు



**మద్నూర్: జులై 11,**
కామారెడ్డి జిల్లా మద్నూర్ ఎస్సై విజయ్ కొండ గారికి కరీంనగర్ లో జూలై 7, 8 తేదీల్లో జరిగిన 2వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్లో తన వృత్తి నైపుణ్యాన్ని ప్రదర్శించి రెండు వెండి పతకాలను కైవసం చేసుకున్నారు. ఫోరెన్సిక్, ఫొటోగ్రఫీ విభాగంలో ఒక వెండి పతకాన్ని సాధించగా, ఫింగర్ ప్రింట్ సైన్స్ విభాగంలో మరో వెండి పతకాన్ని సాధించారు. ఈ మేరకు ఎస్పీ రాజేశ్ చంద్ర ఆయన్ను అభినందించారు....

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్స్ క్యాబినెట్ ఆమోదం పట్ల హర్షం





**మద్నూర్: జూలై 11,**
కామారెడ్డి జిల్లా మద్నూర్ ఏండ్ల తరబడి ఎన్నో ప్రభుత్వాలు అధికారాలు చేపట్టినా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడంలో విఫలమయ్యారు. తెలంగాణ ఏర్పడ్డ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సారి అధికారం చేపట్టిన తరుణంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రివర్గం బీసీలకు ఇచ్చిన హామీ ప్రకారం 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తీసుకున్న నిర్ణయం పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం మద్నూర్ మండల కేంద్రంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధరాస్ వార్ సాయిలు మాట్లాడుతూ:- గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ పూర్తిగా విఫలమైందని అన్నారు.ఈ సందర్భంగా బీసీ సంఘాలు బీసీ ప్రజలు, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నారని అన్నారు. 42 శాతం రిజర్వేషన్ అమలు వచ్చే ఎన్నికల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి జిల్లా పరిషత్ సర్పంచి ఎన్నికల్లో బీసీలకు ఆమోదయోగ్యమైన రిజర్వేషన్ లభిస్తుందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మద్నూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పరమేష్ పటేల్, సలాబత్పూర్ ఆంజనేయ స్వామి దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆలయ కమిటీ చైర్మన్ రామ్ పటేల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చౌల వార్ హన్మండ్లు స్వామి, కొండ వార్ గంగాధర్, మాజీ సర్పంచ్ సంతోష్ పటేల్, మాజీ ఎంపీటీసీ సభ్యులు విజయ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు వట్నాల రమేష్, యువ నాయకులు తైదల్ రాజు, కర్ల సాయిలు, కెలూరు గ్రామానికి చెందిన తోట నాగనాథ్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు...

# విద్యార్థులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించాలి



**-నెక్కొండ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేపీసీ మండల కమిటీ.**

**నెక్కొండ: 11 జూలై** తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేపీసీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ విశారదన్ మహరాజ్ ఆదేశాల మేరకు విద్యార్థులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలని నెక్కొండ మండల తాసిల్దార్ కు వినతి పత్రం అందజేసిన బీసీ ఎస్సీ ఎస్టీ రైట్స్, రాజ్యాధికార సాధన జేపీసీ మండల కమిటీ సభ్యులు.ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు రాజేందర్ గౌడ్ మాట్లాడుతూ:విద్యార్థులు బడిబాట పట్టాలంటే ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పెట్టాలి.అలాగే గ్రామీణ ఏజెన్సీ ప్రాంతాలలోని విద్యార్థులు ఇతర గ్రామాలకు వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది కాబట్టి విద్యార్థులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు రాజేందర్ గౌడ్, స్వామి, విశివకృష్ణ, సునీల్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# 9వ పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ జన్మదిన వేడుకలు



**జుక్కల్:జులై 11,**
కామారెడ్డి జిల్లా జుక్కల్ అనునిత్యం భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు, ప్రవచనాలు అందిస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ 49వ జన్మదిన వేడుకలు గురువారం రోజున అత్యంత అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమన్ని సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ఝరాసంగం మండలంలో గల కుప్పనగర్,చిల్లపల్లి మల్లయ్య గిరి ఆశ్రమంలో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ భక్తులు అత్యంత వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాలతో పాటు కర్ణాటక తెలంగాణ మహారాష్ట్ర మూడు రాష్ట్రాల నుంచి వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ జన్మదిన వేడుకలు వైభవోపేతంగా నిర్వహించారు. ఇదే కార్యక్రమంలో పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ కు రుద్రాక్షలతో ప్రత్యేకంగా తులాభారం నిర్వహించారు. అంతేకాకుండా అక్క మాదేవి తొట్టెల కార్యక్రమాన్ని కూడా కన్నుల పండువగా నిర్వహించారు. పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ సంవత్సరానికి ఒకసారి మాత్రమే నిర్వహించే నిజపాద దర్శనం కూడా జరిగింది. ఈ కార్యక్రమానికి తండోపతండాలుగా వచ్చిన భక్తులకు అన్నప్రసాదం తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఆశ్రమ నిర్వాకులు ఏర్పాటు చేశారు. అనంతరం పూజ్య శ్రీ డాక్టర్ బసవలింగ అవధూత మహారాజ్ భక్తులకు చేసిన ప్రవచనాలు, ఆధ్యాత్మిక వివరణలు భక్తులను ఆలోచింపజేశాయి. సమాజసేవే మాధవ సేవగా ఆయన అభివర్ణించారు. ప్రజలందరూ నిరంతరం సుఖ సంతోషాలతో ఉండాలని, ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగాలని హితబోధ చేశారు. గురువారం గురుపౌర్ణిమను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం విశేషం....

# కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు.

**ఓదెల: జూలై 11** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలం లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా శ్రీ భ్రమరాంబ




మల్లికార్జున దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేపించి,అలాగే కొలనూరు ప్రైమరీ స్కూల్లో విద్యార్థిని విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్స్ మిఠాయిలు పంచడం జరిగింది. అదేవిధంగా కొలనూర్ అంబేద్కర్ సెంటర్లో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కైరునిసా తాజ్, పుల్ల సదయ్య గౌడ్, కొంగర అనిల్, అనిల్ రావు, పృథ్వీరాజ్, కారంగుల నవీన్, దేవరకొండ శ్రీనివాస్ చారి, దాత రాకేష్, గొడుగు బిక్షపతి, చిన్నాల సుమన్, రాజు, గోపగోని తిరుపతి, మడపు శ్రీకాంత్, ఉప్పు శ్రీకాంత్, రాకేష్, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరా మహిళా శక్తి సంబరాలలో మహిళలను చైతన్య పరిచిన సాంస్కృతిక కళాకారులు

**-కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ఇందిరా మహిళా శక్తి సంబరాలని మండల ఏపీఎం ముక్కెర ఈశ్వర్ అన్నారు.**





**చెన్నారావుపేట: 11 జూలై**
వరంగల్ జిల్లా,చెన్నారావుపేట మండల కేంద్రంలో అలాగే కందిగడ్డ తండాలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల నర్సంపేట టీం లీడర్ నెల్లుట్ల సుమన్ ఆధ్వర్యంలో పాటలు పాడుతూ మహిళలను చైతన్య పరిచారు.ఈ సందర్భంగా చెన్నారావుపేట ఏపీఎం ముక్కెర ఈశ్వర్ మాట్లాడుతూ: తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా మార్చడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని, మహిళలందరూ వడ్డీ లేని రుణాలను తీసుకొని, వ్యాపారవేత్తలుగా మారి ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల నర్సంపేట టీం తాళ్ల సునీల్, యోచన, పడిదం రాజేందర్, గాదెపాక బాబు, మహిళా సంఘాల సీసీలు ఓరుగంటి కట్టయ్య, మాదారపు మాణిక్యం, గోడిశాల మంజుల, పుప్పాల రజిత, సి ఏ లు సుధా, కోమల, ఆమనీ, మంజుల, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కొప్పోల్ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు

**- ముఖ్య అతిథులుగా విచ్చేసిన గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు, షీ టీం ఎస్సై మొహమ్మద్ గౌస**

**గుర్రంపోడు జూలై 11,**
గుర్రంపోడు మండలం కొప్పోల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల లో నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు షీ టీమ్ ఎస్సై మహమ్మద్ గౌస్ ఆధ్వర్యంలో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించింది. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై యాంటీ డ్రగ్స్




పై అవగాహన కల్పించారు.మహిళల రక్షణ కోసం నిత్యం బస్టాండ్, ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా నిఘా ఉంటుందని, ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 8712670235 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. గుర్రంపోడు ఎస్సై పసుపులేటి మధు మాట్లాడుతూ అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు, లోన్ యాప్స్ గురవుతున్నారని, వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో షీ టీం పోలీస్ హెడ్ కానిస్టేబుల్ లక్ష్మి, జాగృతి పోలీస్ కళాబృందం ఇంచార్జ్ ఎస్ కే హుస్సేన్ , చంద్రశేఖర్, మురళి కానిస్టేబుల్ జానీ, సత్యం,సైదులు ప్రధానోపాధ్యాయుడు (ఎం ఈ ఓ ) యాదగిరి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చేపట్టాలి

**-అర్హత కలిగిన ఉపాధ్యాయులని నియమించాలి**
**-ప్రభుత్వ విద్యాసంస్థలలో మౌలిక సౌకర్యాలు కల్పించాలి**
**- మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ వినతిపత్రం అందజేత**



**కాగజ్ నగర్:, జులై 11**
కొమరం బీమ్ ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ నియోజకవర్గం కాగజ్నగర్ మండలం లో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలలో సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని మండల విద్యాధికారికి ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయిక్రిష్ణ మాట్లాడుతూ.అనేక ప్రైవేట్ విద్యా సంస్థలు విచ్చలవిడిగా ఫీజులు పెంచుతూ విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుండి వేల రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారని, వెంటనే పెంచిన ఫీజులను తగ్గించాలని కోరారు.అర్హత లేని ఉపాధ్యాయులను నియమించి వారికి చాలీచాలని జీతాలు ఇస్తూ విద్యార్థులకు అన్యాయం చేసే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు.కనీస సౌకర్యాలు లేని విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలన్నారు.అనుమతులు లేకుండా నడిచే పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు అనేక ప్రభుత్వ పాఠశాలలో నీరు నిలిచి విద్యార్థులకు నడవడానికి కూడా కష్టంగా ఉందని, దీనివల్ల విద్యార్థులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారుమండలంలో సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై దృష్టి సారించి, చర్యలు తీసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కొట్రంగి కార్తీక్ నాయకులు దేవి శ్రీ ప్రసాద్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వీధి కుక్కల దాడి 9 మందికి గాయాలు



**మెట్‌పల్లి:** జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణం లోని 14వ వార్డు బోయవాడలో ఉదయం నిఖిల్ భారత్ కాన్వెంట్ స్కూల్ దగ్గర పిచ్చి కుక్కలు దాడి చేసి ఏడుగురు విద్యార్థులను ఇద్దరు కాలనీ వాసులను కాటు వేయడం జరిగింది స్థానికులు పిల్లలను హుటాహుటిన హాస్పిటల్ వైద్యాన్ని అందిస్తున్నారు బోయవాడలో వీధి కుక్కల స్వైరవిహారం చేస్తున్నాయని మున్సిపల్ అధికారులు స్పందించి వీధి కుక్కలను కట్టడి చేసి కుక్కల భారీ నుండి కాలనీవాసులను పిల్లలను కాపాడాలని కోరారు పట్టణంలో కుక్కలు కోతుల బెడద ఎక్కువ ఉందని మున్సిపల్ అధికారులు స్పందించి ఇలాంటి సంఘటనలు పునావృత్తం కాకుండా చూడాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## కార్మికులపై పని భారం వద్దు



**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వంటి నాలుగు లేబర్ కోడ్ వల్ల కార్మిక వర్గం హక్కు ప్రమాదంలో పడ్డాయి ఈ నాలుగు లేబర్ కోడ్ వల్ల ఎనిమిది గంటల నుంచి పది గంటల వరకు పని చేయాల్సి వస్తుంది దీనివల్ల తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉంది ఈ కొత్త చట్టాల ప్రకారం కార్మికులు తమ హక్కుల కోసం సమ్మె చేయడానికి అనేక ఆటంకాలు ఉన్నాయి 100 మంది కంటే తక్కువ మంది కార్మికులు పనిచేస్తున్న సంస్థల నుండి వారిని తొలగించడం యాజమాన్యాలకు సులభం అవుతుంది అలాగే పదిమంది కంటే తక్కువ కార్మికులు పనిచేస్తున్న కంపెనీలో వృత్తిపరమైన భద్రత ,ఆరోగ్య, సంక్షేమం వంటి హక్కులు కోల్పోతారు అలాగే ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాటిట్యూటీ రక్షణ లేకుండా పోతుంది కేంద్ర ప్రభుత్వం పరిధిలో పని చేస్తున్న వంటి కోటి మందికి పైగా కార్మికులకు ప్రయోజనం లేకుండా పోతుంది ఈ నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే విరమించుకోలి లేని పక్షంలో ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకెళ్తామని జన్ వికాస్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి అనిల్ కుమార్ ప్రకటన లో పేర్కొన్నారు.

## నిరుపయోగంగా డబుల్ బెడ్ రూం ఇండ్లు



**చింతపల్లి:** చింతపల్లి మండలం అనాజిపురం గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిరుపయోగంగా ఉన్నాయని బీఎస్పీ మండల పార్టీ అధ్యక్షులు ముదిగొండ మొగులయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణాలు పూర్తయినప్పటికీ ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు పంపిణీ చేయడంలో జాప్యం చేస్తుందని మండిపడ్డారు. నిర్మాణాలు పూర్తయి నెలలు గడుస్తున్నా ప్రభుత్వం ఇండ్ల పంపిణీ గురించి పట్టించుకోకపోవడం అమానుషం అన్నారు. వర్షాకాలం కావడంతో ప్రస్తుతం నివసిస్తున్న ఇండ్లు శిథిలా వ్యవస్థకు చేరి ఎప్పుడు కూలిపోతాయో అన్న భయంతో గ్రామ ప్రజలు ఆవేదన చెస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి గతంలో ఎంపిక చేసిన అర్హుల జాబితా ప్రకారం ఇండ్ల పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని ఆయన హెచ్చరించారు.

## అరూరు గ్రామంలో గురుపూజోత్సవం



**వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం ఆరూరు గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో గురు పూజోత్సవం ప్రాథమిక పాఠశాలలో జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్య వర్గ,సభ్యులు సీఎన్ రెడ్డి పాల్గొన్నారు వారు మాట్లాడుతూ అమ్మానాన్నల తర్వాత మనకు గురువే నని మన ఎదుగుదలకు మన భవిష్యత్తు తీర్చిదిద్దేది మనం సమాజంలో అందరికీ ఉపయోగపడేలా ఈ దేశానికి ఉపయోగపడేలా తల్లిదండ్రుల తర్వాత గురువే అని చెప్పి గురువు చెప్పినట్టు విని పిల్లల లు ఎంతోభవిష్యత్తు స్థాయికి ఎదిగి దేశానికి ఉపయోగపడేలా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు,విద్యార్థులు కొత్త రామచందరు,,బీజేపీ ఆరూరు గ్రామ శాఖ అవుల బిక్షపతి,కృష్ణ యాదవ్, పాల్గొన్నారు.

## ఘనంగా బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలు



**మర్పల్లి:** మర్పల్లి మండలంలోని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలం లోని బీజేపీ ఆఫీసు వద్ద కేకులు కట్ చేశారు. అలాగే ప్రభుత్వ హాస్పిటల్ లో నీ పేషంట్ లకు అరటిపండ్లు, బిస్కెట్, బ్రెడ్ లు పంపిణీ చేశారు. జిల్లా కార్యదర్శి మల్లేష్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు. శ్రీధర్ రెడ్డి జైపాల్ సుభాష్ మధుకర్ శేఖర్, శ్రీకాంత్ సంతోష్ కళ్లెం మహేందర్ రెడ్డి చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది తదితరులు పాల్గొన్నారు.

## మెట్లైఫ్‌కి ఉత్తమ కంపెనీగా గుర్తింపు

**బషీర్ బాగ్ :** మెట్లైఫ్,ఒక ఆర్థిక సేవల సంస్థ,ఇండియాలోని 'గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండి యా' సంస్థచే 2025 సంవత్సరానికి ఇండియాలో అత్యుత్తమ కంపెనీలలో ఒకటిగా గుర్తించ బడిందనీ పేర్కొంది. ఇది బీమా రంగంలో మొదటి స్థానం, మొత్తం ర్యాంకింగ్లో ఆరవ స్థానాన్ని సంపాదించిందనీ వెల్లడించింది. ఈ గుర్తింపు మెట్లైఫ్ సంస్థ తమ ఉద్యోగుల కోసం అర్థవం తమైన, సమవేశాత్మకమైన సంస్కృతిని నిర్మించాలనే కట్టుబాటును ప్రతిబింబిస్తుందనీ, ఇక్కడ ఉద్యోగులు విలువైనవారిగా భావించబడుతూ, ప్రేరణ పొందుతూ, అభివృద్ధి చెందేలా ఉన్నారనీ పేర్కొంది. ఈ గుర్తింపు ఉద్యోగ అనుభవం, మనుషులపై దృష్టి పెట్టిన ఉత్తమ విధానాలను అమలు చేసిన సంస్థలను వెలికితీస్తుందనీ ప్రతి సంవత్సరం గ్రేట్ ప్లేస్ టు వర్క్ ఇండియాలోని సంస్థలను ఉద్యోగుల అభిప్రాయాలు, ప్రజా విధానాల ఆడిట్ ద్వారా ఖచ్చితమైన విధానంతో అంచనా వేస్తుందనీ పేర్కొంది. విశ్వసనీయత కలిగిన సంస్థ సంస్కృతులు ఎంతగా ప్రోత్సహించ బడుతున్నాయో అర్థం చేసుకోవడమే దీని ఉద్దేశ్యం అని గ్రేట్ ప్లేస్ టు వర్క్ సంస్థ గత మూడు దశాబ్దాలుగా ఉద్యోగ అనుభవం, ప్రజా విదానాలపై పరిశోధనలు చేస్తుందని పేర్కొంది.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేయిస్తా: ఎమ్మెల్యే అమిలినేని

**కళ్యాణదుర్గం:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు ప్రతి ఒక్కరు గ్రామాల్లో పర్యటించి ఇంటింటికి తిరుగుతూ వారికి ఏ సమస్యలు ఉన్నాయి, వారి ఇంట్లో తల్లికి వందనం వచ్చిందా లేదా, పింఛన్ వస్తుంటే ఎంత వస్తోంది, ఇంకా ఎలాంటి సమస్యలు ఉన్నాయి అంటూ తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం చేపట్టామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు కళ్యాణదుర్గం రూరల్ మండలం యర్రంపల్లి గ్రామంలో సుపరి పాలనకు తొలి అడుగు కార్యక్రమంలో ఇప్పటి వరకు అందించిన సంక్షేమ పథకాలు, వారికి ఉన్న సమస్యలు తెలుసుకునేందుకు ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మండల పార్టీ నాయకులు, అన్ని శాఖల అధికారులతో కలసి పాల్గొనగా మహిళలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. గరుడాపురం గ్రామ చెరువు కట్టపై



ఉన్న మహర్షి వాల్మీకి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబెద్కర్, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్, కనకదాసు విగ్రహాలకు పూలమాల వేసి ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఇల్లు మంజూరు చేయిస్తామని, గ్రామంలో విద్యుత్ స్థంబాలు కూడా వారంలో ఇచ్చి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని, కాలనీలో సీసీ రోడ్లు లేని చోట త్వరలోనే సీసీ రోడ్లు, డ్రైనేజిలు వేయించి సమస్య లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఒక్కో ఇంట్లో నలుగురు, ఐదుగురు చదువుతున్న కుటుంబాలకు కూడా తల్లికి వందనం వంద శాతం వచ్చిందని మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఈ నెలలోనే రైతులకు అన్నదాత సుఖీభవ పథకం ద్వారా వారి ఖాతాల్లోకి నగదు జమచేయడం జరుగుతుందన్నారు. సుపరి పాలనలో తొలి అడుగులో భాగంగా సమస్యలు తెలుసు కునేందు కు ఇంటింటికి వెళుతుంటే ఎమ్మెల్యే, అధికారులతో కలసి తమ ఇంటి దగ్గరికే వచ్చి సమస్యలు తెలుసుకుంటుండడం చూసి సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రతి గ్రామంలోనూ పర్యటిస్తామని తెలిపారు.

# రామన్నపేటను మళ్ళీ నియోజకవర్గంగా ప్రకటించాలి

**రామన్నపేట:** దేశ తొలి సార్వత్రిక ఎన్నికల నాటి నుండి 52 ఏళ్ల పాటు అసెంబ్లీ నియోజకవర్గంగా కొనసాగిన ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలోని రామన్నపేట నియోజకవర్గం ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1952లో తొలిసారిగా అసెంబ్లీ నియోజక వర్గంగా ఏర్పడిన రామన్నపేట నియోజక వర్గానికి 2004 వరకు 13సార్లు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఏడుసార్లు, కమ్యూనిస్టులు ఆరుసార్లు విజయం సాధించడం జరిగింది. 2004 వరకు రామన్నపేట, మోత్కూర్, గుండాల, ఆత్మకూర్ (ఎం), వలిగొండ మండలాలతో నియోజకవర్గంగా ఉన్న రామన్నపేట నియోజకవర్గం 2009 నియోజకవర్గాల పునర్విభజనతో రద్దయి 2009లో పునర్విభజనతో నాలుగు ముక్కలై చరిత్రలో కలిసిపోయింది. వలిగొండ మండలం భువనగిరి నియోజకవర్గం లో, రామన్నపేట నకిరేకల్ (ఎస్సీ) నియోజకవర్గంలో, మోత్కూర్ తుంగతుర్తి(ఎస్సీ)లో, గుండాల, ఆత్మకూర్(ఎం) మండలాలు ఆలేరు(జనరల్) నియోజకవర్గంలో కలువడంతో కనుమరుగైన రామన్నపేట కేంద్రం తాలుకాగా, మున్సిపాల్టీగా, గ్రేడ్-1 పంచాయతీగా, మండల కేంద్రంగా ప్రస్థానం సాగించింది. కాబట్టి అన్ని ప్రభుత్వ కార్యాలయాలు సదుపాయాలు ఉన్న రామన్నపేట నియోజకవర్గ కేంద్రంగా ప్రకటించాలి అని యువజన సంఘాల నాయకుడు జెట్టి శివ ప్రసాద్ యాదవ్ డిమాండ్ చేశారు.

లేని యెడల రామన్నపేటలోని సబ్బండ వర్గాల ఆధ్వర్యంలో ఉవ్వెత్తున ఉద్యమాలు చేసి యువకులను, ఉద్యోగులను, మేధావులను అందరిని ఏకం చేసి తెలంగాణ కోసం ఏ విధంగా ఉద్యమం చేసామో అంతకు రెట్టింపు ఉత్సహంతో రామన్నపేట గడ్డపై ఉద్యమాలు చేస్తామని తెలియజేసారు.



# తెలంగాణ కరాటే క్రీడాకారుడికి అంతర్జాతీయ స్థాయిలో రజత పతకం

**సన్మానించిన రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్**

**బోడుప్పల్:** మేడ్చల్ జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మునిపాల రామానుజ ప్రణవ్ అనే యువ క్రీడాకారుడు 9వ సౌత్ ఏషియా కరాటే ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరఫున పోటీపడి రజత పతకాన్ని సాధించి దేశ గౌరవాన్ని పెంచాడు. ప్రణవ్, బోడుప్పల్‌లోని అమ్మసాని వెంకటరెడ్డి కాలనీలో నివాసముండే మునిపాల పురుషోత్తం, మునిపాల జయంతి దంపతుల కుమారుడు. బోడుప్పల్ నుంచి రోజూ కూకట్‌పల్లిలోని నిజాంపేట్ ప్రాంతానికి ప్రయాణించి అక్కడ "మై దుజో" అనే కరాటే ట్రైనింగ్ క్యాంప్‌లో శిక్షణ తీసుకుంటున్నాడు. నేషనల్ కరాటే కోచ్ మరియు సౌత్ ఇండియా కరాటే ఫెడరేషన్ సెక్రటరీ



శ్రీ కీర్తన్ కొండ్రు ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న ప్రణవ్, ఇటీవల శ్రీలంకలోని కొలంబోలో జూన్ 5 మరియు 6 తేదీల్లో జరిగిన 5వ సౌత్ ఏషియన్ కరాటే ఛాంపియన్‌షిప్‌లో భారత్ తరఫున పాల్గొని రజత పతకాన్ని తన ఖాతాలో వేసుకున్నాడు. ఈ సందర్భంగా ప్రణవ్‌ను తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ ప్రత్యేకంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. భవిష్యత్తులో ప్రణవ్ భారత్ నుంచి మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని దేశ గౌరవాన్ని మరింతగా పెంచాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ప్రణవ్ కుటుంబ సభ్యులు, శిక్షకులు, స్నేహితులు అతనిపై బోడుప్పల్ లో నివాసం ఉంటూ దేశానికే గౌరవాన్ని తీసుకొచ్చావని గర్వం వ్యక్తం చేశారు.

# బోనాలకు ఏర్పాట్లు చేయాలని కమిషనర్‌కు వినతి

**మేడిపల్లి:** బోనాల పండుగను పురస్కరించుకొని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ఉన్న దేవాలయాల వద్ద అవసరమైన ఏర్పాట్లు చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరఫున మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20వ తేదీన బోనాల పండుగ జరగనున్న నేపథ్యంలో, ప్రజల ఆత్మీయతకు అద్దంపట్టే విధంగా ఆలయాల వద్ద పూల అలంకరణ, రంగుల వెలిగింపులు, విద్యుత్ దీపాలు, శబ్ద వ్యవస్థల ఏర్పాట్లు చేయాలని పార్టీ నాయకులు కోరారు. ముఖ్యంగా మహిళలు, భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పండుగలో పాల్గొనే విధంగా ఆలయాల వద్ద పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయాలు, తాత్కాలిక శౌచాలయాలు ఏర్పాటు చేయాలని, దేవాలయాలకు వెళ్లే రహదారులపై గుంతలు పూడ్చి, స్ట్రీట్ లైట్లను పునరుద్ధరించాలంటూ నగర బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఏడవల్లి రఘు వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొల్తూరిమహేష్, దొంతిరి హరిశంకర్ రెడ్డి,మధుసూదన్ రెడ్డి, లేతకుల మాధవి రఘుపతి రెడ్డితో కలిసి మున్సిపల్ కమీషనర్ త్రిళేశ్వర్ రావుకు వినతిపత్రం అందచేశారు. గత ప్రభుత్వ హయాంలో తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా బోనాల పండుగను ఘనంగా నిర్వహించిన తీరును గుర్తుచేసిన బీఆర్ఎస్ నాయకులు, ఈ ఏడాది కూడా అదే ఉత్సాహంతో, ప్రజల మనోభావాలకు తగిన ఏర్పాట్లు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు నిర్మల, యూత్



అధ్యక్షులు ప్రభు, జావీద్ ఖాన్, మైనారిటీ అధ్యక్షులు జిలాని పాషా, బాలరాజు,యాసారం శ్రీనివాస్, కోనేటి వెంకట్, పింగళి జోగిరెడ్డి, గడీల జగన్ రెడ్డి, శ్యామల నరసింహ, అశోక్, సతీష్, మల్లం వెంకటేష్ గౌడ్, ఉపేందర్, కిరణ్ నాయక్, శంకర్ రావు, పాశం నరేందర్, కిరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# షాద్ నగర్ పట్టణంలో భారీ ర్యాలీ

**ర్యాలీని ప్రారంభించిన డాక్టర్ వి. విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం హెచ్ ఓ**

**షాద్ నగర్:** ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా డాక్టర్ వి విజయలక్ష్మి షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి దగ్గర ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీలో హెల్త్ ఎడ్యుకేటర్ జె .శ్రీనివాసులు హెల్త్ స్లోగన్స్ చెప్పుకుంటూ షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి నుండి షాద్ నగర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం డాక్టర్ వి విజయలక్ష్మి మాట్లాడుతూ ఈరోజు మనము ఒక ముఖ్యమైన గ్లోబల్ అవసరాన్ని గుర్తిస్తాము అదే వరల్డ్ పాపులేషన్ డే. ప్రతి ఏడాది జూలై 11న జరుపబడే ఈరోజు మనకు ప్రపంచ జనాభా పెరుగుదల దాని ప్రభావాలు,మన బాధ్యతలపై అవగాహన కల్పిస్తుంది. ప్రపంచ జనాభా దినోత్సవం ఎందుకు జరుపుకుంటాం ప్రపంచ జనాభా పెరుగుదల,దాని ప్రభావాలు,మరియు వాటిపై అవగాహన కల్పించేందుకు ఈరోజు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సంవత్సరము ప్రపంచ జనాభా దినోత్సవం యొక్క ఇతివృత్తం ప్రణాళిక బద్ధమైన మాతృత్వం గర్భాదారుల మధ్య ఆరోగ్య కరమైన సమయం మరియు అంతరం. ఇది ముఖ్యంగా.



జనసంఖ్య నియంత్రణ అవసరం,కుటుంబ సంక్షేమం, లింగ సమానత్వం మరియు వనరుల పరిరక్షణ వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించడం జరిగింది అని, ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ మొట్టమొదట 1989లో మొదలైంది. అప్పటి నుంచి ఇప్పటివరకు ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకుంటారని డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. మన సమాజంలో యువతకు వారి జీవితాలు,వారి కుటుంబ ఆకాంక్షలను,సాఫీగా సాధించేందుకు, అవకాశాలు కల్పించడం,ఒక సమానత్వము,ఒక ఆశాపూరిత ప్రపంచంలాంటి సృష్టికి మార్గం చూపడమే ప్రధాన సంకల్పం అని డాక్టర్ విజయలక్ష్మి చెప్పారు. యువతకు సరైన విద్య, ఉద్యోగ,ఆరోగ్య సంరక్షణ, యువత వారు అనుకున్న కుటుంబాన్ని నిర్ణయం చేసుకునే హక్కులు కల్పించాలి అని,ఆరోగ్యం కోసం ఒక దృఢమైన వాతావరణాన్ని నిర్మిద్దాం అని, ఒక సారూప్యమైన ప్రపంచం, అందుబాటులో ఉండాలి అని, సామాన్యులకు ప్రత్యేక సేవలు అందించాలి అని,సమానత్వ అధ్యాయాలు పెంచాలని డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఫరూక్ నగర్ మండల్ వైద్యాధికారులు డాక్టర్ స్రవంతి,డాక్టర్ రాఘవేందర్,ఎం ఎల్ హెచ్ పి వైద్యాధికారులు డాక్టర్ సత్యనారాయణ,డాక్టర్ కార్తీక్, డాక్టర్ జగదీష్ ,డాక్టర్ సంధ్య , డాక్టర్ ప్రవీణ,డాక్టర్ బిందు, హెల్త్ ఎడ్యుకేటర్ జె. శ్రీనివాసులు,బూర్గుల పి హెచ్ ఎన్ మహేశ్వరి,హెల్త్ సూపర్వైజర్లు అమృత, శ్రీరామ,చంద్రకళ, హెల్త్ అసిస్టెంట్ రెడ్యానాయక్, ఆఫీస్ సిబ్బంది రవికుమార్, గౌస్,లింగం మరియు ఏఎన్ఎంలు మరియు ఆశాలు పాల్గొన్నారు.

# ద్వారకా నగర్‌లో సీసీ రోడ్ల శంకుస్థాపన

**చెంగిచెర్ల:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల 1వ డివిజన్‌లోని ద్వారకా నగర్ కాలనీ ఫేజ్-1 ప్రాంతంలో శుక్రవారం నాడు సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బోడుప్పల్ మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్ పాల్గొని శంకుస్థాపన చేశారు. భవిష్యత్‌లో కాలనీలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కలిసికట్టుగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కిషోర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ చందర్ గౌడ్, శివశంకర్, కాలనీ అధ్యక్షులు, కార్యదర్శి మరియు కమిటీ సభ్యులు, పెద్ద ఎత్తున కాలనీవాసులు పాల్గొన్నారు. స్థానిక ప్రజలు సీసీ రోడ్ నిర్మాణానికి ప్రాధాన్యత ఇచ్చిన నాయకులను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# గాంధీ భవన్లో అంబరాన్నంటిన సంబరాలు



హైదరాబాద్ : బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ బీసీ సెల్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా చారిత్రాత్మక నిర్ణయం కోసం కృషి చేసిన ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రులందరికి బీసీ నేతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సంబరాలలో మంత్రి పొన్నం ప్రభాకర్, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, చైర్మన్ లు నూతి శ్రీకాంత్, మెట్టు సాయి, ఉపాధ్యక్షులు సంగిశెట్టి జగదీష్, అల్లం భాస్కర్, గజ్జి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# మహంకాళి సన్నిధిలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ



హైదరాబాద్: బోనాల ఉత్సవాల సందర్భంగా సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయన సతీమణి . కుటుంబ సమేతంగా అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు. శుక్రవారం గవర్నర్ సతీమణి అమ్మవారికి బోనం సమర్పించారు. అనంతరం పట్టు వస్త్రాలు అమ్మవారికి గవర్నర్ సమర్పించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ దాసరి హరి చందన, దేవదాయ శాఖ కమిషనర్ ఐ వెంకటరావు, ఆలయ ఈవో మనోహర్ రెడ్డి గవర్నర్ దంపతులకు ఘనస్వాగతం పలికారు. గవర్నర్ రాకతో నార్త్ జోన్ డిసిపి రష్మి పెర్మల్ గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

# బీసీ రిజర్వేషన్లను స్వాగతిస్తున్నాం



హైదరాబాద్: స్థానిక సంస్థల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలని రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తెలంగాణ జన సమితి స్వాగతిస్తుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె వినయ్ అన్నారు. శుక్రవారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు ఎం నర్సయ్యతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా పల్లె వినయ్ మాట్లాడుతూ గత టీఆర్ఎస్ ప్రభుత్వం 32 నుంచి 18 శాతానికి రిజర్వేషన్లను తగ్గిస్తే రేవంత్ రెడ్డి సర్కారు ఏకంగా 42 శాతం పెంచడాన్ని హర్షిస్తున్నామని అన్నారు. ఈ రిజర్వేషన్ల అమలు ద్వారా తెలంగాణ ప్రాంతంలో సామాజిక న్యాయం జరుగుతుందని, సామాజిక తెలంగాణ దిశగా కొనసాగడానికి అవకాశం ఉంటుందన్నారు . ఈ రిజర్వేషన్లు అమలు కోసం తెలంగాణ జన సమితి తో పాటు పలు సంఘాలు, బీసీ సంఘాలు అలుపెరగని పోరాటం చేశాయని, ఈ పోరాట ఫలితమే రిజర్వేషన్ల అమలు అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ ,రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ధారసత్యం, ఆఫీస్ ఇన్చార్జి హనుమంత్ రెడ్డి, నగర నాయకులు హనుమంతు గౌడ్ ,లక్ష్మణ్, జైపాల్ రెడ్డి ,మాణిక్యం ,సురేష్, సుధాకర్, గోవింద్ ,రాజు, వాసుదేవ్ తదితరులు పాల్గొన్నారుద

# వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ఆవిష్కరణ



హైదరాబాద్: వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ను ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆగస్టు 3న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి తప్పక హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా, భుక్క ఈశ్వరయ్య, కోదుమూరి దయాకర్, శ్రీనివాస్, కొత్త రవి, రమేష్, శ్రవణ్, ప్రవీణ్, రాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ను ఆవిష్కరించిన మహేష్ కుమార్ గౌడ్



హైదరాబాద్: వైశ్య రాజకీయ రణభేరి పోస్టర్ ను గాంధీభవన్ లో పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం లో వైశ్య వికాస వేధిక ఫౌండర్ చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్తా, భుక్క ఈశ్వరయ్య, కోదుమూరి దయాకర్, శ్రీనివాస్,కొత్త రవి, రమేష్, శ్రవణ్, ప్రవీణ్, రాజు గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ



వికారాబాద్ : మర్పల్లి మండలం, తుమ్మలపల్లి గ్రామపంచాయతి కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ కిరణ్ కుమార్ సార్, తుమ్మలపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నే పాండు, రాజు పటేల్, జి పాపయ్య, డి రమేష్, పి సతీష్, ఎన్ ప్రశాంత్, నరేష్, నాగేష్, ఇందిరమ్మ కమిటీ మెంబెర్స్, జిలాని, బి స్వాతి, డి అరుణ, బిచ్చపా తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లకు బీఆర్ఎస్ పార్టీకి, కవితకు ఏం సంబంధం?

**42 శాతం రిజర్వేషన్లతో సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి నిరూపితమైంది**
**బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఎనలేని కృషి చేస్తోంది**
**ఎమ్మెల్సీ కవిత పై టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఫైర్**

హైదరాబాద్ : తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకుందని, ఈ చారిత్రాత్మక నిర్ణయం వెనుక ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆశయం ఉందన్నారు టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ ఆశయాన్ని నెరవేర్చిన అగ్రవర్ణానికి చెందిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రివర్గ సభ్యుల కృషి అభినందనీయ మన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే, ఆ ఘనతను బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీసుకోవడం ఏమిటని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీసీ రిజర్వేషన్ల కు బీఆర్ఎస్ పార్టీకి, కవితకు ఏం సంబంధమని ఆయన ప్రశ్నించారు. తాము చేసిన పనికి ఆమె క్రెడిట్ తీసుకోవ డం ఏమిటని నిలదీశారు. కవితను చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. కేసీఆర్ పదేళ్లు ఏం చేశారో చెప్పకుండా ఆమె బీసీ పాట



పాడుతున్నారని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లు రాహుల్ గాంధీ అజెండా, రేవంత్ రెడ్డి నిబద్ధత అని ఆయన స్పష్టం చేశారు.

# బోనాల ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి

**పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్**

హైదరాబాద్: బోనాల ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి తగిన బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. శుక్రవారం సీపీ సీవీ ఆనంద్, జీహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్తో కలిసి లాల్ దర్వాజా సింహావాహిని ఆలయ శిఖర పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగాసీపీ సీవీ ఆనంద్ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరం హైదరాబాద్ నగర కొత్వాల్ను శిఖరపూజ, ధ్వజారోహణ కార్యక్రమాలకు ఆహ్వానించడం ఆలయ కమిటీకి ఆనవాయితీగ వస్తుందన్నారు. లాల్ దర్వాజా సింహవాహిని మహంకాళి దేవాలయం ఎంతో చరిత్ర కలిగిన ఆలయం. 1908 సంవత్సరంలో భారీ వర్షాల కారణంగా నగరంలో మూసీ నదిలో వరదలు భారీగా పెరిగిపోయాయి. ప్లేగు వ్యాధితోపాటు అంటు వ్యాధులు సైతం పెరుగుతూ 50 వేల మంది ప్రాణాలని బలిగొన్నాయి. పరిస్థితి చేయి దాటిపోతున్న తరుణంలో నాటి నిజాం మీర్ మహబూబ్ అలీ ఖాన్ లాల్ దర్వాజా సింహావాహిని అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆ తర్వాత మూసీ నదిలో వరదలు, వ్యాధులు తగ్గుముఖం పట్టాయి. అప్పటి నుండి



ఆషాఢమాసంలో బోనాలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని తెలిపారు. సుమారు 120 సంవత్సరాలుగా అదే ఆనవాయితీని కొనసాగిస్తూ ఇక్కడ బోనాల పండుగలు నిర్వహిస్తున్నారని కమిషనర్ పేర్కొన్నారు. ఆలయ కమిటీ అందరి సమన్వయంతో ఈ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యగా అన్ని రకాల బందోబస్తు ఏర్పాట్లు చేసిందని సీపీ తెలిపారు. అన్ని శాఖలతో సమన్వయంతో ముందస్తు చర్యలు చేపట్టామని, హైదరాబాద్ సౌత్ జోన్ పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారని, అదనంగా బయట నుండి పోలీస్ సిబ్బందిని రప్పిస్తున్నామని తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పోలీస్ శాఖకు సహకరించాలని కమిషనర్ కోరారు. పోలీస్ తరఫున భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని, బోనాల సందర్భంగా జేబు దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు, ఈవ్ టీజింగ్ వంటివి జరగకుండా క్రైమ్ విభాగం పోలీసులతో, షీ టీమ్ బృందాలతో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి కర్ణన్, కె. అపూర్వ రావు, డీసీపీ స్నేహ మెహ్రా, ట్రాఫిక్ డీసీపీ ఆర్. వెంకటేశ్వర్లుతో పాటు ఇతర అధికారులు, ఆలయ కమిటీ చైర్మన్ బి. మారుతీ యాదవ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు ఆలయ ప్రతినిధులు అధికారులకు సాదర స్వాగతం పలికి శిఖర, ధ్వజారోహణ పూజాధి కార్యక్రమాలను నిర్వహించారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ గవాయ్కు ఘన స్వాగతం పలికిన సీఎస్,డీజీపీలు







హైదరాబాద్ : రాష్ట్ర పర్యటనకు విచ్చేసిన భారత సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ భూషణ్ రామకృష్ణ గవాయ్ కు శుక్రవారం సాయంత్రం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో రాష్ట్ర ప్రభుత్వ అధికారులు ఘన స్వాగతం పలికారు. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ గవాయ్ తో పాటు సుప్రీం కోర్ట్ జడ్జి జస్టిస్ పగిడిగంటం నర్సింహా లకు రాష్ట్ర హై కోర్టు ఆక్టింగ్ చీఫ్ జస్టిస్ సుజయ్ పాల్ తోపాటు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు, డీజీపీ డా. జితేందర్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, సైబరాబాద్ సి,పి మొహంతి,ఏ.జి. సుదర్శన్ రెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు.

# ఎన్నికల్లో గొడవలు పెట్టుకోవద్దు

సిద్దిపేట: స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ కలిసిమెలిసి ఉండాలని.. ఎన్నికలు వస్తుంటాయి, పోతుంటాయని రూరల్ ఎస్ఐ రాజేశ్ అన్నారు. ఎన్నికలను అడ్డం పెట్టుకుని గొడవలు పెట్టుకోవద్దని చెప్పారు. శాంతియుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి గ్రామస్తులు సహకరించాలని కోరారు. గ్రామ వీపీవో రాజు, సిబ్బందితో కలిసి రూరల్ మండలంలోని పుల్లూరు గ్రామస్తులకు కమ్యూనిటీ పోలీసింగ్లో భాగంగా సైబర్, సీసీ కెమెరాల ఏర్పాటు, గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాల నివారణపై శుక్రవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాజేశ్ మాట్లాడుతూ ప్రజల రక్షణ, సెన్సాఫ్ సెక్యూరిటీకి సీసీ కెమెరాలు ముఖ్యమని చెప్పారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని.. గంజాయి,




డ్రగ్స్, మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దని చెప్పారు. గతంలో ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పని చేయడం లేదని తెలిపారు. పిల్లలు ఏం చేస్తున్నారనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని.. గంజాయి, డ్రగ్స్, మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులకే ఉంటుందని తెలిపారు. ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. గ్రామంలో బెల్ట్ షాపులు నడపొద్దని కోరారు. సైబర్ బారిన పడితే 1930నెంబర్కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. ఎవరైన అనుమానాస్పదంగా కనిపిస్తే డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ పరమేశ్వరి, కానిస్టేబుల్ మల్లేశం, పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# పద్మశాలి చేనేత కార్మిక లోకం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలి

**-రాపోలు వీర మోహన్**



హైదరాబాద్ : రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్ సమావేశంలో బిసి లకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని చేసిన విధానాన్ని తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు రాపోలు వీర మోహన్ స్వాగతించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ చర్య వల్ల యావత్ తెలంగాణ పద్మశాలి సమాజానికి పిలుపు ఇస్తూ రాష్ట్రం లో ప్రతి గ్రామ గ్రామాన పద్మశాలి చేనేత కార్మిక లోకం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి మన ఉన్నతిని తెలియచేయాలని కోరారు. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర వ్యాప్తంగా పద్మశాలి సంఘాల నాయకులు జాతిని చైతన్యం చేసే దిశగా అడుగులు వేయాలని కోరారు. తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కమిటీ కూడా రాష్ట్రం లో అన్ని జిల్లాల్లో పర్యటించి జాతిని జాగృతం చేస్తానని రాపోలు వీర మోహన్ ప్రకటించారు. వార్డు మెంబర్లు మొదలుకొని సర్పంచులు, ఎంపీటీసీ లు, జెడ్పీటీసీ లు వరకు అవకాశం ఉన్న ప్రతి చోట పోటీలో నిలబడాలని కోరారు. తప్పకుండా జాతిని చైతన్యం చేసే విషయం లో వర్గ వైషమ్యాలు లేకుండా కృషి చేయాలని పద్మశాలి నాయకులను కోరారు.

# పేదల సొంతింటి కల సాకారం



సిద్దిపేట: పేదల సొంతింటి కలను నిజం చేస్తున్నామని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ఛార్జి పూజల హరికృష్ణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఒకటో వార్డులో పార్టీ నాయకులు మేరుగు రాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు శుక్రవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా పూజల మాట్లాడుతూ కాంగ్రెస్ అంటేనే పేదల పార్టీ అని, అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని వర్తింప చేస్తామన్నారు. మొదటి విడతలో పేరు రాని అర్హులైన ప్రతీ ఒక్కరికి రెండో విడతలో న్యాయం చేస్తామని హామీనిచ్చారు. పేదల సంక్షేమమే లక్ష్యంగా తమ ప్రభుత్వం సంక్షేమ పథకాలను తీసుకొచ్చిందన్నారు. 200యూనిట్ల కరెంటుతో పాటు, 500రూపాలకే సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతోపాటు, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బొమ్మల యాదగిరి, కలీముద్దీన్, డీసీసీ మహిళ అధ్యక్షురాలు ముద్దం లక్ష్మి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపిక్రిష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రెసిడెంట్ వాహబ్, ఎన్ఎస్యూఐ వర్కింగ్ ప్రెసిడెంట్ రషద్, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్, సాయిప్రతాప్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.

# టెస్టుల్లో జో రూట్ 37వ సెంచరీ

## బుమ్రా బౌలింగ్‌లో క్లీన్‌బౌల్డ్

లార్డ్స్: భారత్‌తో జరుగుతున్న మూడవ టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ బ్యాటర్ జో సెంచరీ చేశాడు. 99 పరుగుల వద్ద రెండో రోజు బ్యాటింగ్ ప్రారంభించిన రూట్ తొలి బంతికే బౌండరీ కొట్టి సెంచరీ మార్క్ దాటేశాడు. టెస్టుల్లో అతనికి ఇది 37వ సెంచరీ కావడం విశేషం. చాలా ఓపికగా రూట్ ఈ ఇన్నింగ్స్ ఆడాడు. 192 బంతుల్లో అతను శతకాన్ని పూర్తి చేశాడు. టెస్టుల్లో అత్యధిక సంఖ్యలో సెంచరీలు చేసిన బ్యాటర్లలో జో రూట్ అయిదో స్థానంలో నిలిచాడు. సచిన్ టెండూల్కర్ 51, జాక్ కాలిస్ 45, పాంటింగ్ 41, సంగక్కర 38 సెంచరీలు చేశారు. రాహుల్ ద్రావిడ్, స్టీవ్ స్మిత్‌లు 36 సెంచరీలతో ఆరో స్థానంలో ఉన్నారు.జో రూట్ సెంచరీలో 10 బౌండరీలు ఉన్నాయి. లార్డ్స్ మైదానంలో అతను ఇప్పటి వరకు 23 టెస్టులు ఆడాడు. ఆ పిచ్‌పై అతనికి ఇది 8వ సెంచరీ. ఇండియాపై జో రూట్ ఇప్పటి వరకు టెస్టుల్లో 11 సెంచరీలు చేశాడు. ఆస్ట్రేలియా బ్యాటర్ స్టీవ్ స్మిత్ కూడా ఇండియాపై టెస్టుల్లో 11 సెంచరీలు చేశాడు.లార్డ్స్ టెస్టు ఫస్ట్ ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ ఆరు వికెట్లు కోల్పోయింది. బెన్ స్టోక్స్



క్లీన్ బౌల్డ్ అయ్యాడు. బుమ్రా బౌలింగ్‌లో వికెట్‌ను సమర్పించుకున్నాడు. అయిదో వికెట్‌కు రూట్, స్టోక్స్ మధ్య 88 రన్స్ భాగస్వామ్యం ఏర్పడింది. సెంచరీ హీరో రూట్‌ను క్లీన్‌బౌల్డ్ చేశాడు బుమ్రా. తాజా సమాచారం ప్రకారం ఇంగ్లండ్ 87.1 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 271 రన్స్ చేసింది.

# మనల్ని ఎవడ్రా ఆపేది అంటున్న టీమిండియా



ఎడ్జ్‌బాస్టన్ టెస్ట్‌లో దుమ్మురేపిన భారత్.. ఘనవిజయంతో 5 టెస్టుల సిరీస్‌ను 1-1తో సమం చేసింది. బిగ్ విక్టరీ సాధించడంతో ఫుల్ కాన్ఫిడెన్స్‌తో లార్డ్స్ టెస్ట్ బరిలోకి దిగింది గిల్ సేన. గత మ్యాచ్‌కు దూరంగా ఉన్న పేసుగుర్రం జస్‌ప్రీత్ బుమ్రా ఈసారి ప్లేయింగ్ ఎలెవన్‌లోకి వచ్చేశాడు. అయితే రెండో టెస్ట్ రేంజ్‌లో మూడో టెస్ట్‌ను మొదలుపెట్టలేదు టీమిండియా. తొలి రోజు ఇంగ్లండ్‌ను చావుదెబ్బ తీయడంలో మన బౌలర్లు తడబడ్డారు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన స్టోక్స్ సేన.. డే-1 ముగిసేసరికి 4 వికెట్లకు 251 పరుగులు చేసింది. భారత్‌తో పోలిస్తే ఇంగ్లండ్ స్వల్పంగా పైచేయి సాధించిందనే చెప్పాలి. అయితే నెటిజన్స్ మాత్రం టెన్షన్ వద్దు అని అంటున్నారు. దీనికి టాస్ సెంటిమెంటే వన్డే సిరీస్‌లో భారత్ ఒక్క టాస్ కూడా కారణం.ఒక్క టాస్ గెలవకుండా..ఈ ఏడాది ఆరంభం నుంచి టాస్‌ల విషయంలో టీమిండియాకు ఇంకా బ్యాడ్ లక్ నడుస్తోంది. 2025 జనవరి 31వ తేదీ నుంచి అంతర్జాతీయ క్రికెట్‌లో భారత్ టాస్ నెగ్గలేదు. అయితే టాస్ ఓడినా మెన్ ఇన్ బ్లూనే విజయాలు వరిస్తున్నాయి. ఈ సంవత్సరం ఆరంభంలో రోహిత్ శర్మ సారథ్యంలో ఇంగ్లండ్‌తో జరిగిన వన్డే సిరీస్‌లో భారత్ ఒక్క టాస్ కూడా నెగ్గలేదు. అయినా 3 వన్డేల సిరీస్‌ను టీమిండియా క్లీన్‌స్వీప్ చేసింది. ఆ తర్వాత చాంపియన్స్ ట్రోఫీలోనూ ఇదే తంతు. ఒక్క పోరులోనూ కెప్టెన్ హిట్‌మ్యాన్ టాస్ గెలవలేదు. అయినా మన జట్టు ట్రోఫీని ఎగరేసుకుపోయింది. ఓవరాల్‌గా 12 వరుస మ్యాచుల్లో టాస్ కోల్పోయింది టీమిండియా. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో అయినా విజయం మాత్రం మనల్నే వరిస్తూ వస్తోంది. సెంటిమెంట్ రిపీట్..ఇంగ్లండ్‌తో జరుగుతున్న 5 టెస్టుల సిరీస్‌లోని రెండో మ్యాచ్‌లోనూ భారత్ టాస్ ఓడిపోయింది. ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టీమిండియా 336 పరుగుల భారీ తేడాతో విజయం సాధించింది. ఇప్పుడు లార్డ్స్‌లో జరుగుతున్న మూడో టెస్ట్‌లోనూ కెప్టెన్ శుబ్‌మన్ గిల్ టాస్ నెగ్గలేదు. దీంతో ఈ మ్యాచ్‌లో గెలుపు భారత్‌దేనని.. మనల్ని ఎవడ్రా ఆపేది అని సోషల్ మీడియాలో నెటిజన్స్ అంటున్నారు. టాస్ సెంటిమెంట్ రిపీట్ అవడం ఖాయమని.. ఈ గెలుపుతో సిరీస్‌లో 2-1తో టీమిండియా ఆధిక్యంలోకి దూసుకెళ్లడం పక్కా అని చెబుతున్నారు.

# ఫోర్జరీ కేసులో జగన్మోహన్‌రావు అరెస్టు

హైదరాబాద్, : ఫోర్జరీ పత్రాల కేసులో హెచ్‌సీఏ ప్రెసిడెంట్ జగన్మోహన్‌రావు మరో నలుగురు ఆఫీస్ బేరర్లను అరెస్ట్ చేసినట్లు సీఐడీ డీజీ చారుసిన్హా గురువారం ఓ ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) జనరల్ సెక్రటరీ ధరమ్ గురువారెడ్డి ఫిర్యాదు ఆధారంగా బుధవారం కేసు నమోదు చేశామన్నారు. ఐపీసీ 465, 468, 471, 403, 409, 420 ఆర్/డబ్ల్యూ 34 వంటి సెక్షన్ల కింద క్రిమినల్ కేసు నమోదైనట్లు పేర్కొన్నారు. ఈ కేసులో జగన్మోహనరావుతో పాటు హెచ్‌సీఏ కోశాధికారి జేఎస్ శ్రీనివాసరావు, హెచ్‌సీఏ సీఈఓ సునీల్ కాంటే, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ జనరల్ సెక్రటరీ రాజేంద్ర యాదవ్, శ్రీచక్ర క్రికెట్ క్లబ్ అధ్యక్షురాలు జి.కవిత ఉన్నారు. సీఐడీ అధికారులు సేకరించిన ఆధారాలు, దర్యాప్తు ఆధారంగా శ్రీచక్ర క్రికెట్ క్లబ్ పేరుతో జగన్మోహన్‌రావు నకిలీ పత్రాలను సృష్టించారని తెలిపారు.గౌలిపుర క్రికెట్ క్లబ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్ సంతకాన్ని శ్రీచక్ర క్లబ్ ప్రెసిడెంట్ కవిత ఫోర్జరీ చేసి ఆ పత్రాలను జగన్మోహన్‌రావుకు అందించారు. దీంతో ఆ పత్రాలను ఉయోగించి ఆయన హెచ్‌సీఏ




ప్రెసిడెంట్ అయ్యారని సీఐడీ డీజీ తెలిపారు. ఆ తర్వాత జగన్మోహన్‌రావు, జేఎస్ శ్రీనివాసరావు, సునీల్ కాంటే ఇతర నిందితులతో కలిసి కుట్రపూరిత ఉద్దేశంతో ప్రజా నిధులను దుర్వినియోగం చేయడంతోపాటు, ఐపీఎల్, ఎస్ఆర్ హెచ్ అధికారులను నిర్బంధించడంతో సహా.. బెదిరింపులు, కార్పొరేట్ బాక్సుల యాక్సెస్, కాంప్లిమెంటరీ టిక్కెట్ల కోసం బ్లాక్‌మెయిల్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయని సీఐడీ డీజీ చారుసిన్హా తెలిపారు. కేసు విచారణలో ఉన్నదని, త్వరలో మరిన్ని విషయాలు వెల్లడిస్తామన్నారు. కాగా, నిందితులకు గురువారం మధ్యాహ్నం గాంధీ ఆస్పత్రిలో వైద్యపరీక్షలు నిర్వహించి మల్కాజిగిరి కోర్టుకు తరలించారు. విచారణ అనంతరం కోర్టు.. జగన్మోహన్‌రావుకు 12 రోజుల రిమాండ్ విధించింది.

# ఫైనల్‌కు స్వియాటెక్, అమాండ



లండన్: ప్రతిష్టాత్మక వింబుల్డన్‌లో మహిళల సింగిల్స్ ఫైనల్ బెర్తులు ఖరారయ్యాయి. ఇగా స్వియాటెక్ (పోలండ్), అమెరికా అమ్మాయి అమాండ అనిసిమొవ (అమెరికా) ఫైనల్ చేరారు. టైటిల్ వేటలో నిలిచిన టాప్ సీడ్ అరీనా సబలెంకాకు అనూహ్య ఎదురుదెబ్బ తగిలింది. ఇటీవలే ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్స్‌లో కోకో గాఫ్ చేతిలో ఓడిన ఆమెకు.. తాజాగా వింబుల్డన్ సెమీస్‌లోనూ నిరాశ తప్పలేదు.గురువారం జరిగిన మహిళల సింగిల్స్ సెమీస్‌లో సబలెంకా.. 4-6, 6-4, 4-6తోఅమాండ చేతిలో చిత్తైంది. రెండో సెమీస్‌లో స్వియాటెక్.. 6-2, 6-0తో బెలింద బెన్‌చిచ్ (స్విట్జర్లాండ్)ను వరుస సెట్లలో ఓడించి ఫైనల్ చేరింది. తొలిసారి వింబుల్డన్ ఫైనల్ చేరిన స్వియాటెక్, అమాండ. శనివారం టైటిల్ పోరులో తలపడనున్నారు.

# అమ్మకానికి ఎల్ఐసీ వాటా

## ఇప్పటికే ఐపీవో కోసం 3.5% వాటా విక్రయం

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాల విక్రయంపై మళ్లీ మోదీ సర్కారు దూకుడును ప్రదర్శిస్తున్నది. ఈ క్రమంలోనే జీవిత బీమా రంగ కంపెనీ ఎల్ఐసీపై కన్నేసింది. దీంతో ఆ పనిని చక్కబెట్టేందుకు పెట్టుబడుల ఉపసంహరణ శాఖ వర్గాలు రంగంలోకి దిగాయి. ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) ద్వారా ఎల్ఐసీలో వాటాను అమ్మేందుకు ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయని, తదుపరి చర్యలపై ఇప్పుడే చర్చలు మొదలయ్యాయని సంబంధిత అధికారులు చెప్తున్నారు. మార్కెట్ పరిస్థితులనుబట్టి ఓ నిర్ణయానికి వచ్చే వీలుందని, అలాగే ఎంత వాటాను అమ్మేయాలి, ఏ ధరకు విక్రయించాలి, ఎప్పుడు పబ్లిక్ ఇష్యుకు రావాలన్నది త్వరలోనే తెలియవచ్చని వారు పేర్కొంటున్నారు. ఇక ఇప్పటికే లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసీ)లో 3.5 శాతం వాటాను అమ్మేసి దేశీయ స్టాక్ మార్కెట్ల ట్రేడింగ్‌లోకి వెళ్లిన విషయం తెలిసిందే. 2022 మే నెలలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ (ఐపీవో) ద్వారా జరిగిన ఈ వాటాల అమ్మకంతో దాదాపు రూ.21,000 కోట్ల నిధులను ఖజానాకు కేంద్రం తరలించింది. రూ.902-949 ధరల శ్రేణిలో వచ్చిన ఆ పబ్లిక్ ఇష్యూకు మదుపరుల నుంచి విశేష స్పందన లభించిన సంగతీ విదితమే. కాగా, ఎల్ఐసీలో ఇంకా కేంద్ర ప్రభుత్వానికి 96.5 శాతం వాటా ఉన్నది. అక్టోబర్‌కల్లా ఐడీబీఐ బ్యాంక్‌లో..ఐడీబీఐ బ్యాంక్‌లో వ్యూహాత్మక వాటా విక్రయం ఈ ఏడాది అక్టోబర్‌కల్లా పూర్తవుతుందన్న ఆశాభావాన్ని అధికార వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. వాటా కొనుగోలు ఒప్పందంపై ప్రభుత్వం చర్చించిందని, ఆసక్తిగల కొనుగోలుదారులు తమ బిడ్లను దాఖలు చేసేందుకు మార్గం సుగమమవుతున్నదని ఓ అధికారి అంటున్నారు. అయితే మూడేండ్లుగా ఐడీబీఐ బ్యాంక్ ప్రైవేటీకరణ ప్రక్రియ కొనసాగుతున్నది. ప్రస్తుతం బ్యాంక్‌లో కేంద్ర ప్రభుత్వానికి 30.48 శాతం వాటా, ఎల్ఐసీకి 30.24 శాతం వాటాలున్నాయి. దీంతో తమకున్న మొత్తం 60.72 శాతం వాటాను అమ్మేసి బ్యాంక్‌ను ప్రైవేట్‌పరం చేయడానికి 2022 అక్టోబర్‌లోనే ఆసక్తిగల ఇన్వెస్టర్లు ముందుకు రావాలంటూ ఎల్ఐసీతో కలిసి




కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించింది. ఈ క్రమంలో 2023 జనవరిలో పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ శాఖ (దీపం) కొన్ని బిడ్లను అందుకున్నది. అయినా ఫలితం లేకపోయింది. నిజానికి హోం మినిస్ట్రీ, ఆర్బీఐ నుంచి కావాల్సిన అనుమతులున్నా అడుగు మాత్రం ముందుకు పడటం లేదు. ఈ నేపథ్యంలో మరోసారి ప్రయత్నాలను కేంద్ర ముమ్మరం చేస్తున్నది. బీఎస్ఈలో కంపెనీ షేర్ విలువ రూ.99.85 వద్ద, ఎన్ఎస్ఈలో రూ.99.83 వద్ద ముగిసింది.పెరిగిన ప్రీమియం ఆదాయం గత నెల వ్యక్తిగత బీమా ప్రీమియంలకు సంబంధించిన ఆదాయంలో ఎల్ఐసీ 14.60 శాతం వృద్ధిని చూసింది. ప్రైవేట్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీలతో పోల్చితే ఇది 12.12 శాతం అధికమని గురువారం లైఫ్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ విడుదల చేసిన గణాంకాలు చెప్తున్నాయి. జూన్‌లో ఎల్ఐసీ రూ.5,313 కోట్ల వ్యక్తిగత బీమా ప్రీమియంలను వసూలు చేసింది. అయితే ఇదే సమయంలో 25 ప్రైవేట్ రంగ బీమా సంస్థలు కలిసి వసూలు చేసిన మొత్తం రూ.8,408 కోట్లుగా ఉన్నది. ఇది దేశీయ బీమా పరిశ్రమలో ఎల్ఐసీ ఆధిపత్యానికి అద్దం పడుతున్నది. ఇక జూన్‌లో ఎల్ఐసీ జారీ చేసిన మొత్తం పాలసీల సంఖ్య 12.49 లక్షలు. అయితే నిరుడు ఇదే నెలలో 14.65 లక్షలుగా ఉన్నాయి. వీటిలో ఈసారి వ్యక్తిగత బీమా పాలసీలు 12.48 లక్షలుగా, గ్రూప్ పాలసీలు 1,290గా ఉన్నాయి. పోయినసారి ఇవి వరుసగా 14.62 లక్షలుగా, 2,827గా ఉన్నాయి. జూన్‌లో గత ఏడాదితో చూస్తే గ్రూప్ పాలసీల ప్రీమియం ఆదాయం కూడా 7 శాతం తగ్గి రూ.22,087 కోట్లుగా నమోదైంది. ప్రైవేట్ రంగ సంస్థలదీ 19 శాతం పడిపోయి రూ.5,315 కోట్లుగా ఉన్నది. జూన్‌లో ఎల్ఐసీ మొత్తం ప్రీమియం ఆదాయం 3.43 శాతం క్షీణించి రూ.27,395 కోట్లు ఉంటే, ప్రైవేట్ రంగ సంస్థలది 2.45 శాతం పతనమై రూ.13,722 కోట్లకు పరిమితమైంది.మరో 6.5 శాతం?ఈసారి ఎల్ఐసీలో కనీసం 6.5 శాతానికి తగ్గకుండా వాటాలను అమ్మేయాలని మోదీ సర్కారు యోచిస్తున్నది. దీంతో మార్కెట్‌లో ఇప్పుడున్న షేర్ ధరల ప్రకారం ఎంతలేదన్నా రూ.40,000 కోట్లపైనే నిధులు ఖజానాకు తరలివచ్చే వీలున్నదని చెప్పవచ్చు. కాగా, 2027 మే 16 నాటికి ప్రభుత్వ రంగ జీవిత బీమా కంపెనీల్లో పబ్లిక్ షేర్‌హోల్డింగ్ 10 శాతమైనా ఉండాలన్న నిబంధన ఉన్నది. దాన్ని ఎల్ఐసీ చేరుకోవాలంటే మరో 6.5 శాతం వాటాను తప్పక అమ్మేయాల్సిందే. అయితే ఒకేసారి ఆ వాటాను అమ్మేస్తుందా? లేక రెండు, అంతకన్నా ఎక్కువసార్లు పబ్లిక్ ఇష్యూలకు వెళ్లి సొమ్ము చేసుకుంటుందా? అన్నది తెలియాల్సి ఉంది. ఇక ఎల్ఐసీ ప్రస్తుత మార్కెట్ విలువ రూ.5.85 లక్షల కోట్లు. గురువారం బీఎస్ఈలో రూ.926. 85 వద్ద, ఎన్ఎస్ఈలో రూ.926.90 వద్ద ముగిసింది. బుధవారం ముగింపుతో చూస్తే 2 శాతానికిపైగా నష్టపోయింది.

# జీహెచ్ఐఏఎల్ చేతికి జీఎమ్మార్ లాజిస్టిక్స్

హైదరాబాద్,: జీఎమ్మార్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ లిమిటెడ్( జీహెచ్ఐఏఎల్).. ఈఎస్ఆర్ జీఎమ్మార్ లాజిస్టిక్స్ పార్క్ ప్రైవేట్ లిమిటెడ్ (ఈజీఎల్‌పీపీఎల్)లో పూర్తి వాటాను హస్తగతం చేసుకున్నది. గతంలో 30 శాతం కొనుగోలు చేసిన సంస్థ.. తాజాగా మిగతా 70 శాతం వాటాను కొనుగోలు చేసినట్టు ప్రకటించింది. హైదరాబాద్‌లో గిడ్డంగులు, లాజిస్టిక్ పార్క్‌లను అభివృద్ధి చేయడానికి 2020లో జీహెచ్ఏఎల్, ఈఎస్సార్ హైదరాబాద్‌లు సంయుక్తంగా ఈజీఎల్‌పీపీఎల్‌ను ఏర్పాటు చేశాయి.




# జులై 15న భారత్‌లో టెస్లా తొలి షోరూం ప్రారంభం



ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన లగ్జరీ ఎలక్ట్రిక్ కార్ల తయారీ దిగ్గజం టెస్లా భారత్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమవుతోంది. దేశ ఆర్థిక రాజధాని ముంబైలో తొలి షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. మరో నాలుగు రోజుల్లో అంటే జులై 15న టెస్లా భారత్‌లో తొలి షోరూంను అఫీషియల్‌గా లాంచ్ చేయనున్నట్లు ప్రముఖ వార్తా సంస్థ రాయిటర్స్ నివేదించింది. ముంబై జియో వరల్డ్‌లో ఈ షోరూం ప్రారంభించనున్నట్లు తెలిసింది. ఇందుకోసం ఇప్పటికే టెస్లా సంస్థ వై మోడల్ కార్లను చైనాలోని షాంఘై నగరంలో గల తమ ఫ్యాక్టరీ నుంచి తీసుకొచ్చినట్లు సమాచారం. డిమాండ్‌ను బట్టి ఆ తర్వాత ఢిల్లీలోనూ షో రూం ఏర్పాటు చేయాలనే ప్రణాళికతో టెస్లా ఉందని సదరు నివేదికలు వెల్లడించాయి.ఈ షోరూం కోసం ముంబై నడిబొడ్డున బాంద్రా కుర్లా కాంప్లెక్స్ (బీకేసీ) బిజినెస్ డిస్ట్రిక్ట్‌లో 4,000 చదరపు అడుగుల స్థలాన్ని టెస్లా సంస్థ అద్దెకు తీసుకున్నట్లు ఇటీవలే వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. పార్కింగ్ సౌకర్యాలుగల ఈ షోరూమ్ స్పేస్‌కుగాను కంపెనీ ప్రమోటర్, బిలియనీర్ ఎలాన్ మస్క్ నెలకు రూ.35 లక్షల అద్దె చెల్లించనున్నారని తెలిసింది. అద్దె ఏడాదికి 5 శాతం పెంపు ప్రాతిపదికన ఐదేళ్ల కాలానికి యూనివ్‌కో ప్రాపర్టీస్ నుంచి లీజుకి తీసుకుంది. ఈ ప్రాపర్టీ గ్రౌండ్ ఫ్లోర్ దేశీయంగా ఏర్పాటైన తొలి యాపిల్ స్టోర్‌కు దగ్గరగా ఉంటుంది. రెంటల్ అగ్రిమెంట్ ఫిబ్రవరి 27న రిజిస్టరైంది. రూ.2.11 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్‌గా కూడా టెస్లా జమ చేసినట్లు సమాచారం.ఎలన్ మస్క్ సారధ్యంలోని టెస్లా భారత మార్కెట్‌లోకి అడుగుపెట్టేందుకు ఎంతోకాలంగా ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే. భారత్ విధించే దిగుమతి సుంకాలు తమకు అడ్డంకిగా మారాయని టెస్లా గతంలోనే పేర్కొంది. అయితే, భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీఇటీవలే అమెరికాలో పర్యటించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటనలో భాగంగా టెస్లా బాస్ ఎలాన్ మస్క్ తో భేటీ అయ్యారు. ఆ భేటీలో వాణిజ్య అంశాలపై చర్చించినట్లు తెలిసింది. ఇందులో భాగంగా టెస్లా భారత్‌లో ప్రవేశానికి సంబంధించిన కీలక అంశాలను కూడా ఇరువురూ ప్రస్తావించినట్లు సమాచారం.మోదీ అమెరికా పర్యటన సమయంలోనే భారత్‌లో టెస్లా విస్తరణకు బీజం పడింది. ఆటోమొబైల్ రంగంలో కొత్త ఒరవడి సృష్టించిన టెస్లా కంపెనీ ఎలక్ట్రిక్ కార్ల మార్కెట్‌కు ఈసారి భారత్‌ను ఎంచుకుంది. యూరప్, చైనాలో అమ్మకాలు పడిపోవడంతో ఇండియాలో సొమ్ము చేసుకోవాలనే ఆలోచనతో ఉంది ఎలాన్ మస్క్ సంస్థ. అందులో భాగంగానే ముంబైలో తమ తొలి షోరూంను ప్రారంభించేందుకు సిద్ధమైంది. ప్రస్తుతం ఎలక్ట్రిక్ కార్లలో అత్యధిక అమ్మకాలతో రికార్డు నెలకొల్పిన వై మోడల్ కారు ధర పన్నులు, బీమా కలిపితే రూ. 48 లక్షలపైనే ఉండనుంది

# సామ్‌సంగ్ ట్రై-ఫోల్డ్ ఫోన్

న్యూయార్క్ : కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ దిగ్గజం సామ్‌సంగ్..ఈ ఏడాది చివరినాటికి ట్రై-ఫోల్డ్ స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేయబోతున్నది.ప్రస్తు తం ఈ ఫోన్ అభివృద్ధి దశలో ఉన్నదని, న్యూఢిల్లీకి సమీపంలో ఉన్న ప్లాంట్లో ఉత్పత్తిని ప్రారంభించినట్టు తెలిపారు. దేశీయ మార్కెట్లోకి గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 7, ఫ్లిప్ 7 స్మార్ట్‌ఫోన్లను విడుదల చేసిన అనంతరం కంపెనీ వైస్ ప్రెసిడెంట్ మిన్సోయిక్ కాంగ్ మాట్లాడుతూ.. వచ్చే ఆరు నెలల్లో మూడు మడతలు కలిగిన స్మార్ట్‌ఫోన్‌ను అందుబాటులోకి తీసుకురానున్నట్టు చెప్పారు.ప్రస్తు తం ఈ ఫోన్ అభివృద్ధి దశలో ఉన్నదని, న్యూఢిల్లీకి సమీపంలో ఉన్న ప్లాంట్లో ఉత్పత్తిని ప్రారంభించినట్టు తెలిపారు. ఇప్పటికే చైనాకు చెందిన స్మార్ట్‌ఫోన్ల తయారీ సంస్థ హ్యువాయ్ ఇప్పటికే ట్రై-ఫోల్డ్ ఫోన్‌ను విడుదల చేసిన విషయం తెలిసిందే.



## పెళ్లి అంటే భయం: శ్రుతి హాసన్



పెళ్లి గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది తమిళ నటి శ్రుతి హాసన్. వివాహ బంధం పట్ల తనకు భయం ఉందని అందుకే ఇప్పట్లో పెళ్లి చేసుకోకూడదని నిర్ణయించుకున్నానని ఆమె వెల్లడించారు. తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో శ్రుతి మాట్లాడుతూ.. పెళ్లి అంటే నాకు చాలా భయం. అది నా స్వేచ్ఛను తీసుకువెళుతుంది. ఒకసారి తాను పెళ్లికి చాలా దగ్గరగా వచ్చానని, అయితే అనుకోని కారణాల వలన ఆ బంధం మధ్యలోనే ముగిసిందని శ్రుతి వెల్లడించారు. అందుకే నాకు ఇప్పట్లో పెళ్లి చేసుకునే ఆలోచన లేదు అని తెలిపింది. చాలా మంది అమ్మాయిలు పెళ్లి, పిల్లలు వంటి బంధాల్లో పడి తమ స్వేచ్ఛను కోల్పోతున్నారని నేను భావిస్తున్నాను. ఒక నటిగా నా అభిరుచులను, స్వేచ్ఛను కోల్పోవడం నాకు ఇష్టం లేదు. ఇది నా వ్యక్తిగత నిర్ణయమని శ్రుతి పేర్కొన్నారు. అయితే, ప్రేమకు తాను వ్యతిరేకం కాదని, ప్రేమలో ఉండటాన్ని తాను ఆస్వాదిస్తానని శ్రుతి వివరించారు. ప్రస్తుతం శ్రుతి హాసన్ కూలీ అనే సినిమాలో నటిస్తుంది. ఈ చిత్రం ఆగష్టు 14న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది.

## నాకు చాలా బుల్లెట్స్ తగిలాయి
### యాంకర్ ఉదయభాను కౌంటర్ ఎవరికి


రీసెంట్ డేస్‌లో సినిమా హీరోయిన్స్ మాత్రమే కాదు, యాంకర్స్ కూడా ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంటున్నారు. సుమ కనకాల, అనసూయ, రష్మీ లాంటి వారు టాప్ యాంకర్లుగా బిజీగా ఉంటే%ొ% ఒకప్పుడు బుల్లితెరను షేక్ చేసిన యాంకర్ ఉదయభాను ఇప్పుడు పలు ఈవెంట్స్‌లో యాంకరింగ్ చేస్తూ సందడి చేస్తుంది. ఉదయ భాను అప్పట్లో హృదయాంజలి వంటి కార్యక్రమాలతో తెలుగు ప్రేక్షకుల మనసుల్లో చెరగని ముద్ర వేసుకుంది. గలగలా మాట్లాడే స్టైల్, చలాకీదనం, గ్లామర్ తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. వన్స్ మోర్ ప్లీజ్, సాహసం చేయరా డింబకా, డ్యాన్స్ బేబీ డ్యాన్స్, ఢీ, పిల్లలు పిడుగులు వంటి పాపులర్ షోల్లో యాంకర్‌గా మెరిశారు. సినిమాల్లోనూ నటించిన ఆమె, కొంతకాలంగా యాంకరింగ్‌కు దూరంగా ఉన్నప్పటికీ, ఆమెకున్న క్రేజ్ మాత్రం ఎప్పటికీ తగ్గలేదు. చాలా గ్యాప్ తర్వాత ఉదయభాను 'ఓ భామ అయ్యో రామ' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు యాంకర్‌గా హాజరై చర్చనీయాంశంగా మారింది . ఈ ఈవెంట్‌లో ఆమె చేసిన కామెంట్స్ వైరల్ అవుతున్నాయి. ఉదయభాను మాట్లాడుతూ .. మళ్లీ ఈవెంట్ చేస్తానో లేదో గ్యారంటీ లేదు. రేపే ఈవెంట్ అనుకుంటాం, కానీ ఆ రోజు మనకి ఈవెంట్ ఉండదు. ఇండస్ట్రీలో ఇది పెద్ద సిండికేట్ మాదిరి తయారైంది" అని ఆమె చెప్పారు. హీరో సుహాస్ మా బంగారం కాబట్టి ఈవెంట్ హోస్ట్ చేశాను. మనసులో మాట చెబుతున్నా అని ఆమె స్పష్టం చేశారు. ఈ వ్యాఖ్యలు యాంకరింగ్ రంగంలో ప్రస్తుతం జరుగుతున్న నెపోటిజం, గ్రూపిజం పట్ల ఆమె అసంతృప్తిని బహిర్గతం చేశాయి. ఇక ఈ ఈవెంట్‌లో రచయిత, నటుడు మచ్చ రవి మాట్లాడుతూ.."ఉదయభాను మైక్ పట్టుకుంటే,



అది ఒక నారి వంద తుపాకుల్లా ఉంటుంది" అన్నారు. దానికి ఉదయభాను నవ్వుతూ స్పందిస్తూ.. నాకు చాలా బుల్లెట్లు తగిలాయి అది ఎవరికీ తెలియదు అంటూ సున్నితంగా కౌంటర్ ఇచ్చారు. ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## వీరమల్లుకి పెద్ద సమస్యే వచ్చి పడింది వారంలో రాబడతాడా


డిప్యూటీ సీఎం అయిన తర్వాత పవన్ కళ్యాణ్ నుండి వస్తున్న తొలి చిత్రం హరి హర వీరమల్లు. ఎప్పుడో విడుదల కావలసిన ఈ చిత్రం పలు వాయిదాలు పడి ఎట్టకేలకి జులై 24న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. 2025 సెకండాఫ్‌లో విడుదలయ్యే తొలి పాన్ ఇండియా భారీ చిత్రం కావడం, పైగా ట్రైలర్‌కు వచ్చిన హైప్ కారణంగా సినిమా మీద భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఫ్యాన్స్ ఇప్పటికే థియేటర్ల వద్ద వేడుకలు చేసేందుకు సిద్ధంగా ఉన్నారు. అయితే%ొ% ఈ సినిమాకి ఊహించని రూపంలో ఎదురుదెబ్బ తగిలేలా కనిపిస్తోంది. అందుకు కారణం.. 'హరిహర వీరమల్లు' విడుదలైన వారం రోజులకే మరో క్రేజీ చిత్రం 'కింగ్‌డమ్' రాబోతోంది ఫస్టాఫ్‌లో టాలీవుడ్ చిత్ర సీమకి అంత భారీ విజయాలు లేవు. ఆ దాహం హరిహర వీరమల్లుతో తీరనుందని అందరు భావిస్తున్నారు. అయితే హరిహర వీరమల్లు రిలీజ్ అయిన వారానికి విజయ్ దేవరకొండ నటించిన 'కింగ్‌డమ్' రిలీజ్ కానుంది. దీంతో పవన్ సినిమా టాక్ బాగున్నా కూడా, కలెక్షన్ల విషయంలో కాస్త గందరగోళం ఏర్పడే అవకాశం ఉంది. హరిహర వీరమల్లు సినిమాకు భారీ బడ్జెట్ వెచ్చించారనే విషయం తెలిసిందే. బిజినెస్ కూడా పెద్ద మొత్తంలో జరిగింది. అయితే తాజా పరిస్థితుల్లో బయ్యర్లు డైలమాలో పడిపోతున్నారు. 'కింగ్‌డమ్' రిలీజ్ డేట్ ప్రకటన తరువాత ఇప్పుడు వాళ్లలో సందేహాలు మొదలయ్యాయి. విజయ్ దేవరకొండ హీరోగా రూపొందుతున్న 'కింగ్‌డమ్' సినిమాకు విడుదలైన తాజా గ్లింప్స్‌కు విశేష స్పందన లభించింది. ఇదే విషయమే 'వీరమల్లు' బయ్యర్లలో మరింత టెన్షన్‌కు కారణమవుతోంది. విజయ్ దేవరకొండ స్టార్




డమ్ పవన్ కళ్యాణ్ స్థాయి కాదు. కానీ "కింగ్‌డమ్" ఫీల్, విజువల్స్, ప్రమోషన్ తీరును చూస్తుంటే యూత్‌కి బాగా కనెక్ట్ అవుతోంది. ఇప్పుడు టాలీవుడ్‌లో పెద్ద సినిమాలు ఫుల్ హైప్‌తో మొదటి మూడు రోజుల్లోనే కలెక్షన్లు రాబట్టి, తర్వాత డ్రాప్ కావడం గమనించవచ్చు. కానీ 'వీరమల్లు' లాంటి భారీ బడ్జెట్ సినిమాలకు ఫస్ట్ వీకెండ్ సరిపోదు. రెండో వారం మంచి స్పేస్ లభించాల్సిందే. లేకపోతే బ్రేక్ ఈవెన్ చేరడం కష్టమే. కాని దీనిపై పవన్ కళ్యాణ్ అభిమానులు మాత్రం ధీమాగా ఉన్నారు. ఏ హీరో సినిమా వచ్చినా మా సినిమాని ఆపలేదు? అంటూ కాన్ఫిడెంట్‌గానే ఉన్నారు. కానీ ట్రేడ్ వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. 'వీరమల్లు' టాక్, రన్ టైం, రివ్యూస్ బలంగా ఉంటే తప్ప 'కింగ్‌డమ్' ప్రభావాన్ని ఎదుర్కోవడం కష్టం. మరి%ొ% జులై రెండో భాగంలో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి ట్విస్ట్‌లు చోటు చేసుకుంటాయో చూడాలి.

## స్టార్ హీరో ధనుష్ నటించిన లేటెస్ట్
## బ్లాక్ బస్టర్ మూవీ కుబేర.

దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఊహించని విజయాన్ని అందుకుంది. 'ఆనంద్', 'గోదావరి', 'హ్యాపీ డేస్', 'లీడర్', 'ఫిదా', 'లవ్ స్టోరీ' సినిమాలతో టాలీవుడ్ లో ఫీల్ గుడ్ డైరెక్టర్ గా గుర్తింపు తెచ్చుకున్నారు శేఖర్ కమ్ములు. ఇప్పుడు ఆయన తొలిసారిగా స్టార్ హీరో సినిమాకు దర్శకత్వం వహించి మంచి విజయాన్ని అందుకున్నారు.. అంతేకాదు ఈ సినిమా పాన్ ఇండియా స్థాయి విజయాన్ని సొంతం చేసుకుంది. కుబేర సినిమాలో ధనుష్ తో పాటు నాగార్జున, రష్మిక మందన్న ప్రధాన పాత్రలో నటించి మెప్పించారు. ఇది కూడా చదవండి : అక్క స్టార్ హీరోయిన్.. చెల్లి మాత్రం సినిమాలకు దూరంగా ఇలా.. ఈ అమ్మడు ఎవరో తెలుసా. థియేటర్స్ లో మంచి విజయాన్ని అందుకున్న ఈ సినిమా ఎప్పుడెప్పుడు ఓటీటీలోకి వస్తుందా అని ప్రేక్షకులంతా ఈగర్ గా ఎదురుచూస్తున్నారు. కాగా ఇప్పుడు కుబేర ఓటీటీ రిలీజ్ డేట్ వచ్చేసింది. కుబేర సినిమా ఓటీటీ రైట్స్ ను ప్రముఖ ఓటీటీ సంస్థ అమెజాన్ ప్రైమ్ సొంతం చేసుకుంది. అమెజాన్ ప్రైమ్ వీడియో రూ. 50 కోట్లకు డిజిటల్ హక్కులను సొంతం చేసుకుందని తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఓటీటీ రిలీజ్ డేట్ ను అనౌన్స్ చేసింది.



అమెజాన్ ప్రైమ్ లో జులై 18న కుబేర సినిమా స్ట్రీమింగ్ కానుంది. కాగా గతకొన్ని రోజులుగా కుబేర ఓటీటీ రిలీజ్ పై ఎన్నో వార్తలు, రూమర్స్ వచ్చాయి.. ఇప్పుడు సినిమా ఓటీటీ రిలీజ్ పై అఫీషియల్ పైగా అనౌన్స్ చేసింది అమెజాన్ ప్రైమ్.మా అమ్మాయి తెల్లోడిని చేశారు..రూ. 80కోట్లు పెడితే రూ. 8 కోట్లు కూడా రాలేదు.. కానీప్రభాస్ సినిమాలో చేసి తప్పు చేశా..ఇది కూడా చదవండి : 1000కోట్ల హీరోయిన్.. ఆస్తి పాస్తులకు లెక్కే లేదు.. కానీ చిన్నకారులో తిరుగుతున్నముద్దుగుమ్మఈ సినిమాకు రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నాడు. డీఎస్పీ సంగీతంలో ధనుష్ తొలిసారిగా కుబేర చిత్రంలో ఓ పాట పాడడంతో అభిమానుల్లో అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే ఈ సినిమా రూ. 200కోట్లకు పైగా వసూల్ చేసిందని తెలుస్తుంది. ముఖ్యంగా ఈ సినిమాలో బిచ్చగాడిగా ధనుష్ నటన పై సర్వత్రా ప్రశంసలు కురిపిస్తున్నారు. అలాగే శేఖర్ కమ్ముల మేకింగ్ పై కూడా ప్రశంసలు కురిపిస్తున్నారు. కింగ్ నాగార్జున తొలిసారి డిఫరెంట్ రోల్ లో కనిపించి మెప్పించారు. థియేటర్స్ లో మంచి విజయాన్ని అందుకున్న కుబేర ఓటీటీలో ఎలాంటి రికార్డ్ క్రియేట్ చేస్తుందో చూడాలి.

## డార్లింగ్ లుక్ తోనే చంపేస్తున్నాడుగా



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ . ఇది పేరు కాదు ఒక బ్రాండ్. పాన్ ఇండియా సినిమాలకు బ్రాండ్ అంబాసిడర్. తెలుగువారి ఖ్యాతి అని కూడా చెప్పొచ్చు. రెబల్ స్టార్ కృష్ణంరాజు నట వారసుడిగా ఇండస్ట్రీకి ఎంట్రీ ఇచ్చిన ప్రభాస్.. బాహుబలి సినిమాతో పాన్ ఇండియా హీరోగా మారాడు. ఇక ఆ సినిమా తరువాత నుంచి వెనక్కి తిరిగి చూసుకోలేదు. ప్రస్తుతం వరుస సినిమాలతో బిజీగా మారిన ప్రభాస్.. గత కొన్నేళ్లుగా ట్రోల్స్ ఎదుర్కొంటున్న విషయం తెల్సిందే. ముఖ్యంగా ఆదిపురుష్ సమయంలో ప్రభాస్ ముఖం మరింత మారిపోవడంతో బాలీవుడ్ మొత్తం ఆయన లుక్స్ పై ట్రోల్ చేసింది. ముఖం బొద్దుగా మారిపోయి, కళ్ల కింద క్యారీ బ్యాగ్ లు వచ్చి.. అస్సలు గుర్తుపట్టలేకుండా ఉండడంతో ఇతను రాముడు ఏంటి అని ట్రోల్ చేశారు. ఆ తరువాత కూడా డార్లింగ్ లుక్ పై చాలామంది చాలా విమర్శలు చేశారు. అంతేకాకుండా డార్లింగ్ మద్యానికి బానిస అయ్యాడంటూ కూడా రూమర్స్ వచ్చాయి. ఇక ఎట్టకేలకు ఆ ట్రోలర్స్ కు డార్లింగ్ గట్టి సమాధానం చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఆయన లుక్ చూసి ఫ్యాన్స్ మాత్రమే కాదు.. ట్రోలర్స్ కూడా ముక్కున వేలు వేసుకుంటున్నారు. ఈ మధ్యనే ప్రభాస్ మోకాలి సర్జరీ కోసం విదేశాలకు వెళ్లి వచ్చిన విషయం తెల్సిందే. బాహుబలి సినిమా సమయంలో జరిగిన ప్రమాదం.. ఇప్పటికీ డార్లింగ్ ను వేధిస్తూనే ఉందని సమాచారం. దానికోసమే విదేశాల్లో ప్రభాస్ చికిత్స తీసుకుంటున్నాడు. ఇక ఈసారి విదేశాల నుంచి వచ్చాకా డార్లింగ్ లుక్ లో చాలా తేడా వచ్చింది. రాజాసాబ్ సినిమా కోసం ప్రభాస్ లుక్ మొత్తం మార్చేశాడు. బరువు తగ్గి వింటేజ్ ప్రభాస్ లా కనిపిస్తున్నాడు. మునుపెన్నడూ లేని విధంగా డార్లింగ్ ఈ మధ్య సోషల్ మీడియాలో ఎక్కువ కనిపిస్తున్నాడు. తాజాగా బాహుబలి రీయూనియన్ పార్టీలో డార్లింగ్ హైలైట్ గా నిలిచాడు. సడెన్ గా డార్లింగ్ ను చూసి వర్షం సినిమా సమయంలో ఉన్న ప్రభాస్ అన్నట్లు కనిపించాడు. బ్లాక్ కలర్ షర్ట్., ట్రిమ్ చేసిన గడ్డం, ఒత్తైన జుట్టుతో చాలా యంగ్ లుక్ లో కనిపించాడు. ప్రభాస్ ను ఈ వింటేజ్ లుక్ లో చూసి ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు. ఏమున్నాడ్రా బాబు అంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఇక రాజాసాబ్ తరువాత ప్రభాస్ నటిస్తున్న ఫౌజీ సినిమాలో కూడా డార్లింగ్ ఈ లుక్ లోనే కనిపించనున్నాడని టాక్. హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఏదిఏమైనా ట్రోలర్స్ నోరు మూపించి ఇండస్ట్రీని తన లుక్ తో షేక్ చేశాడు ప్రభాస్. మరి ఈ సినిమాలతో డార్లింగ్ ఎలాంటి విజయాలను అందుకుంటాడు అనేది తెలియాలంటే ఇంకొన్ని నెలలు వేచి ఉండక తప్పదు.

## సౌత్ ఇండస్ట్రీపై సంచలన వ్యాఖ్యలు చేసిన సంజయ్ దత్



బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. ఒకప్పుడు హిందీ చిత్రాలలో నటించి అలరించిన సంజయ్ ఇప్పుడు సౌత్ పరిశ్రమలో కూడా నటిస్తూ అలరిస్తున్నాడు. ముఖ్యంగా తన సెకండ్ ఇన్నింగ్స్‌లో విలన్ పాత్రలు, క్యారెక్టర్ ఆర్టిస్టుగా తన ప్రత్యేకతను నిరూపించుకుంటున్నారు. 'కేజీఎఫ్' లో అధీరా పాత్రతో భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకున్న సంజయ్ దత్, ఇప్పుడు తెలుగు, తమిళ, కన్నడ భాషల్లో వరుస సినిమాల్లో నటిస్తున్నారు. తాజాగా ఆయన కన్నడ చిత్రం 'కేడీ %-% ది డెవిల్' ప్రమోషన్‌లో భాగంగా మీడియాతో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సంజయ్ దత్ మాట్లాడుతూ .. మార్పులకి అనుగుణంగా మనం కూడా మారాల్సిన అవసరం ఉంది. సౌత్ ఇండియన్ సినిమాలు ముఖ్యంగా తెలుగు సినిమాల్లో వచ్చిన మార్పులను అన్ని భాషల వారు ఆచరిస్తే బాగుంటుందని చెప్పుకొచ్చాడు. బాలీవుడ్ చిత్ర పరిశ్రమ గతంతో పోలిస్తే ఇప్పుడు చాలా మిస్ అవుతుంది. ఇప్పుడు సినిమాలన్నీ కూడా నెంబర్స్ చుట్టూ తిరుగుతున్నాయి.

## 5 గంటల 27 నిమిషాలు.. భారీ రన్‌టైమ్‌తో రాబోతున్న బాహుబలి: ది ఎపిక్

తెలుగు సినిమాను ప్రపంచానికి పరిచయం చేసిన ఐకానిక్ బ్లాక్ బస్టర్ సినిమా 'బాహుబలి' గురువారం 10 ఏండ్లు పూర్తిచేసుకున్న విషయం తెలిసిందే. దీంతో ఈ సినిమాను మళ్లీ రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటించింది. (బాహుబలి: ది ఎపిక్) పేరుతో రెండు భాగాలను ఒకే పార్ట్‌గా అక్టోబర్ 31, 2025న ప్రపంచవ్యాప్తంగా రీ రిలీజ్ చేయబోతున్నారు మేకర్స్. అయితే ఈ తాజాగా ఈ మూవీ రీ రిలీజ్ వెర్షన్‌కి సంబంధించిన రన్‌టైం ప్రస్తుతం వైరల్‌గా మారింది. దాదాపు 5 గంటల 27 నిమిషాల రన్‌టైంతో ఈ సినిమా విడుదల కాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది. దీంతో ఈ విషయం తెలిసిన ఫ్యాన్స్ సంబరాలు చేసుకుంటున్నారు. దిగ్గజ దర్శకుడు రాజమౌళి దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో ప్రభాస్ కథానాయకుడిగా నటించగా.. అనుష్క, తమన్నా కథానాయికలుగా, దగ్గుబాటి రానా ప్రతినాయకుడి పాత్రలో, రమ్యకృష్ణ, కట్టప్పగా సత్యరాజ్ తదితర పాత్రల్లో అలరించారు. ఎంఎం కీరవాణి సంగీతం, శోభు యార్లగడ్డ నిర్మాణం ఈ సినిమాకు హైలెట్‌గా నిలిచాయి. అయితే విడుదలై నేటికి 10 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా బాహుబలిని రీ రిలీజ్



చేయబోతున్నారు మేకర్స్. దాదాపు నిమిషాల రన్‌టైంతో ఈ సినిమాకాబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.


Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com